Crime News
# ది క్రైమ్ న్యూస్
తెలుగు దినపత్రిక

శనివారం, నవంబర్ 08, 2025 | సంపుటి - 20 | సంచిక 54 | వెల - 4రూ | పేజీలు - 12

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar.


## వందేమాతర గీతం
# జాతీయవాద జ్వాలను రగిలిస్తోంది

- కేంద్ర మంత్రి అమిత్ షా కీలక వ్యాఖ్యలు



న్యూఢిల్లీ : వందేమాతరం గేయానికి 150 ఏళ్లు నిండాయి. స్వాతంత్ర్యో ద్యమంలో ఆ గేయం ప్రజల్లో ఎంతో స్ఫూర్తి నింపింది. అయితే ఆ గేయం దేశ ప్రజల్లో ఇప్పటికీ నిరంతరం జాతీయవాద జ్వాలను రగిలిస్తోందని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా అన్నారు. దేశ ఐక్యత, దేశభక్తి, యువతలో ఉత్తేజానికి ఆ గేయం ఇంకా మూలంగానే ఉన్నట్లు ఆయన పేర్కొన్నారు. తన ఎక్స్ అకౌంట్‌లో కేంద్ర మంత్రి అమిత్ షా ఓ పోస్టు చేశారు.

తరువాయి 2లో



2

## మినిట్‌మ్యాన్-3
## క్షిపణి ప్రయోగం

- శక్తిమంతమైన క్షిపణిని పరీక్షించిన అమెరికా

కాలిఫోర్నియా : అంతర్జాతీయంగా ఉద్రిక్తతలు పెరుగుతున్న వేళ, అమెరికా తన అణు సామర్థ్యాన్ని మరోసారి ప్రపంచానికి చాటిచెప్పింది. కాలిఫోర్నియాలోని వాండెన్ బర్గ్ స్పేస్ ఫోర్స్ బేస్ నుంచి నవంబర్ 5న 'మినిట్ మ్యాన్-3' అనే ఖండాంతర బాలిస్టిక్ క్షిపణిని విజయవంతంగా పరీక్షించింది.



2

## టెస్లా సీఈవోకు ట్రిలియన్ డాలర్ల వేతన ప్యాకేజీ

తొలి ట్రిలియనీర్‌గా మస్క్ చరిత్ర సృష్టించే అవకాశం

న్యూయార్క్ : ప్రపంచంలో అత్యంత సంపన్నుల జాబితిలో ఎలాన్ మస్క్ తొలి స్థానంలో ఉన్నారు. ఆయన అపర కుబేరుడిగా నిలిచారు. ఈ క్రమంలో ఎలాన్ మస్క్ మరో ఘనత సాధించేందుకు సిద్ధమవుతున్నారు.

## తమాషా చేస్తే
# తాటతీస్తా



## బంద్ పెట్టి బ్లాక్ మెయిల్ రాజకీయాలు చేస్తానంటే ఎలా

### విద్యార్థుల జీవితాలతో ఆడుకుంటారా

- విద్యార్థుల అకడమిక్ ఇయర్ లాస్‌కు ఎవరు బాధ్యులు
- ఫీజులు ఇష్టానుసారం పెంచి రియంబర్స్‌మెంట్‌పై ఒత్తిడి
- రాజకీయ పార్టీల ఉచ్చులో పడి బెదిరిస్తే ఊరుకునేది లేదు
- ప్రైవేట్ విద్యాసంస్థల తీరుపై సిఎం రేవంత్ ఘాటు హెచ్చరికలు

ప్రైవేటు విద్యాసంస్థల నిర్వాహకులు తమాషా చేస్తే తాటతీస్తానని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హెచ్చరించారు. విద్యార్థుల జీవితాలతో ఆడుకుంటే ఊరుకు నేది లేదని వార్నింగ్ ఇచ్చారు. విద్య అనేది సేవ.. వ్యాపారం కాదని స్పష్టం చేశారు. ప్రైవేట్ విద్యాసంస్థలు సేవ చేయడం లేదు.. వ్యాపారం చేస్తున్నాయని సీరియస్ అయ్యారు. శుక్రవారం గాంధీభవన్ వేదికగా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడారు. విద్యార్థులకు నష్టం కలిగిస్తే ఉపేక్షించబోమని హెచ్చరించారు.


హైదరాబాద్ : ఫీజు రీయంబర్స్ మెంట్‌పై ప్రైవేటు విద్యాసంస్థలు బ్లాక్‌మెయిల్ చేస్తున్నాయని ధ్వజమెత్తారు. కాలేజీలను బంద్ చేయించిన వారితో చర్చలు ఎలా ఉంటాయని సీఎం రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. ఫీజురీయంబర్స్ మెంట్‌పై ప్రైవేటు విద్యాసంస్థలు ఇటీవల బంద్‌కు పిలుపు నిచ్చాయి. ప్రభుత్వం వెంటనే ఫీజురీయంబర్స్‌మెంట్ బకాయిలను చెల్లించాలని డిమాండ్ చేశాయి. లేకపోతే నిరవధిక ఆందోళన చేపడతామని హెచ్చరించాయి. తెలంగాణ ప్రభుత్వం బకాయిలు చెల్లించక పోవడంతో విద్యాసంస్థలను కొనసాగించడం

తరువాయి 2లో

## 2026లో భారత్‌లో
# పర్యటిస్తా

### ప్రధాని మోదీ గొప్ప వ్యక్తి, నా మిత్రుడు

- వాణిజ్య సంబంధాలను పటిష్టం చేస్తా
- నా ఒత్తిడితో రష్యా నంచి చమరు కొనుగోళ్లు ఆపారు
- డొనాల్డ్ ట్రంప్ కీలక వ్యాఖ్యలు



న్యూఢిల్లీ : అమెరికా- భారత్ మధ్య టారిఫ్ ఉద్రిక్తతలు నెలకొన్న వేళ ప్రధాని నరేంద్ర మోదీని ఉద్దేశించి అగ్ర రాజ్యం అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రధాని మోదీ గొప్ప వ్యక్తి, తన మిత్రుడు అంటూ కొనియాడారు. అలాగే, ఇరు దేశాల మధ్య వాణిజ్య సంబంధాలను పటిష్టం చేసే ప్రయత్నాల్లో భాగంగా, వచ్చే ఏడాది తాను భారత్‌ను సందర్శించే అవకాశం ఉందని ట్రంప్ ప్రకటించారు. వైట్‌హౌస్‌లో ట్రంప్ విలేకరులతో మాట్లాడారు. ఈ సందర్భంగా భారత్‌తో వాణిజ్య చర్చలపై విలేకరులు ప్రశ్నలు అడిగారు.

తరువాయి 2లో

## హైదరాబాద్ అభివృద్ధికి
# ఆ ఇద్దరే అడ్డంకి

- బ్యాడ్ బ్రదర్స్ ఇద్దరూ అభివృద్ధికి మోకాలడ్డు
- ఉమ్మడి ఎపిలో కాంగ్రెస్ హయాంలోనే నగరాభివృద్ధి
- హైదరాబాద్‌ను డ్రగ్స్‌కు అడ్డాగా చేసిన కెటిఆర్
- నగరంలో 44 చెరువులను కబ్జా చేసిన బిఆర్ఎస్ నేతలు
- మూసీ పునరుద్ధరణ, మెట్రో పొగింపులకు కిషన్ రెడ్డి అడ్డు
- ఎన్నిక ఏదైనా తానే రంగంలో ఉన్నట్లుగా భావిస్తా
- మీడియా సమావేశంలో సిఎం రేవంత్ రెడ్డి

2

హైదరాబాద్ : రాష్ట్రంలో, కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడే హైదరాబాద్ ఎక్కువగా అభివృద్ధి చెందిందని ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. ఉమ్మడి ఎపిలో 2004-2014 మధ్య కాలంలోనే అభివృద్ధి అన్నది కనిపించిందన్నారు.



## వీరు ఆదర్శ ఆటగాళ్లు
# ఎలా అవుతారు?

### సురేశ్ రైనా, శిఖర్ ధావన్‌లపై కమిషనర్ ఆగ్రహం

హైదరాబాద్ : ప్రజాభిమానాన్ని వ్యాపారంగా మలచుకోవడం దారుణమని క్రికెటర్లు సురేశ్ రైనా, శిఖర్‌ధావన్‌పై హైదరాబాద్ పోలీసు కమిషనర్ సజ్జనార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. బెట్టింగ్ యాప్‌లకు బ్రాండ్ అంబాసిడర్లుగా ఉంటూ వీరు ఎలాంటి సందేశం ఇవ్వాలను కున్నారని మండిపడ్డారు. ప్రేక్షకుల అభిమానాన్ని సొమ్ము చేసుకునే వీళ్లు ఆదర్శ ఆటగాళ్లు ఎలా అవుతారని ప్రశ్నించారు. బెట్టింగ్ మహమ్మారికి ఎందరో యువకులు బలవుతున్నారు. వారి జీవితాలను నాశనం చేసుకుంటున్నారు. వేల మంది ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. సమాజాన్ని ఛిద్రం చేస్తోన్న బెట్టింగ్ భూతాన్ని ప్రచారం చేసిన వీరు వీటన్నింటికీ బాధ్యులు కారా అని అన్నారు.

తరువాయి 2లో

## దొంగచాటు అణు కార్యక్రమం
# పాక్‌కు అలవాటే

### ట్రంప్ వ్యాఖ్యలకు విదేశాంగశాఖ స్పందన

న్యూఢిల్లీ : రహస్యంగా, చట్టవిరుద్ధంగా అణు కార్యకలాపాలు కొనసాగించడంలో పాకిస్థాన్‌కు దశాబ్దాల చరిత్ర ఉందని భారత విదేశాంగశాఖ స్పష్టం చేసింది. స్మగ్లింగ్, ఎగుమతి నియంత్రణ ఉల్లంఘనలు, రహస్య భాగస్వామ్యాలు దశాబ్దాలుగా పాకిస్థాన్‌కు అలవాటేనని తెలిపింది. ఏకే ఖాన్ నెట్‌వర్క్ విస్తరణ చుట్టూ ఇది కేంద్రీకృతమైందని భారత విదేశాంగశాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైశ్వాల్ పేర్కొన్నారు. ప్రపంచంలో అణ్వాయుధాలను పరీక్షిస్తున్న దేశాల్లో పాకిస్థాన్ కూడా ఉందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇటీవల చేసిన వ్యాఖ్యలపై భారత్ స్పందించింది.

2లో




## వందేమాతరంతో
# ఆత్మవిశ్వాసం

### అది భవిష్యత్‌కు సరికొత్త భరోసా

### వందేమాతరం 150వ స్మారకోత్సవంలో ప్రధాని మోదీ

హైదరాబాద్ : వందేమాతరం శబ్దం విన్నంతనే మనలో ఆత్మవిశ్వాసాన్ని నింపుతుందని ప్రధాని మోడీ అన్నారు. భవిష్యత్తుకు సరికొత్త భరోసా ఇస్తుందన్నారు. శుక్రవారం దిల్లీలోని ఇందిరాగాంధీ ఇండోర్ స్టేడియంలో వందేమాతరం 150వ స్మారకోత్సవంలో

3లో



## సిఎం రేవంత్‌వి బ్లాక్ మెయిల్
# రాజకీయాలు

- ఓటర్లను బెదిరించే ధోరణిలో ప్రసంగాలు
- ఓట్లు వేయకుంటే రేషన్ కార్డులు ఇవ్వమనడం దారుణం
- మండిపడ్డ మాజీమంత్రి హరీష్ రావు

హైదరాబాద్ : బ్లాక్ మెయిల్ చేసి జూబ్లీహిల్స్‌లో ఓట్లు వేయించుకోవాలని సిఎం రేవంత్ చూస్తున్నారని మాజీ మంత్రి హరీష్ రావు అన్నారు. కాంగ్రెస్‌కు ఓటు వేయకుంటే.. రేషన్ కార్డులు ఆగిపోతాయంటున్నారని మండిపడ్డారు. రేవంత్ రెడ్డి అయ్య జాగీరా? రేవంత్ ఇంట్లో నుంచి ఇస్తున్నారా అంటూ ఫైర్ అయ్యారు. ఈ మేరకు సీఎం రేవంత్ రెడ్డిపై మాజీ మంత్రి హరీష్ రావు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బ్లాక్ మెయిలర్ అంటూ కామెంట్స్ చేశారు. చెప్పుకోవడానికి ఏమీ లేకనే.. జూబ్లీహిల్స్‌లో రేవంత్ బ్లాక్ మెయిల్ చేస్తున్నారని అన్నారు. ఓటమి భయంతో రేవంత్ రెడ్డి వ్యక్తిగత కామెంట్స్ చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

2లో

## ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో
# క్వాంటమ్ కంప్యూటింగ్

### రూ.1,772 కోట్లతో మైక్రోసాఫ్ట్ ఏర్పాటు!

- 1,200 క్యూబిట్ సామర్థ్యముతో నిర్మాణం
- 50 ఎకరాలు కేటాయించిన సీఆర్డీఏ
- జనవరి నాటికి కార్యకలాపాలకు సిద్ధం!?




అమరావతి : ప్రముఖ దిగ్గజ సంస్థ మైక్రోసాఫ్ట్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో క్వాంటమ్ కంప్యూటింగ్ స్థాపనకు శ్రీకారం చుట్టింది. ఏకంగా రూ.1,772.08 కోట్ల విలువైన పెట్టుబడులు పెట్టేందుకు ప్రతిపాదించింది. ఇందులో భాగంగా అమరావతి క్వాంటమ్ వ్యాలీలో 1,200 క్యూబిట్ సామర్థ్యమున్న (50 లాజికల్ క్యూబిట్స్) భారీ క్వాంటమ్ కంప్యూటర్‌ను ఏర్పాటు చేయనుంది. క్వాంటం వ్యాలీ భవనానికి ఆనుకుని 4 వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉన్న ప్రత్యేక భవనంలో మైక్రోసాఫ్ట్ ఈ సౌకర్యాన్ని ఏర్పాటు చేయనున్నట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి, ఈ భవనానికి క్యాపిటల్ రీజియన్ డెవలప్‌మెంట్ అథారిటీ 50 ఎకరాలు కేటాయించింది.

2లో

## రైతులకు అండగా
# కూటమి ప్రభుత్వం




- పంట నష్టపోయిన కౌలు రైతులకు పెట్టుబడి సాయం
- సకాంలో బీమా ప్రీమియం చెల్లించి రైతులను ఆదుకున్నాం
- పంటలకు గిట్టుబాటు ధరలు వచ్చేలా ప్రత్యేక చర్యలు
- కరువును శాశ్వతంగా తరిమేలా ప్రణాళికలు
- ఆచార్య ఎన్‌జి రంగా జయంతి వేడుకల్లో సిఎం చంద్రబాబు

గుంటూరు : రాష్ట్రంలో ఏ ఒక్క రైతూ అధైర్య పడొద్దు.. ఆత్మ హత్యలు చేసుకోవద్దని ముఖ్యమంత్రి చంద్రబాబు విజ్ఞప్తి చేశారు. తుఫాను ప్రభావంతో పంటలు నష్టపోయిన కౌలు రైతులకు పెట్టుబడి రాయితీ ఇస్తున్నామని తెలిపారు.

2లో

## వందేమాతర గీతం జాతీయవాద జ్వాలను రగిలిస్తోంది

నవంబర్ 7వ తేదీ నుంచి వచ్చే ఏడాది నవంబర్ 7వ తేదీ వరకు వందే మాతరం ఉత్సవాలను నిర్వహించనున్నట్లు చెప్పారు. వందేమాతర గేయం కేవలం పదాల అల్లిక కాదు అని, అది భారత దేశ అంతరాత్మను అందించిన స్వరమన్నారు. ఆంగ్లేయులకు వ్యతిరేకంగా వందేమాతర గీతం దేశాన్ని ఐక్యంగా నిలిపిందన్నారు. స్వాతంత్ర్యోత్సవ జాగరణను బలోపేతం చేసిందన్నారు. మాతృదేశం కోసం అంకితమయ్యేలా, గర్వపడేలా, స్ఫూర్తి పొందేలా ఆ గేయం విప్లవకారుల్ని ఆకట్టుకున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ ఏడాదితో మన జాతీయ గీతానికి 150 ఏళ్లు నిండుతున్నట్లు ఆయన చెప్పారు. ఈ గేయాన్ని కుటుంబ సభ్యులతో కలిసి బలమైన స్వరంలో పూర్తి పాటను పాడాలని, భవిష్యత్తు తరాలకు వందేమాతర గేయం ప్రేరణగా నిలుస్తుందని అమిత్ షా తెలిపారు. వందేమాతర గీతాన్ని బంకిమ్ చంద్ర ఛటర్జీ కంపోజ్ చేశారు. సాహిత్య జర్నల్ బంగదర్శన్‌లో నవంబర్ 7, 1875లో ఈ గేయం పబ్లిష్ అయ్యింది. ఆ తర్వాత 1882లో ప్రచురించిన ఆనందమట్ నవలలోనూ ఈ గేయాన్ని ఆయన పొందుపరిచారు. రబీంద్రనాథ్ ఠాకూర్ ఈ గేయానికి మ్యూజిక్ అందించారు.

## ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో క్వాంటమ్ కంప్యూటింగ్

ప్రభుత్వ ప్రకటన మేరకు క్వాంటం వ్యాలీ టెక్ పార్క్ జనవరి 1, 2026 నాటికి కార్యకలాపాలకు సిద్ధంగా ఉంటుంది. ఇది దేశీయ, విదేశీ క్లయింట్‌లకు సేవలందించడానికి దశలవారీగా 90,000 చదరపు అడుగుల అంతర్నిర్మిత ప్రాంతంలో సూపర్ కంప్యూటర్‌లను ఉంచనుంది. 133 క్యూబిట్ సామర్థ్యంతో క్వాంటమ్ కంప్యూటర్ ఏర్పాటుకు ఇప్పటికే ఐబీఎం సంస్థ ప్రభుత్వంతో ఒప్పందాన్ని కుదుర్చుకుంది.'అమరావతి క్వాంటం వ్యాలీ డిక్లరేషన్'ను కూడా రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే రూపొందించింది. ఇది జనవరి 1, 2029 నాటికి ఈ రంగంలో 1 బిలియన్ డాలర్ల పెట్టుబడులను సమీకరించాలని లక్ష్యంగా పెట్టుకుంది. క్వాంటం టెక్నాలజీలను అభివృద్ధి చేయడం, సిలికాన్ వ్యాలీ తరహాలో శక్తివంతమైన ఆవిష్కరణ పర్యావరణ వ్యవస్థను సృష్టించడంపై దృష్టి సారించడానికి అమరావతిని దేశంలోని మొట్టమొదటి క్వాంటం వ్యాలీగా మార్చడం ఈ ప్రకటన లక్ష్యం. మరోవైపు క్వాంటమ్ వ్యాలీలో పెట్టుబడులు పెట్టేందుకు మరిన్ని సంస్థలు ఆసక్తి చూపుతున్నాయి. జపాన్‌కు చెందిన ఫుజిసు 64 క్యూబిట్ క్వాంటమ్ కంప్యూటర్‌ను ఏర్పాటు చేయడంతో పాటు, రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఇనీషియేటివ్ కింద అందించే నిధులకు మరో 50 శాతం వెచ్చించి ఫ్యాబ్రికేషన్ ఫెసిలిటీ సెంటర్ ఏర్పాటు చేసేందుకు ప్రతిపాదనలు తెచ్చింది. క్వాంటమ్ వ్యాలీలో పరిశోధనలకు దశల వారీగా 90 లక్షల చదరపు అడుగుల్లో మౌలిక సదుపాయాలను కల్పించాలని ప్రభుత్వం యోచిస్తుంది. ప్రస్తుతం నిర్మించనున్న ఐకానిక్ టవర్ వల్ల 40 వేల చదరపు అడుగులు అందుబాటులోకి రానున్నాయి. మరోవైపు దేశంలోనే మొట్టమొదటి ఫుల్ స్టాక్ క్వాంటం వ్యాలీ టెక్ పార్క్‌ను స్థాపించడానికి ప్రభుత్వంతో సహకరించడానికి ఐబీఎం ఇప్పటికే తేసీఎస్, ఎల్‌ఎస్టీ లతో అవగాహన ఒప్పందం చేసుకున్నాయి. ఇటీవల జరిగిన క్వాంటం వ్యాలీ వర్క్‌షాప్‌లో ఐబీఎం దాని తాజా 156-క్విట్ హెూరాన్ ప్రాసెసర్ మోడల్‌ను కూడా ప్రదర్శించింది. వేగంగా అభివృద్ధి చెందుతున్న క్వాంటం సైన్స్, దాని అనువర్తనాలపై అవగాహన కల్పించడానికి ఐక్యరాజ్యసమితి ఇప్పటికే 2025 ను అంతర్జాతీయ క్వాంటం సైన్స్ అండ్ టెక్నాలజీ సంవత్సరంగా ప్రకటించింది. క్వాంటం అనేది గేమ్-ఛేంజింగ్ టెక్నాలజీ. ఇది 2030 నాటికి వేగంగా అభివృద్ధి చెందనున్నట్లు నిపుణులు భావిస్తున్నారు.

## రైతులకు అండగా కూటమి ప్రభుత్వం

పంటల బీమా ప్రీమియం కూడా జగన్ ప్రభుత్వం చెల్లించలేదని ధ్వజమెత్తారు. దీంతో పంట నష్టపోయిన రైతులకు పరిహారం అందలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తమ ప్రభుత్వంలో ప్రీమియం సకాలంలో చెల్లించామని స్పష్టం చేశారు సీఎం చంద్రబాబు. ఆచార్య ఎన్జీరంగా 125వ జయంతి ఉత్సవాల్లో సీఎం ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. రైతును ఆదుకునేందుకు అత్యధిక ప్రాధాన్యం ఇస్తున్నాం. మొన్నటి తుపానులో నష్టపోయిన రైతులను ఆదుకున్నాం. మేం వచ్చాక పంటల బీమా చెల్లించి రైతులకు అండగా నిలిచాం. పంటలకు గిట్టుబాటు ధర వచ్చేలా చర్యలు తీసుకున్నాం. పంటలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సాగునీరు ఇస్తున్నాం అని వివరించారు. జలాశయాల్లో పుష్కలంగా నీళ్లు ఉన్నాయి. సాగునీటి ప్రాజెక్టులకు ఎప్పటికప్పుడు మరమ్మతులు చేస్తున్నాం. రాయలసీమలో అన్ని రిజర్వాయర్లు పూర్తి చేశాం. కరవును శాశ్వతంగా నివారించేందుకు అనేక కార్యక్రమాలు చేపట్టాం. తరచుగా వచ్చే తుపాన్ల వల్ల కూడా రైతులు నష్టపోతున్నారని సీఎం చంద్రబాబు అన్నారు. జగన్ మోహన్ రెడ్డి హయాంలో ప్రాజెక్టుల నిర్వాహణని గాలికొదిలేశారని, కనీసం గేట్లకు గ్రీజు కూడా పెట్టలేదని చంద్రబాబు నాయుడు ఆరోపించారు. 2014 నుంచి 2019 మధ్యలో వ్యవసాయ రంగంలో జీఎస్డీపీ 6 శాతం పైగా పెరిగిందని.. కానీ వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత జీఎస్డీపీ మళ్లీ పడిపోయిందని ఆక్షేపించారు.రైతులకు పంటల బీమా చెల్లింపులో ఇబ్బంది లేకుండా చేశామని చెప్పుకొచ్చారు. కౌలు రైతులు ఎక్కువ భూమిలో వ్యవసాయం చేస్తున్నారని.. నష్టాలు వస్తే ఆత్మహత్య చేసుకుంటున్నారని తెలిపారు.ఆచార్య ఎన్జీ రంగా 125వ జయంతితో పాటు వందేమాతరం 150 వసంతాల వేడుకలు ఒకే రోజు రావటం చరిత్ర అని అభివర్ణించారు. ఆచార్య ఎన్జీ రంగా 33 ఏళ్ల వయస్సులో ఆంధ్రా రైతాంగ ఉద్యమాన్ని నడిపించారని కొనియాడారు. 1964లో రైతు వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలని పార్లమెంట్‌లో ఆచార్య ఎన్జీ రంగా పోరాడారని కీర్తించారు. ప్రాంతాలకు అతీతంగా నాలుగుచోట్ల ఎంపీగా గెలిచిన చరిత్ర ఆచార్య ఎన్జీ రంగాది అని ప్రశంసించారు. స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొన్న ప్రముఖుల్లో ఎన్జీ రంగా ఒకరని చెప్పుకొచ్చారు సీఎం చంద్రబాబు. ఆర్థిక శాస్త్రంలో నైపుణ్యత సాధించిన రంగా.. మహాత్మాగాంధీ పిలుపుతో స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొన్నారని నొక్కిచెప్పారు. సైమన్ కమిషన్ గో బ్యాక్, క్విట్ ఇండియా ఉద్యమంలో ఆచార్య ఎన్జీ రంగా పాల్గొన్నారని కీర్తించారు. కేవలం 33 ఏళ్ల వయసులో ఆంధ్రా రైతాంగ ఉద్యమాన్ని ముందుకు నడిపించారని కొనియాడారు. రైతులకు శిక్షణా పాఠశాల పెట్టి శిక్షణ అందించారని ఉద్ఘాటించారు. ఓవైపు దేశం కోసం మరో వైపు రైతుల కోసం ఆచార్య ఎన్జీ రంగా పోరాడారని నొక్కిచెప్పారు. ఆచార్య ఎన్జీ రంగా పార్లమెంట్‌లో ఉన్నంత కాలం రైతులు సుభిక్షంగా ఉంటారని నెహ్రూ వంటి వారు చెప్పారని ఉద్ఘాటించారు. ఆచార్య ఎన్జీ రంగా చేసిన పోరాటాలకు పద్మ విభూషణ్‌తో పాటు ఎన్నో అవార్డులు వచ్చాయని కీర్తించారు. తాను మొదటిసారి సీఎం కాగానే వ్యవసాయ విశ్వవిద్యాలయానికి ఆచార్య ఎన్జీ రంగా పేరు పెట్టానని గుర్తుచేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజన తర్వాత యూనివర్సిటీ పేరు మార్చారని తెలిపారు. దీంతో ఏపీలో రంగా పేరిట వ్యవసాయ విశ్వవిద్యాలయం ఏర్పాటు చేశామని స్పష్టం చేశారు. ప్రాంతాలకు అతీతంగా నాలుగు పార్లమెంట్ స్థానాల్లో ఎంపీగా గెలిచిన అరుదైన వ్యక్తి ఎన్జీ రంగా అని ప్రశంసించారు. ఆయన స్ఫూర్తితో గ్రామీణ ఆర్థిక వ్యవస్థపై పీహెచ్డీ కోసం పని చేశామని ఉద్ఘాటించారు. దేశం కోసం పిల్లలు వద్దనుకుని జీవించిన రంగా దంపతులు ఆదర్శనీయులని కొనియాడారు. తాను మొదటి సారి మంత్రి అయిన సందర్భంగా ఎన్జీ రంగా కూడా మంత్రిగా ఉన్నారని గుర్తుచేశారు సీఎం చంద్రబాబు. ఎన్డీయే ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం కట్టుబడి ఉందని ఉద్ఘాటించారు. ప్రజల కోసం రైతు నిరంతరం పనిచేస్తున్నారని తెలిపారు. తాను ఐటీని ప్రోత్సహించి ఎందరో రైతు బిడ్డలను ఐటీ ఉద్యోగాల వైపు వెళ్లేలా చేశానని నొక్కిచెప్పారు. వ్యవసాయంలో ఖర్చులు తగ్గించి రైతుల ఆదాయం పెంచటంపై పరిశోధనలు జరుగుతున్నాయని వివరించారు. రైతులకు ఆదాయం పెరగాలంటే ఖర్చులు తగ్గాలి, దిగుబడి పెరగాలని సూచించారు. కూటమి ప్రభుత్వంలో ధాన్యం రైతులకు 24 గంటల్లోగా డబ్బులు జమ చేస్తున్నామని స్పష్టం చేశారు. అన్నదాత సుఖీభవ కార్యక్రమం కోసం రూ.3 వేల కోట్లు ఇచ్చామని గుర్తుచేశారు సీఎం చంద్రబాబు. కార్యక్రమంలో వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడు, ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, పలువురు ఎమ్మెల్యేలు హాజరయ్యారు.

# తమాషా చేస్తే తాటతీస్తా

చాలా కష్టంతో కూడుకున్నదని ప్రైవేటు విద్యాసంస్థలు వెల్లడించాయి. ఈ నేపథ్యంలోనే ప్రైవేటు విద్యాసంస్థలపై సీఎం రేవంత్‌రెడ్డి సీరియస్ అయినట్లు తెలుస్తోంది. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించాలని కోరుతూ తెలంగాణలో ఉన్నత విద్యాసంస్థలు చేపట్టిన బంద్‌పై సీఎం రేవంత్‌రెడ్డి స్పందించారు. విడతల వారీగా బకాయిలు చెల్లిస్తామన్నారు. మా హయాంలోని బకాయిలు ముందు చెల్లిస్తాం గతంలో ఉన్న బకాయిలపై చర్చిస్తామని అన్నారు.అయితే బందులతో విద్యార్థుల జీవితాలతో ఆటలు ఆడొద్దన్నారు. ఇలా చేయడం విద్యార్థులపై ప్రభావం చూపదా అని అన్నారు. బకాయిలు ఇవాళ కాకపోతే రేపు వసూలవుతాయి. కాలేజీలు బంద్ పెడితే విద్యార్థులు కోల్పోయిన సమయం తిరిగి వస్తుందా అని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం వద్ద నిధులకు ఇబ్బంది లేదు. అన్ని వర్గాలను సమన్వయం చేసుకుంటూ వెళ్లాలి. రాష్ట్రానికి నెలకు రూ.18వేల కోట్ల ఆదాయం వస్తోంది. జీతాలు, వడ్డీలు, ఇతర ఖర్చులు పోనూ మిగిలేది రూ.5వేల కోట్లే. ఈ ఆదాయంతో రాష్ట్రాన్ని ఎలా నడపాలో చెప్పండి. ప్రభుత్వాన్ని బ్లాక్ మెయిల్ చేస్తున్నారా? కాలేజీలను బంద్ చేయించినవారితో చర్చించేదేముంది? ఏ కాలేజీ ఎంత డొనేషన్ వసూలు చేస్తుందో నాకు తెలుసు. కాలేజీలో నిబంధనలు పాటించకపోతే ఎలా? ఇష్టానుసారం ఫీజులు పెంచుకుంటూ పోతే ఎలా? విద్య వ్యాపారం కాదు.. విద్యను సేవగా భావించాలి. రాజకీయ నేతలు అండగా ఉన్నారని విద్యార్థులతో ఆడుకోవద్దు. అడ్డగోలుగా ఫీజులు పెంచుకుని వచ్చి రీయింబర్స్‌మెంట్ అడుగుతున్నారు. కాలేజీలకు అనుమతుల విషయంలో ఎన్నో అక్రమాలు ఉన్నాయి. కాలేజీల యజమానులు ప్రభుత్వాన్నే బ్లాక్ మెయిల్ చేస్తారా? బీసీ నేత ఆర్.కృష్ణయ్య కూడా అమాయకంగా వాళ్ల ఉచ్చులో పడ్డారు. ఆర్.కృష్ణయ్య, మందకృష్ణ ముందుకొస్తే వాళ్ల చేతికే చిట్టా ఇస్తా. నాలుగు నెలలు ప్రభుత్వాన్ని మీరే నడపండని సీఎం అన్నారు.

## మినిట్‌మ్యాన్-3 క్షిపణి ప్రయోగం

ఇది కేవలం ఆయుధ వ్యవస్థల విశ్వసనీయతను అంచనా వేయడానికి చేపట్టిన రొటీన్ పరీక్ష అని అధికారులు ప్రకటించినప్పటికీ, దీని వెనుక బలమైన వ్యూహాత్మక కారణాలు ఉన్నాయని విశ్లేషకులు భావిస్తున్నారు. యూఎస్ ఎయిర్ ఫోర్స్ గ్లోబల్ స్ట్రైక్ కమాండ్ ఈ ప్రయోగాన్ని ధ్రువీకరించింది. ఈ క్షిపణి సుమారు 7,500 కిలోమీటర్లు ప్రయాణించి, పసిఫిక్ మహాసముద్రంలోని మార్షల్ దీవుల సమీపంలో ఉన్న రోనాల్డ్ రీగన్ బాలిస్టిక్ మిస్సైల్ డిఫెన్స్ టెస్ట్ సైట్‌లోని లక్ష్యాన్ని కచ్చితత్వంతో ఛేదించిందని అధికారులు తెలిపారు. ఇది కేవలం వ్యవస్థల పనితీరు, వేగం, కచ్చితత్వాన్ని అంచనా వేయడానికి చేపట్టిన రొటీన్ పరీక్ష అని, ఇందులో ఎలాంటి అణు వార్‌హెడ్‌లు ఉపయోగించలేదని పెంటగాన్ స్పష్టం చేసింది. రష్యా, చైనా, పాకిస్థాన్ వంటి దేశాలు అణు పరీక్షలు నిర్వహిస్తున్నాయని, ఈ పోటీలో అమెరికా వెనుకబడకూడదన్న ఉద్దేశంతో అధ్యక్షుడు ట్రంప్ ఈ పరీక్షలకు ఆదేశించినట్లు తెలుస్తోంది. ఎలాంటి పేలుడు పదార్థాలతో కూడిన అణు పరీక్షలు నిర్వహించబోమని అమెరికా ఇంధన శాఖ స్పష్టం చేసినప్పటికీ, ఈ ప్రయోగం ప్రచ్ఛన్నయుద్ధ కాలం నాటి అణు పోటీని గుర్తుచేస్తోందని నిపుణులు అంటున్నారు.మినిట్‌మ్యాన్-3 అమెరికా అమ్ములపొదిలో అత్యంత పురాతనమైన, భూమి నుంచి ప్రయోగించే ఖండాంతర బాలిస్టిక్ క్షిపణి. 1970ల నుంచి ఇది సేవలో ఉంది. నిమిషం వ్యవధిలోనే ప్రయోగించగలదు కాబట్టే దీనికి ఆ పేరు వచ్చింది. ఇది సుమారు 13,000 కిలోమీటర్ల దూరంలోని లక్ష్యాలను కూడా ఛేదించగలదు. ప్రస్తుతం అమెరికా వద్ద ఇలాంటివి 400 క్షిపణులు ఉన్నాయి. 2030 నాటికి వీటి స్థానంలో కొత్త క్షిపణులను ప్రవేశపెట్టాలని అమెరికా యోచిస్తోంది.ఈ ప్రయోగం అణ్వాయుధాల భయానక విధ్వంసాన్ని మరోసారి గుర్తుచేస్తోంది. ప్రస్తుతం అమెరికా వద్ద ఉన్న అత్యంత శక్తిమంతమైన %దీ%83 అణు బాంబు సామర్థ్యం 1.2 మెగాటన్నులు. అంటే హిరోషిమా బాంబు కంటే 80 రెట్లు ఎక్కువ. ఇది ఒక నగరంపై పడితే 10-15 కిలోమీటర్ల పరిధిలోని ప్రతిదీ బూడిదైపోతుంది. ఇటీవల, ప్రపంచాన్ని 150 సార్లు నాశనం చేయగల అణ్వాయుధాలు తమ వద్ద ఉన్నాయని అధ్యక్షుడు ట్రంప్ చేసిన వ్యాఖ్యలు కలకలం రేపాయి. నిపుణుల అంచనా ప్రకారం, నాగరికతను నాశనం చేయడానికి 100-400 అణు వార్‌హెడ్‌లు చాలు. ఈ నేపథ్యంలో, మినిట్‌మ్యాన్-3 వంటి పరీక్షలు ఒకవైపు అమెరికా సైనిక సన్నద్ధతను చాటుకోవడానికే కాకుండా, ప్రత్యర్థి దేశాలకు ఒక హెచ్చరికగా కూడా ఉపయోగపడతాయని విశ్లేషకులు భావిస్తున్నారు.

## 2026లో భారత్‌లో పర్యటిస్తా

ఈ క్రమంలో మోదీతో తన చర్చలు అద్భుతంగా సాగుతున్నాయని ట్రంప్ సమాధానం చెప్పారు. ప్రధాని మోదీ రష్యా నుంచి ఇంధన కొనుగోలును చాలా వరకు ఆపేశారు. ఆయన నాకు మిత్రుడు, మేము మాట్లాడుతుంటాం. మోదీ గొప్ప వ్యక్తి. ఆయన నాకు మిత్రుడు, ఆయన నన్ను అక్కడికి రావాలని ఆహ్వానించారు. నేను తప్పకుండా వెళతాను. పర్యటనను ఖరారు చేస్తామని అన్నారు. తాను భారత్‌కు వెళతానని ట్రంప్ చెప్పిన నేపథ్యంలో వచ్చే ఏడాది వెళ్లే అవకాశం ఉందా? అని విలేకరులు అడిగారు. దీనికి ట్రంప్ బదిలిస్తూ ' అవును, వచ్చే ఏడాది ఉండొచ్చు' అని సమాధానం చెప్పారు. వాస్తవానికి భారత్?లో జరగాల్సిన క్వాడ్ మీటింగ్‌కు ట్రంప్ రావాల్సి ఉంది. అయితే ట్రంప్ ఇకపై క్వాడ్ సమ్మిట్ కోసం భారత్‌కి రాకపోవచ్చని అన్నారు. ఈ ఏడాది ఆగస్టులో ఒక వ్యాసంలో పేర్కొంది. భారత్‌తో వాణిజ్య సుంకాల (టారిఫ్) వివాదాల నేపథ్యంలో ఆ ప్రయాణాన్ని వాయిదా వేసినట్లు ఆ రిపోర్ట్ తెలియజేసింది. అయితే ట్రంప్ తాజాగా చేసిన వ్యాఖ్యలు రెండు దేశాల మధ్య సంబంధాలు మళ్లీ సానుకూల దిశలో సాగుతున్నాయనే సంకేతంగా భావించవచ్చు. ప్రస్తుతం భారత్ – అమెరికా మధ్య వాణిజ్య చర్చలు కీలక దశలో ఉన్నాయి. ఈ క్రమంలో ట్రంప్ నుంచి ఇలాంటి కామెంట్స్ రావడం ప్రాధాన్యత సంతరించుకొన్నది. రష్యా చమురును భారత్ కొనుగోలు చేస్తున్న నేపథ్యంలో అమెరికా అదనంగా 25 శాతం సుంకాలని విధించిన విషయం తెలిసిందే. ఉక్రెయిన్‌తో యుద్ధం నేపథ్యంలో రష్యాను ఆర్థికంగా ఒంటరి చేయాలని భారత్‌పై ట్రంప్ అదనపు సుంకాలను విధించారు. అయితే, తాజాగా భారత్ రష్యా నుంచి ఇంధన కొనుగోళ్లను తగ్గించుకోవాలని నిర్ణయించినట్లు ఇటీవల ట్రంప్ స్వయంగా ప్రకటించారు. అంతేకాకుండా, ఆగిపోయిన వాణిజ్య చర్చలు కూడా ఫలప్రదంగా సాగుతున్నట్లు వెల్లడించారు. దీపావళి రోజు కూడా మోదీకి కాల్ చేసి ట్రంప్ శుభాకాంక్షలు చెప్పారు. ఈ సందర్భంగా ఇరువురు నేతలు రష్యా చమురు కొనుగోలు, వాణిజ్యంపై చర్చించినట్లు ట్రంప్ మరోసారి పునరుద్ఘాటించారు. వైట్‌హౌస్ ప్రెస్ సెక్రటరీ కరోలిన్ లీవిట్ కూడా దీనిపై క్లారిటీ ఇచ్చారు. అధ్యక్షుడు ట్రంప్ భారత్-అమెరికా సంబంధాలపై సానుకూలంగా ఉన్నారని, వైట్‌హౌస్‌లో జరిగిన దీపావళి వేడుకల సందర్భంగా ప్రధాని మోదీతో నేరుగా మాట్లాడారని ధృవీకరించారు. అయితే రష్యా నుంచి భారత్ ఇంధన కొనుగోళ్లను తగ్గించుకుంటుందన్న ట్రంప్ వ్యాఖ్యలపై భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ ఈ నెల ప్రారంభంలో స్పందించింది. తమ దేశం ఇంధన విధాన నిర్ణయాలు జాతీయ ప్రయోజనాలు, వినియోగదారుల సంక్షేమం ఆధారంగా మాత్రమే ఉంటాయని విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైస్వాల్ స్పష్టం చేశారు.

## హైదరాబాద్ అభివృద్ధికి ఆ ఇద్దరే అడ్డంకి

హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఓఆర్ఆర్, శంషాబాద్ విమానాశ్రయం, మెట్రో రైలు.. ఇవన్నీ కాంగ్రెస్ ప్రభుత్వమే తీసుకువచ్చిందన్నారు. హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఓఆర్ఆర్, శంషాబాద్ విమానాశ్రయం, మెట్రో రైలు.. ఇవన్నీ కాంగ్రెస్ ప్రభుత్వమే తీసుకువచ్చిందన్నారు. 2014 నుంచి కేంద్రంలోని భాజపా, రాష్ట్రంలోని భారత రాష్ట్ర సమితి.. రాష్ట్రానికి చేసింది శూన్యం. హైదరాబాద్‌లో ఎలాంటి అభివృద్ధి జరగలేదు. 2014లో రూ.16 వేల కోట్ల మిగులు బడ్జెట్‌తో తెలంగాణ రాష్ట్రం ఏర్పడింది. 2023లో కేసీఆర్ తెలంగాణను రూ.8లక్షల కోట్ల అప్పుల్లో పెట్టి మళ్లీ కాంగ్రెస్‌కు అప్పగించారు. హైదరాబాద్‌కు యూపీఏ ప్రభుత్వం ఇచ్చిన ఐటీఐఆర్‌ను రద్దు చేసింది ఎవరని అన్నారు. ఐటీఐఆర్ కూడా మంజూరు చేసి ఉంటే రాష్ట్రం మరింత అభివృద్ధి చెంది ఉండేదని అన్నారు. వరదలు వచ్చి హైదరాబాద్ మునిగిపోతే కేంద్రం చిల్లిగవ్వ కూడా ఇవ్వలేదు. కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి కేంద్రం నుంచి వరద సాయంగా రూపాయి కూడా తేలేదని అన్నారు. హైదరాబాద్‌లో 44 చెరువులను భారత రాష్ట్ర సమితి నేతలు కబ్జా చేశారు. అంబర్‌పేటలో బతుకమ్మకుంటను ఆ పార్టీ అంబర్‌పేట ఇన్‌ఛార్జి ఎడ్ల సుధాకర్‌రెడ్డి ఆక్రమించారు. చెరువుల్లోని కబ్జాలను తొలగించి పునరుద్ధరిస్తే.. దానిపై రాజకీయం చేస్తున్నారు. అహ్మదాబాద్‌లో సబర్మతి ప్రక్షాళన చేసుకున్నారు.. యూపీలో నది ప్రక్షాళన చేశారు. అహ్మదాబాద్‌లో కొత్త నగరం కట్టుకున్నారు.. తెలంగాణలో అడ్డుకుంటున్నారు. గతంలో కాంగ్రెస్ వల్లే నగరం అభివృద్ధి చెందింది. ఇప్పుడూ కాంగ్రెస్‌ను గెలిపిస్తే అభివృద్ధి పనులు జరుగుతాయి. అభివృద్ధి పనుల వల్ల పేదలకు నష్టం జరిగితే ఆదుకుంటాం. ఇళ్లు కోల్పోయిన పేదలకు ఇళ్లు నిర్మించి ఇస్తాం. ప్రజలను ఓటు అడుగుతున్నా.. మీ ఓటు ద్వారా హైదరాబాద్‌ను అభివృద్ధి చేసుకుందాం అని సీఎం విజ్ఞప్తి చేశారు. భారత రాష్ట్ర సమితి హయాంలో కాళేశ్వరం, కమాండ్ కంట్రోల్ సెంటర్, సచివాలయం, ప్రగతి భవన్ నిర్మించారు. కుమారుడిని ముఖ్యమంత్రిని చేయాలని, వాస్తు సరిగా లేదని బాగున్న సచివాలయాన్ని కూలగొట్టి.. కొత్తది నిర్మించారు. పేద ప్రజలకు ఆ సచివాలయం వల్ల ఏమైనా ఉపయోగం ఉందా? కొత్త ఉద్యోగాలు ఏమైనా వచ్చాయా? అంటూ ప్రశ్నించారు. ప్రతిపక్షాలు, మీడియా ప్రతినిధులపై నిఘా పెట్టేందుకు కమాండ్ కంట్రోల్ సెంటర్ ఏర్పాటు చేశారు. ఎవరికీ అనుమతి లేని విలాసవంతమైన భవనాలు మాత్రమే నిర్మించారు. రైతు కోసమని కట్టిన కాళేశ్వరం మాత్రం మూడేళ్లకే కూలింది. పదేళ్లలో మెట్రో రైలును కొత్తగా కిలోమీటరు కూడా పొడిగించలేదు. మంజూరైన పాతబస్తీ మెట్రోను కూడా పక్కకు పెట్టారు. మెట్రో నిర్మించిన ఎల్ అండ్‌టీ నష్టాలకు కూడా భారత రాష్ట్ర సమితే కారణం అని సిఎం అన్నారు. 2047 నాటికి స్వాతంత్ర్యం వచ్చి వందేళ్లు కావస్తోంది. భవిష్యత్ ప్రణాళికలు ఎలా ఉండాలో విజన్ డాక్యుమెంట్ తయారు చేస్తున్నాం. మెట్రో విస్తరణకు రూ.43వేల కోట్లతో ప్రణాళికలు కేంద్రానికి ఇచ్చాం. ఆనాడు హైదరాబాద్ అభివృద్ధి కోసం కొట్లాడిన శశిధర్‌రెడ్డి, జనార్ధన్‌రెడ్డిని హైదరాబాద్ బ్రదర్స్ అనే వాళ్లు. నేడు హైదరాబాద్ అభివృద్ధిని అడ్డుకుంటున్న కిషన్‌రెడ్డి, కేటీఆర్‌ను బ్యాడ్ బ్రదర్స్ అంటున్నారు. వీరిద్దరూ కలిసి మెట్రో విస్తరణ, మూసీ ప్రక్షాళన, రీజినల్ రింగ్ రోడ్డు, ఫ్యూచర్‌సిటీని అడ్డుకుంటున్నారు. గోదావరి జలాలు 20 టీఎంసీలు హైదరాబాద్ నగరానికి తేవాలని ప్రయత్నిస్తుంటే అడ్డుకుంటున్నారు. హైదరాబాద్‌లో నిర్మించాలనుకున్న ఫ్లైఓవర్లు, అండర్ పాస్‌లు, ఎలివేటెడ్ కారిడార్లకు అడ్డంకులు సృష్టిస్తున్నారు. 30 ఏళ్ల నుంచి పెండింగ్‌లో ఉన్న కంటోన్మెంట్ నుంచి శామీర్‌పేట, మేడ్చల్‌కు ఎలివేటెడ్ కారిడార్లకు అప్రూవల్ తెచ్చి రూ.5వేల కోట్లతో పనులు ప్రారంభించాం. ఉత్తర తెలంగాణ మొత్తం ఈ రెండు ఎలివేటెడ్ కారిడార్లపైనే ఆధారపడి ఉంది. పదేళ్లు అధికారంలో ఉన్న భారత రాష్ట్ర సమితి.. వాటి అనుమతులకు ప్రయత్నం చేయలేదని అన్నారు. వరంగల్, ఆదిలాబాద్ విమానాశ్రయాల నిర్మాణానికి అనుమతులు తీసుకొచ్చాం. అదనంగా కొత్తగూడెం, రామగుండం ఎయిర్‌పోర్టులకు ప్రయత్నాలు చేస్తున్నాం అని రేవంత్‌రెడ్డి తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మొదటి 6 నెలలు పార్లమెంట్ ఎన్నికలతో గడిచిపోయాయి. ప్రభుత్వం ఏర్పడిన రెండేళ్లలో పనిచేసింది ఏడాదిన్నర మాత్రమే. ఏడాదిన్నరలోనే రూ.3 లక్షల కోట్ల పెట్టుబడులు రాష్ట్రానికి తీసుకొచ్చాం. రూ.లక్ష కోట్ల ఆదాయం వచ్చే ఓఆర్ఆర్‌ను కేవలం రూ.7వేల కోట్లకు భారత రాష్ట్ర సమితి ప్రభుత్వం అమ్ముకుంది. దీపావళి రోజు కూడా ఇళ్లలో డ్రగ్స్‌తో పట్టుబడిన వారిని ఏమనాలన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో బీజేపీకి డిపాజిట్ రాదని...రాసిపెట్టుకోవాలని సీఎం రేవంత్ అన్నారు. బీజేపీ ఓడితే..హిందువులంతా బీజేపీకి వ్యతిరేకంగా ఉన్నారని ఒప్పుకుంటారా.. బండి సంజయ్ దీనిని రెఫరెండంగా భావిస్తారా అని ప్రశ్నించారు. జూబ్లీహిల్స్ లో బీజేపీ గెలవాలని కిషన్ రెడ్డికే లేదన్నారు. బీఆర్ఎస్ ను ఓడించండి..బీజేపీ డిపాజిట్ గల్లంతు చేయాలని పిలుపునిచ్చారు రేవంత్. ఏ ఎన్నికనైనా తాను ప్రతిష్టాత్మకంగా తీసుకుంటానన్నారు రేవంత్.. పార్టీ అభ్యర్థి ఉన్న చోట తాను పోటీలో ఉన్నట్లే ఫీలవుతా... కేసీఆర్ లా ఫామ్ హౌస్ లో పడుకోవాలా? అని ప్రశ్నించారు. ప్రతీ ఎన్నిక తమ ప్రభుత్వ పనితీరుకు పరీక్షేనన్నారు. అండగా ఉంటే పదేళ్లలో అభివృద్ధి ఏంటో చేసి చూపిస్తానన్నారు. సర్వేల గురించి తాను మాట్లాడనన్నారు రేవంత్..డబ్బులిచ్చి సర్వేలు చేయించుకుంటున్నారని ఆరోపించారు. కిషన్ రెడ్డి..కేసీఆర్,కేటీఆర్ లకు లొంగిపోయారని విమర్శించారు. హైదరాబాద్ లో చెప్పుకోదగ్గ ప్రాజెక్టులు ఏమైనా ఉన్నాయంటే..అవి కాంగ్రెస్ తెచ్చినవేనన్నారు. హైదరాబాద్ ప్రజలు 2004 నుంచి 2014, 2014 నుంచి 2024 వరకు జరిగిన అభివృద్ధిని పోల్చి చూడాలన్నారు.కేసీఆర్ హైదరాబాద్ కు తెచ్చిన గొప్ప వరాలు..గంజాయి..డ్రగ్స్ అని విమర్శించారు. కేటీఆర్ హైదరాబాద్ ను డ్రగ్స్ కు అడ్డాగా మార్చారని ధ్వజమెత్తారు. బీజేపీ,బీఆర్ఎస్ కలిసి హైదరాబాద్ అభివృద్ధిని అడ్డుకుంటున్నాయని మండిపడ్డారు. భవిష్యత్ కోసం జూబ్లీహిల్స్ ప్రజలు విజ్ఞతతో ఆలోచించి ఓటెయ్యాలని పిలుపునిచ్చారు.

## దొంగచాటు అణు కార్యక్రమం పాక్‌కు అలవాటే

ఆ వ్యాఖ్యలను నిశితంగా పరిశీలిస్తున్నామని తెలిపింది.ఈ అంశాలను అంతర్జాతీయ సమాజం దృష్టికి భారత్ ఎల్లప్పుడూ తీసుకెళ్తూనే ఉంటుందని జైస్వాల్ అన్నారు. వచ్చే ఏడాది భారత్‌లో పర్యటిస్తానని ట్రంప్ చేసిన ప్రకటన గురించి అడిగిన ప్రశ్నకు స్పందిస్తూ.. దీనిపై ప్రస్తుతానికి తమకు ఎటువంటి సమాచారం లేదన్నారు. ప్రపంచంలో చాలా దేశాలు చురుగ్గా అణ్వాయుధాలను పరీక్షిస్తున్నాయని, ఆ జాబితాలో పాకిస్థాన్ ఉందని అమెరికా అధ్యక్షుడు ఇటీవల ఓ ఇంటర్వ్యూలో పేర్కొన్నారు. రష్యా, చైనా, ఉత్తరకొరియా, పాకిస్థాన్ వంటి దేశాలు అణు పరీక్షలను నిర్వహిస్తున్నాయని, వాళ్లెవ్వరూ ప్రశ్నించరని అన్నారు. తాము మాత్రం బహిరంగంగానే చెబుతామన్నారు. ఇన్నాళ్లూ ఎన్ని దేశాలు అణు పరీక్షలు చేపట్టినా వాటి జోలికి వెళ్లలేదని.. ఇకపై అలా మిగిలిపోవాలనుకోవట్లేదన్నారు. ఇతర దేశాల మాదిరిగానే తామూ అణు పరీక్షలు నిర్వహిస్తామని ట్రంప్ స్పష్టం చేసిన విషయం తెలిసిందే.

## వీరు ఆదర్శ ఆటగాళ్లు ఎలా అవుతారు?

సమాజ మేలు కోసం, యువత ఉన్నత స్థానాలకు చేరుకోవడానికి నాలుగు మంచి మాటలు చెప్పండి. అంతే కానీ మిమ్మల్ని అభిమానించే వాళ్లను తప్పుదోవ పట్టించి.. వారి ప్రాణాలను తీయకండి అని ఎక్స్‌లో సజ్జనార్ పోస్టు పెట్టారు.

## సిఎం రేవంత్‌వి బ్లాక్ మెయిల్ రాజకీయాలు

బ్లాక్ మెయిలర్‌కు జూబ్లీహిల్స్ ప్రజలు బుద్ధి చెప్పాలని ఆయన కోరారు. కంటోన్మెంట్‌లో ఆరు వేల డబుల్ బెడ్రూం ఇళ్ళు ఎక్కడ అని ప్రశ్నించారు. ప్రజలను మభ్యపెట్టి కంటోన్మెంట్‌లో గెలిచారన్నారు. రెండేళ్ళుగా అజహారుద్దీన్‌కు మంత్రి పదవి ఎందుకు ఇవ్వలేదని నిలదీశారు. బీఆర్ఎస్ ఒత్తిడితోనే ముస్లింలకు మంత్రి పదవి.. ఎన్టీఆర్, పీజేఆర్ విగ్రహాల హామీలు అంటూ వ్యాఖ్యలు చేశారు. సినీ యాక్టర్స్‌ను జైల్లో పెట్టిన రేవంత్.. సినీ కార్మికులకు ఒంగి ఒంగి దండాలు పెడుతున్నారంటూ ఎద్దేవా చేశారు. 2023లో పీజేఆర్ కొడుకుకు ఎందుకు టికెట్ ఇవ్వలేదని అడిగారు. కాంగ్రెస్ అరాచకం, మంత్రి పదవి ఇవ్వకపోవటంతోనే పీజేఆర్ చనిపోయారంటూ సంచలన కామెంట్స్ చేశారు. జూబ్లీహిల్స్ ప్రజల తీర్పుతో రాష్ట్ర భవిష్యత్‌కు దశ దిశ ఏర్పడుతుందన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో ఏ ఒక్క వర్గం కూడా సంతృప్తిగా లేదని అన్నారు. నాలుగు కోట్ల ప్రజలు కాదు.. నలుగురు బ్రదర్స్ మాత్రమే హ్యాపీగా ఉన్నారంటూ కామెంట్స్ చేశారు. గ్యారంటీలు ఎగ్గొట్టిన అరాచక ప్రభుత్వం రేవంత్ రెడ్డి ప్రభుత్వం అంటూ విరుచుకుపడ్డారు. జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ గెలిస్తే.. మూడేళ్ళ పాటు నరకయాతన అనుభవించాల్సి ఉంటుందని తెలిపారు. వికాసానికి.. విధ్వంసానికి మధ్య జరుగుతున్న ఎన్నికల్లో ఏది కావాలో ప్రజలు తేల్చుకోవాలన్నారు. రేవంత్ అంటేనే బ్లాక్ మెయిలర్ అంటూ వ్యాఖ్యలు చేశారు. సమాచార హక్కు చట్టాన్ని ఉపయోగించి పారిశ్రామికవేత్తలను బెదిరించిన చరిత్ర రేవంత్ ది అని విమర్శించారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ అడుగుతోన్న కళాశాలలను రేవంత్ బ్లాక్ మెయిల్ చేస్తున్నారని ఆరోపించారు. వైఎస్ ప్రారంభించిన ఆరోగ్యశ్రీ, ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాలను కేసీఆర్ కొనసాగించారని గుర్తుచేశారు. హైడ్రా విషయంలో డిప్యూటీ సీఎం భట్టి, సీఎం బ్లాక్ మెయిల్ చేస్తున్నారంటూ హరీష్ రావు మండిపడ్డారు. బీఆర్ఎస్ నేతలు మర్రి జనార్ధన్ రెడ్డి, రవీందర్ రావు ఇంటిపై దాడులను మాజీ మంత్రి ఖండించారు. కాంగ్రెస్ ప్రభుత్వం బీఆర్ఎస్ నాయకులను బెదిరిస్తోందన్నారు. కాంగ్రెస్ అరాచకాలపై 20 ఫిర్యాదులు చేసినా పోలీసులు పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. హోంమంత్రిగా, విద్యామంత్రిగా, మున్సిపల్ మంత్రిగా.. ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి అట్టర్ ఎ÷-లాప్ అంటూ వ్యాఖ్యలు చేశారు. ముఖ్యమంత్రిపై రోజుకో కాంగ్రెస్ ఎమ్మెల్యే ఉత్తరాలు రాస్తున్నారని.. సొంత ప్రభుత్వంపై ముఖ్యమంత్రికి పట్టు లేదంటూ విమర్శలు గుప్పించారు. రేవంత్ హయాంలో క్రైం రేటు పెరిగిందన్నారు. కమిషన్ల కోసం కమాండ్ కంట్రోలు సెంటర్‌లో సీఎం సమీక్షలు చేస్తున్నారని మాజీమంత్రి ఆరోపించారు. బీజేపీ నుంచి 8 మంది ఎంపీలు గెలిచినా తెలంగాణకు తెచ్చింది గుండు సున్నా అంటూ వ్యాఖ్యలు చేశారు. నవీన్ యాదవ్ తమ్ముడు వెంకట్ యాదవ్‌కు మూడు ఓట్లు ఉన్నాయన్నారు. తెలంగాణలో కాంగ్రెస్, బీజేపీ ఒక్కటే అని ఆరోపించారు. ప్రధాని చెప్పిన ఆర్ఆర్ టాక్స్‌పై ఎందుకు చర్యలు లేవని ప్రశ్నించారు. కాంగ్రెస్, బీజేపీలు కలిసి బీసీలను మోసం చేస్తున్నారని విమర్శించారు. కాంగ్రెస్ ఎప్పుడు వచ్చింది? ముస్లింలు ఎప్పుడు నుంచి ఉన్నారు అని నిలదీశారు. కాంగ్రెస్ లేకుంటే.. ముస్లింలు లేరన్న రేవంత్ రెడ్డి కామెంట్స్ అన్యాయమన్నారు. ముస్లింలను రేవంత్ రెడ్డి బ్లాక్ మెయిల్ చేస్తున్నారని మండిపడ్డారు. ముస్లింలకు రేవంత్ రెడ్డి క్షమాపణలు చెప్పాలని మాజీ మంత్రి హరీష్ రావు డిమాండ్ చేశారు.

## టెస్లా సీఈవోకు ట్రిలియన్ డాలర్ల వేతన ప్యాకేజీ

టెస్లా సీఈవోకు ట్రిలియన్ డాలర్ల వేతన ప్యాకేజీ ఇచ్చేందుకు కంపెనీ వాటాదారులు అంగీకరించారు. దీంతో త్వరలోనే ప్రపంచంలో తొలి ట్రిలియనీర్‌గా మస్క్ చరిత్ర సృష్టించే అవకాశాలు కన్పిస్తున్నాయి. టెస్లా ఇప్పటికే భారత్‌లోనూ అడుగిడింది. టెస్లా కార్లకు ఇక్కడా గిరాకీ ఏర్పడింది. దీనికితోడు ఎగిరే కార్లను ప్రవేశ పెడతానని అన్నారు. గురువారం టెస్లా (కంపెనీ వార్షిక సమావేశం జరిగింది. ఈ క్రమంలో మస్క్‌కు భారీ ప్యాకేజీ ఇచ్చేందుకు 75 శాతం మందికి పైగా షేర్ హోల్డర్స్ అంగీకరించినట్లు తెలుస్తోంది. ప్యాకేజీ ప్రకటన వెలువడిన అనంతరం మస్క్ ఆనందంలో మునిగిపోయారు. ఈ క్రమంలో రోబోతో కలిసి వేదికపై డ్యాన్స్ చేశారు. దీనికి సంబంధించిన వీడియో నెట్టింట వైరల్ అవుతుంది. ఈ క్రమంలో మస్క్ మాట్లాడుతూ.. తనకు మద్దతుగా ఓట్లు వేసిన వాటాదారులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వారిని అభినందించారు. ఈ ప్రకటన నేపథ్యంలో టెస్లా షేర్లు పెరిగినట్లు రాయిటర్స్ పేర్కొంది. మస్క్ కనీసం ఏడున్నర సంవత్సరాలు టెస్లాలో ఉండేలా చూసుకోవడమే లక్ష్యంగా తాజా ప్యాకేజీని ప్రకటించినట్లు తెలుస్తోంది. సెప్టెంబరులో దీన్ని ప్రవేశపెట్టినప్పుడు టెస్లాలో మస్క్ వాటా 12 శాతంగా ఉంది. అది ఇప్పుడు 25 శాతానికి పెరిగే అవకాశాలు కన్పిస్తున్నాయి. అలా అయితే ఆయన వేతనం రోజుకు 237 మిలియన్ డాలర్లకు చేరుతుంది. ప్రపంచంలో ఇప్పటివరకు జరిగిన అతిపెద్ద వేతన డీల్‌గా ఇది రికార్డు సృష్టించనుంది. మస్క్ ప్యాకేజీని పెంచే విషయంపై టెస్లా బోర్డు వాటాదారులకు కీలక హెచ్చరికలు చేసినట్లు తెలుస్తోంది. దీనికి మద్దతిచ్చేందుకు తిరస్కరిస్తే.. ఆయన కంపెనీ నుంచి వైదొలగవచ్చని పేర్కొంది.

# విమానయాన రంగంపై షట్‌డౌన్ తీవ్ర ప్రభావం



## సిబ్బంది కొరతతో వందలాది విమానాల రద్దు

## గంటల తరబడి విమానాల రాకపోకలకు ఆలస్యం

చికాగో : అమెరికాలో ప్రభుత్వ షట్‌డౌన్ ప్రభావం విమానయాన రంగంపై తీవ్రంగా పడింది. ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ (ఏటీసీ) వ్యవస్థపై తీవ్ర ఒత్తిడి పెరగడంతో దేశవ్యాప్తంగా వందలాది విమానాలు రద్దయ్యాయి. దీంతో ప్రయాణికులు తమ ప్రయాణాలను రీ షెడ్యూల్ చేసుకునేందుకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రధాన విమానాశ్రయాల్లో గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయి. భద్రతా కారణాల దృష్ట్యా దేశంలోని రద్దీ ఎక్కువగా ఉండే 40 ప్రాంతాల్లో విమాన సర్వీసులను 10 శాతం వరకు తగ్గించాలని ఫెడరల్ ఏవియేషన్ అడ్మినిస్ట్రేషన్ విమానయాన సంస్థలను ఆదేశించింది. ఈ నేపథ్యంలో శుక్రవారం నాటికి 750కి పైగా విమాన సర్వీసులను ముందుగానే రద్దు చేసినట్లు ఫ్లైట్ ట్రాకింగ్ వెబ్‌సైట్ ఫ్లైట్‌అవేర్ వెల్లడించింది. ప్రముఖ విమానయాన సంస్థ అమెరికన్ ఎయిర్‌లైన్స్ రోజుకు 220 విమానాలను రద్దు చేస్తున్నట్లు ప్రకటించగా, డెల్టా ఎయిర్‌లైన్స్ శుక్రవారం 170 సర్వీసులను, సౌత్‌వెస్ట్ ఎయిర్‌లైన్స్ 100 సర్వీసులను నిలిపివేసినట్లు తెలిపాయి. ప్రభుత్వ షట్‌డౌన్ కారణంగా ఎయిర్ ట్రాఫిక్ కంట్రోలర్లు, విమానాశ్రయ భద్రతా సిబ్బంది సహా వేలాది మంది కీలక ఉద్యోగులకు జీతాలు అందడం లేదు. దీంతో సిబ్బంది కొరత ఏర్పడింది. చాలామంది అనారోగ్య కారణాలతో సెలవులు పెడుతుండటంతో ఏటీసీ సేవలకు అంతరాయం కలుగుతోంది. ఇప్పటికే గురువారం 6,400కు పైగా విమానాలు ఆలస్యంగా నడవగా, 200 సర్వీసులు రద్దయ్యాయి. బోస్టన్, నెవార్క్ విమానాశ్రయాల్లో ప్రయాణికులు రెండు గంటలకు పైగా, షికాగో, వాషింగ్టన్ ఎయిర్‌పోర్టుల్లో గంటకు పైగా వేచి చూడాల్సి వచ్చింది. "ఏదైనా ప్రమాదం జరిగిన తర్వాత చర్యలు తీసుకోవడం కంటే, ముందే మేల్కోవడం మంచిదని భావిస్తున్నాం. పరిస్థితులు దిగజారకముందే ముందు జాగ్రత్త చర్యలు తీసుకుంటున్నాం" అని ఎఫ్ఏఏ అడ్మినిస్ట్రేటర్ బ్రయాన్ బెడ్‌ఫోర్డ్ తెలిపారు. కొన్ని వారాల్లో థ్యాంక్స్‌గివింగ్ సెలవులు రానున్న నేపథ్యంలో ప్రయాణాల రద్దీ మరింత పెరగనుంది. ఈ సమయంలో విమానాల రద్దు ప్రయాణికులను తీవ్ర ఇబ్బందులకు గురిచేయనుంది. అట్లాంటా, డెన్వర్, చికాగో, హ్యూస్టన్, లాస్ ఏంజిల్స్ వంటి ప్రధాన విమానాశ్రయాలపై ఈ ప్రభావం ఎక్కువగా ఉండనుంది. అయితే, విమాన ప్రయాణాలు సురక్షితమేనని, ప్రయాణికులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని రవాణా శాఖ కార్యదర్శి సీన్ డఫీ భరోసా ఇచ్చారు. కాగా, తన 35 ఏళ్ల సర్వీసులో ఇలాంటి పరిస్థితులను ఎప్పుడూ చూడలేదని, ప్రభుత్వ షట్‌డౌన్‌ల విషయంలో ఇది ఒక కొత్త అనుభవమని బెడ్‌ఫోర్డ్ వ్యాఖ్యానించారు.

## స్టాక్ మార్కెట్ నష్టాలతో ఇంజనీర్ ఆత్మహత్య

అరిహంత్ విహార్,నవంబర్7 : స్టాక్ మార్కెట్లో భారీ నష్టాలతో ఒక ఇంజనీర్ పొగతో నిండిన గదిలో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. ఆర్థిక ఇబ్బందులు, ఆస్తి తగాదాల కారణంగా తాను ఈ తీవ్రమైన చర్య తీసుకుంటున్నానని లవ్ కుమార్ రాసిన సూసైడ్ నోట్ గది నుండి లభించిందని పోలీసులు వెల్లడించారు. ఈ సంఘటన బుధవారం ఉత్తరాఖండ్‌లోని అరిహంత్ విహార్ ప్రాంతంలో జరిగింది. వృత్తిరీత్యా కెమికల్ ఇంజనీర్ అయిన లవ్ కుమార్ తన గదిలోని హీటర్‌పై బొగ్గును మండించి పొగను సృష్టించి, లోపల ఉండి తాళం వేసుకుని ఊపిరాడక మరణించాడు. దీనికి ముందు కుమార్ తన భార్యకు వాట్సాప్‌లో కార్బన్ మోనాక్సైడ్ తాగి ఆత్మహత్య చేసుకుంటానని బెదిరిస్తూ సందేశం పంపాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కుమార్ స్టాక్ మార్కెట్ నష్టాలతో తీవ్ర మనస్తాపానికి గురై మద్యానికి బానిసయ్యాడు. అలవాటుతో ఇబ్బంది పడిన అతని భార్య తన పిల్లలతో కలిసి తల్లిదండ్రుల ఇంటికి వెళ్లింది. కుమార్ సందేశాన్ని వాట్సాప్‌లో చూసిన తర్వాత ఆమె పదేపదే అతనికి ఫోన్ చేసింది. కానీ అతను ఫోన్‌కు సమాధానం ఇవ్వకపోవడంతో అతని కుటుంబ సభ్యులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. పోలీసులు వచ్చి తలుపు పగలగొట్టి చూసేసరికి గది పొగతో నిండిపోయింది, కుమార్ అపస్మారక స్థితిలో పడి ఉన్నాడు. వెంటనే అతన్ని ఆసుపత్రికి తీసుకెళ్లారు, అక్కడ వైద్యులు అతను చనిపోయినట్లు ప్రకటించారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

## వందేమాతరంతో ఆత్మవిశ్వాసం

పాల్గొన్న ప్రధాని మోదీ మాట్లాడారు. స్వాతంత్ర్య ఉద్యమంలో కోట్ల మంది భారతీయుల్లో స్ఫూర్తి నింపిన వందేమాతరం గేయానికి శుక్రవారంతో 150 ఏళ్లు పూర్తయ్యాయి. ఈ సందర్భంగా ఏడాది పొడవునా కార్యక్రమాలు నిర్వహించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ గేయాన్ని నవంబరు 7, 1875న బంకించంద్ర ఛటర్జీ రచించారు. ఈ గేయం.. తొలిసారి ఛటర్జీ రాసిన 'ఆనంద్ మఠ్' నవలలో ప్రచురితమైంది. వందేమాతరం గేయం ఒక స్వప్నం, ఒక సంకల్పం, ఒక మంత్రం అని ఈ సందర్భంగా ప్రధాని నరేంద్రమోదీ అన్నారు. అది దేశమాత ఆరాధన, సాధన అని పేర్కొన్నారు. ఈ గేయం మనందరినీ పురాణ ఇతిహాసాల్లోకి తీసుకెళుతుందని చెప్పారు. ఈ సామూహిక గేయాలాపన అద్భుత అనుభవం. ఒకే లయ, స్వరం, భావంతో గేయాలాపన హృదయాన్ని స్పందింపజేస్తుందని ప్రధాని అన్నారు. వందేమాతరం 150 ఏళ్ల స్మారకోత్సవాలు నిర్వహించుకుంటున్నామని, ఇవి దేశ ప్రజలకు ప్రేరణనిస్తాయని మోదీ అన్నారు. వందేమాతరం స్మారక స్టాంపు, నాణెం విడుదల చేశాం. ప్రతి గీతానికి ఒక మూలభావం, సందేశం ఉంటుంది. మన వందేమాతరం మూలభావం భారత్, మా భారతి అని పేర్కొన్నారు. ఇది దేశానికి ఒక ప్రార్థన లాంటిదన్నారు.. ఇది మనల్ని చరిత్రలోకి తీసుకెళుతుంది. ఇది మన భవిష్యత్తుకు ధైర్యాన్ని ఇస్తుంది. భారతీయులు సాధించలేని సంకల్పం లేదు. సాధించలేని లక్ష్యం లేదని మోదీ పేర్కొన్నారు. నవంబర్ 7 అనేది ఒక చారిత్రాత్మక రోజు అని.. వందేమాతరం ఆవిర్భవించి 150 ఏళ్లు పూర్తయిన సందర్భంగా ఘనంగా వేడుకలు జరుపుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం కోట్లాది మంది భారతీయుల్లో కొత్త శక్తిని ఉత్పత్తి చేస్తుందని చెప్పారు. వందేమాతరం 150వ వార్షికోత్సవం సందర్భంగా ప్రతి పౌరుడికి శుభాకాంక్షలు తెలిపారు. ఇక 1950లో భారతదేశం గణతంత్ర దేశంగా ఆవిర్భవించిన సందర్భంగా ఈ వందేమాతరం గేయాన్ని జాతీయ గేయంగా గుర్తించారు. ఇదిలా ఉంటే కేంద్ర ప్రభుత్వం ఈ 2025 సంవత్సరాన్ని 150 ఏళ్ల 'వందే మాతరం'గా పరిగణించింది. ఈ రోజు నుంచి వచ్చే ఏడాది 2026, నవంబర్ 7 వరకు దేశవ్యాప్తంగా వందేమాతరం జాతీయ గేయం సంస్మరణోత్సవాలను జరపాలని నిర్ణయించింది.

## జూబ్లీహిల్స్‌లో అధికార దుర్వినయోగం

### కేంద్ర ఎన్నికల సంఘానికి బిఆర్ఎస్ ఫిర్యాదు

న్యూఢిల్లీ,నవంబరు7 : జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితోపాటు ఆయన కేబినెట్ సహచరులు కోడ్ ఉల్లంఘనకు పాల్పడుతున్నారని బీఆర్ఎస్ ఎంపీ కె.ఆర్.సురేష్ రెడ్డి విమర్శించారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ.. అధికార దుర్వినియోగానికి పాల్పడుతోందని ఆయన ఆరోపించారు. అధికార పార్టీకి అనుకూలంగా పోలీసులు వ్యవహరిస్తున్నారని.. ఈ నేపథ్యంలో కేంద్ర బలగాల ఆధ్వర్యంలో ఈ ఉపఎన్నికను నిర్వహించాలని ఈసీని కోరినట్లు ఆయన తెలిపారు. శుక్రవారం న్యూఢిల్లీలో కేంద్ర ఎన్నికల సంఘం ఉన్నతాధికారులతో బీఆర్ఎస్ ఎంపీలు కె.ఆర్.సురేష్ రెడ్డి, దామోదర్ రావు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఈ ఉప ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలు వ్యవహరిస్తున్న తీరును వారికి వివరించి.. ఫిర్యాదు చేశారు. అనంతరం విలేకర్లతో ఎంపీ కె.ఆర్.సురేష్ రెడ్డి మాట్లాడుతూ.. జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో మహిళా ఓటర్లు అధికంగా ఉన్నారని.. దాంతో అక్కడ మహిళా అధికారులను నియమించాలని సీఈసీని కోరినట్లు తెలిపారు. అలా కాకుంటే దొంగ ఓట్లు వేసే అవకాశం ఉందని ఈ సందర్భంగా ఆందోళన వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నేత మాగంటి గోపినాథ్ అనారోగ్యంతో మృతి చెందారు. ఈ నేపథ్యంలో జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక అనివార్యమైంది. నవంబర్ 11వ తేదీన ఈ ఉప ఎన్నిక జరగనుంది. బీఆర్ఎస్, బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు.. తమ తమ అభ్యర్థులను రంగంలోకి దింపాయి. ఈ ఉప ఎన్నికల్లో గెలుపు కోసం ఆయా పార్టీలు పక్కా వ్యూహాత్మకంగా ముందుకు వెళున్నాయి. ఆ క్రమంలో అధికార పార్టీ హామీల వర్షం కురిపిస్తోంది. ఇక ప్రతిపక్షాలు బీఆర్ఎస్, బీజేపీలు.. అధికార పార్టీ ఇచ్చిన హామీలు అమలు చేయలేదంటూ విమర్శలు గుప్పిస్తున్నాయి. దీంతో ఈ మూడు పార్టీలు ఆరోపణలు, ప్రత్యారోపణలు చేసుకుంటున్నాయి. అయితే అధికార కాంగ్రెస్ పార్టీ ఈ ఉపఎన్నికల్లో గెలుపును ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. అందుకోసం మంత్రులు, అగ్రనేతలను ఈ నియోజకవర్గంలోని డివిజన్లకు ఇన్‌ఛార్జులుగా నియమించి.. గెలుపు కోసం కృషి చేయాలని పార్టీ అధిష్ఠానం ఇప్పటికే స్పష్టమైన ఆదేశాలు ఇచ్చింది.

### వెనిజులా తీరం వెంబడి

## అమెరికా బాంబర్ల చక్కర్లు

కరాకస్, నవంబర్7 : అమెరికా, వెనిజులా మధ్య ఉద్రిక్తతలు మరోసారి భగ్గుమన్నాయి. రెండు అమెరికా %దీ%-52 బాంబర్లు కరేబియన్ సముద్రంలో వెనిజులా తీరం వెంబడి ప్రయాణించాయి. ఇటీవలి వారాల్లో అమెరికా సైనిక విమానాలు ఈ ప్రాంతంలో శక్తి ప్రదర్శన చేయడం ఇది నాలుగోసారి కావడం గమనార్హం. ఈ పరిణామం ఇరు దేశాల మధ్య ఇప్పటికే ఉన్న వైరాన్ని మరింత పెంచింది. విమాన కదలికలను ట్రాక్ చేసే వెబ్‌సైట్ 'ఫ్లైట్ రాడార్ 24' డేటా ప్రకారం, ఈ రెండు బాంబర్లు వెనిజులా తీరానికి సమాంతరంగా ప్రయాణించాయి. ఆ తర్వాత రాజధాని కరాకస్‌కు ఈశాన్య దిశలో కాసేపు చక్కర్లు కొట్టి, తిరిగి తీరం వెంబడి ప్రయాణిస్తూ ఉత్తర దిశగా సముద్రంలోకి వెళ్లిపోయాయి. అక్టోబర్ మధ్య నుంచి అమెరికా సైనిక విమానాలు వెనిజులా సమీపంలో ప్రయాణించడం ఇది నాలుగోసారి. గతంలో ఒకసారి %దీ%-52, రెండుసార్లు %దీ-1దీ% బాంబర్లు ఇలాంటి విన్యాసాలు చేశాయి. ఈ ప్రాంతంలో మాదకద్రవ్యాల అక్రమ రవాణాను అరికట్టేందుకు సైనిక చర్యలు చేపడుతున్నామని వాషింగ్టన్ చెబుతోంది. ఇందులో భాగంగానే యూఎస్ఎస్ గెరాల్డ్ ఆర్. ఫోర్డ్ యుద్ధనౌక బృందాన్ని లాటిన్ అమెరికాకు పంపింది. ప్యూర్టోరికోలో %ఖీ%-35 స్టెల్త్ యుద్ధ విమానాలను, కరేబియన్ సముద్రంలో ఆరు నౌకాదళ నౌకలను మోహరించింది. సెప్టెంబర్ నుంచి ఇప్పటివరకు డ్రగ్స్ రవాణా చేస్తున్నాయనే ఆరోపణలతో 17 నౌకలపై దాడులు చేశామని, ఈ దాడుల్లో 67 మంది మరణించారని అమెరికా పేర్కొంది. అయితే, లక్ష్యంగా చేసుకున్న నౌకలు మాదకద్రవ్యాల రవాణాకు ఉపయోగించబడ్డాయని గానీ, అవి దేశానికి ముప్పుగా పరిణమించాయని గానీ అమెరికా ఇప్పటివరకు ఎలాంటి ఆధారాలను విడుదల చేయలేదు. ఈ సైనిక కదలికలు, దాడులతో ప్రాంతీయంగా తీవ్ర ఉద్రిక్తతలు నెలకొన్నాయి. డ్రగ్స్ నిరోధం అనేది కేవలం ఒక సాకు మాత్రమేనని, అధ్యక్షుడు నికోలస్ మాదూరో ప్రభుత్వాన్ని కూలదోయడానికే వాషింగ్టన్ కుట్ర పన్నుతోందని వెనిజులా తీవ్రంగా ఆరోపిస్తోంది.

## పాక్ పత్రిక ది ఫ్రాంటియర్ కథనాలు

### ఆగ్రహం వ్యక్తం చేసిన రష్యా

మాస్కో,నవంబర్7 : పాకిస్థాన్‌కు చెందిన పత్రికల తీరుపై మాస్కో మండిపడ్డది. వ్యతిరేక, అసత్య కథనాలు రాయడంపై ఆగ్రహం వ్యక్తం చేసింది. 'ది ఫ్రాంటియర్ పోస్టు అనే ఆంగ్ల భాషా దిన పత్రికపై రష్యా ఆగ్రహం వ్యక్తం చేసింది. మాస్కోకు వ్యతిరేకంగా ఈ పత్రిక కథనాలు ప్రచురిస్తోందని ఆరోపించింది. ఈ మేరకు పాక్‌లోని రష్యా రాయబార కార్యాలయం ఎక్స్‌లో ఓ పోస్టు పెట్టింది. ది ఫ్రాంటియర్‌లో రష్యన్ వ్యతిరేక కథనాలను మేం గమనించాం. ఈ పత్రికకు సంబంధించిన ప్రధాన కార్యాలయం వాషింగ్టన్‌లో ఉన్నందున దీన్ని పాకిస్థానీ అని పిలువలేము. పత్రిక తన సంపాదకీయంలో నిరంతరం రష్యా విదేశాంగ విధానం, నాయకత్వాన్ని విమర్శిస్తూ కథనాలు ప్రచురిస్తుందని పేర్కొంది. ఇతర దేశాల అజెండాపై కథనాలను ఎంపిక చేసే విషయంపై అమెరికనైజ్డ్ బృందం బాధ్యత వహిస్తుందని.. అది రష్యా విదేశాంగ విధానాలకు, అధ్యక్షుడు పుతిన్ విమర్శకులకు అధిక ప్రాధాన్యం ఇస్తోందని ఆరోపించింది. తమ దేశానికి సానుకూలంగా ఉండే ఒక్క కథనం కూడా ఈ పత్రికలో రాలేదని పేర్కొంది. అఎ÷-గాన్ వార్తలకు ఎక్కువ ప్రాధాన్యం ఇచ్చే ఈ వార్తా పత్రిక.. మాస్కో ఫార్మాట్ ఆఫ్ కన్సల్టేషన్స్‌ను పూర్తిగా విస్మరించడం గమనార్హం అని వెల్లడించింది. ఈ సందర్భంగా యూఎస్‌కు చెందిన ఫ్రాంటియర్ పత్రిక జర్నలిస్టులు.. రష్యా ఆర్థిక పతనం అంచున ఉన్న దుర్బల దేశంగా చిత్రీకరించే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించింది. తమ దేశ ఆర్థికవ్యవస్థను సమర్థించింది. ఏ దేశ చరిత్రలోనూ ఇంతకుముందు లేనివిధంగా.. బయట ఒత్తిళ్లు ఎదుర్కొంటున్నా తమ ఆర్థికవ్యవస్థ స్థిరమైన పురోగతిలో ఉందని వెల్లడించింది. 2024లో రష్యా జీడీపీ 4.1 శాతం పెరిగిందని పేర్కొంది. ఇలాంటి కథనాలు ప్రచురించే ముందు నిజాలు తెలుసుకోవాలని సూచించింది.

## విమెన్ క్రికెటర్ శ్రీచరణికి రూ.2.5 కోట్ల నగదు పురస్కారం

### గ్రూప్ 1 ఉద్యోగంతోపాటు.. కడపలో ఇంటి స్థలం

### సిఎం చంద్రబాబుతో భేటీ అయిన శ్రీచరణి, మిథాలీ

### క్రికెటర్లను అభినందించిన సిఎం చంద్రబాబు, లోకేశ్

### గన్నవరం విమనాశరయంలో మంత్రుల ఘనస్వాగతం



అమరావతి,నవంబరు7 : వన్డే ప్రపంచకప్‌లో సత్తా చాటిన తెలుగు తేజం, మహిళా క్రికెటర్ శ్రీచరణిని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఘనంగా సత్కరించింది. శ్రీచరణికి రూ.2.5 కోట్ల నగదు పురస్కారాన్ని ప్రకటించింది. ఆమెకు గ్రూప్ 1 ఉద్యోగంతోపాటు.. కడపలో ఇంటి స్థలాన్ని ప్రభుత్వం ఇవ్వనుంది. ఇండియన్ ఉమెన్ క్రికెటర్ శ్రీచరణి, మాజీ కెప్టెన్ మిథాలి రాజ్ శుక్రవారం ఉదయం సీఎం క్యాంప్ కార్యాలయానికి చేరుకున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును వారు కలిశారు. క్యాంప్ కార్యాలయానికి వచ్చిన ఇరువురికి మంత్రి నారా లోకేష్ స్వాగతం పలికారు. ఉమెన్ క్రికెట్ వరల్డ్ కప్ గెలుచుకున్నందుకు శ్రీచరణిని సీఎం, మంత్రి అభినందించారు. ఆపై శ్రీచరణి, మిథాలితో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వరల్డ్ కప్ గెలుచుకున్న ఆనందక్షణాలను సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్‌తో శ్రీచరణి పంచుకున్నారు. ఉమెన్ వరల్డ్ కప్ గెలుచుకోవడం ద్వారా భారత దేశ మహిళలు సత్తా చాటారని, మహిళా క్రీడాకారులకు ఆదర్శంగా నిలిచారని ముఖ్యమంత్రి కొనియాడారు. ఉదయం గన్నవరం ఎయిర్‌పోర్టుకు చేరుకున్న ఉమెన్ క్రికెట్ వరల్డ్ కప్ టీమ్ విన్నర్ శ్రీచరణికి ఘన స్వాగతం లభించింది. శ్రీచరణికి ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కేశినేని చిన్ని, కార్యదర్శి సానా సతీష్, మంత్రులు అనిత, సవిత, సంధ్యారాణి, శాప్ ఛైర్మన్ అనిమిని రవినాయుడు విమానాశ్రయంలో స్వాగతం పలికారు. అనంతరం ఎంపీలు, మంత్రులు, శాప్ ఛైర్మన్ కలిసి శ్రీచరణి, మిథాలి రాజ్‌ను వెంటపెట్టుకుని సీఎం క్యాంప్ కార్యాలయానికి వచ్చారు. అయితే గన్నవరం నుంచి బెంజ్ సర్కిల్ వరకు భారీ ర్యాలీ నిర్వహించాలని ఏసీఏ మొదట భావించింది. ముఖ్యమంత్రితో భేటీ నేపథ్యంలో విజయోత్సవ ర్యాలీని రద్దు చేశారు. చంద్రబాబును కలిసిన తర్వాత మంగళగిరిలోని క్రికెట్ స్టేడియంను సందర్శించేందుకు శ్రీచరణి బయలుదేరి వెళ్లారు. అలాగే.. నేడు సొంత జిల్లా కడపకు శ్రీచరణి వెళ్లనున్నారు. ఈ సందర్భంగా ఆంధ్రక్రికెట్ అసోషియేషన్ సౌజన్యంతో జిల్లా క్రికెట్ అసోసియేషన్.. శ్రీచరణిని ఘనంగా సత్కరించనుంది. క్రికెటర్ శ్రీచరణి శుక్రవారం ఉదయం సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్‌ను కలిశారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. అందరి అభిమానం చూస్తుంటే చాలా సంతోషంగా ఉంది. కుటుంబం నుంచి నాకు చక్కటి ప్రోత్సాహం ఉంది. మా మామ నన్ను క్రికెట్ ఆడించేవారు. నేను ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్‌లో శిక్షణ పొందాను. ఇది మొదటి అడుగు మాత్రమే.. ముందు చాలా ఉంది. ప్రధాని మోదీని కలిసినప్పుడు భవిష్యత్ కార్యాచరణపై సలహాలిచ్చారఅని అన్నారు.

## జుబ్లీ గెలుపుపై ఎవరి ధీమా వారిదే

### సర్వేలపైనా పలు పార్టీల నజర్

హైదరాబాద్,నవంబర్7 : గ్రేటర్ హైదరాబాదులోని జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గానికి మరో వారం రోజుల్లో ఉప ఎన్నిక జరుగుతోంది. ప్రస్తుతం బరిలో ఉన్న అన్ని ప్రధాన పార్టీల్లోనూ గెలుపుపై తీవ్రమైన సస్పెన్స్ కొనసాగుతోంది. ఎవరికి వారు గెలుపు గుర్రంపై ధీమా వ్యక్తం చేస్తున్నా అంతర్గత చర్చల్లో మాత్రం ప్రత్యర్థుల ఎత్తులపై చర్చలు వేస్తున్నారు. వారి కంటే మనం బాగా ప్రచారం చేస్తున్నామా ఎక్కడెక్కడ ? ముందు ఉన్నాం ఏ ఏ అంశాల్లో వెనుకబడి ఉన్నాం అనేదానిపై రకరకాల సర్వేలు చేస్తున్నారు. ఇప్పటివరకు జరిగిన ప్రచారాన్ని భేరీజు వేసుకుంటున్నారు. ఈ క్రమంలోని బిఆర్ఎస్ - కాంగ్రెస్ వర్గాలు సర్వేలను ఆధారం చేసుకుని గెలుపు తమది అంటూ ప్రచారం చేసుకోవడం ఒక అంశం అయితే .. ఈ ఉప ఎన్నికల్లో గెలుపు ఆధారంగా ఆయా పార్టీలు తమ నాయకులకు పదవులు ఇచ్చే అంశాన్ని కూడా పరిశీలిస్తూ ఉండటం విశేషం. కాంగ్రెస్ పార్టీ నుంచి మంత్రి పదవులు ఆశించిన వారు .. నామినేటెడ్ పదవులు ఆశించిన వారు జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలలో ఆ పార్టీని గెలిపించేందుకు గట్టిగా కష్టపడుతున్నారు. ఇక బిఆర్ఎస్ లోను ఇదే తరహా ప్రచారం జరుగుతోంది. పార్టీ పదవుల కోసం ఆశలు పెట్టుకున్న వారు ... వచ్చే ఎన్నికల్లో టికెట్లు ఆశిస్తున్న వారు కేసీఆర్ దగ్గర మంచి మార్కుల కోసం .. కేటీఆర్ దగ్గర మంచి మార్కుల కోసం గట్టిగా కష్టపడుతున్నారు. ఉప ఎన్నికల్లో తమ సత్తా చాటాలని ప్రయత్నాలు చేస్తున్నారు. మరి వీరిలో ఎవరి ఆశలు నెరవేరుతాయో చూడాలి.

## ఢిల్లీతోపాటు ముంబైలో సాంకేతిక సమస్య

### పలు విమానాల రాకపోకల్లో తీవ్ర అంతరాయం

### ప్రయాణజకులను అప్రమత్తం చేసిన విమానయానశాఖ



ముంబై,నవంబరు7 : సాంకేతిక సమస్య కారణంగా ఢిల్లీలో వందలాది విమానాల రాకపోకలపై ప్రభావం పడింది.ఇప్పుడు ముంబయిలోనూ అదే పరిస్థితి ఎదురైంది. ఈ మేరకు ఛత్రపతి శివాజీ మహారాజ్ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ అడ్వైజరీ జారీ చేసింది. ఢిల్లీలో ఆటోమేటిక్ మెసేజ్ స్విచింగ్ సిస్టమ్‌లో సాంకేతిక సమస్య కారణంగా విమాన కార్యకలాపాలకు అంతరాయం ఏర్పడిందని వెల్లడించింది. విమానాలు ఆలస్యంగా నడిచే అవకాశం ఉందని ప్రయాణికులను అప్రమత్తం చేసింది. అప్‌డేట్ల కోసం సంబంధిత ఎయిర్‌లైన్స్‌ను సంప్రదించాలని సూచించింది. ఈ అసౌకర్యానికి చింతిస్తున్నామని తన ప్రకటనలో పేర్కొంది. ఆటోమేటిక్ మెసేజ్ స్విచింగ్ సిస్టమ్‌లో సాంకేతిక సమస్య వల్లే అంతరాయం ఏర్పడిందని ఎయిర్‌పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా ఇప్పటికే వెల్లడించింది. దీన్ని పరిష్కరించేందుకు సాంకేతిక బృందాలు ప్రయత్నిస్తున్నట్లు తెలిపింది. ఢిల్లీ ఎయిర్‌పోర్ట్ కూడా ఇదే విషయాన్ని వెల్లడిస్తూ సామాజిక మాధ్యమంలో పోస్టు చేసింది. ఈ నేపథ్యంలో ఎయిర్‌పోర్టు టెర్మినళ్ల లోపల, బోర్డింగ్ గేట్ల వద్ద భారీ సంఖ్యలో ప్రయాణికులు క్యూలో వేచిచూడాల్సి వస్తోంది. ఈ సమస్యకు సైబర్ దాడి ఏమైనా కారణమా? అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ సాంకేతిక సమస్య కారణంగా ముంబయితో పాటు జైపూర్, లఖ్‌నవూ, వారణాసి, ఇతర అంతర్జాతీయ విమానాశ్రయాల్లో కార్యకలాపాలకు అంతరాయం ఏర్పడుతోంది. ఢిల్లీ నుంచి ఈ ఎయిర్‌పోర్టులకు వచ్చే విమానాలు ఆలస్యంగా నడుస్తున్నాయి.

## ప్రైవేట్ కాలీజీల సమాఖ్యకు చుక్కెదురు

### అధ్యాపక సభకు అనుమతి ఇవ్వలేమన్న హైకోర్టు

హైదరాబాద్,నవంబరు7 : ఉన్నత విద్యా సంస్థల సమాఖ్యకు తెలంగాణ హైకోర్టులో చుక్కెదురైంది. హైదరాబాద్‌లో శనివారం నిర్వహించే అధ్యాపక సభకు అనుమతి నిరాకరించింది న్యాయస్థానం. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ఉన్నందున సెక్యూరిటీ ఇవ్వలేమని ప్రభుత్వం స్పష్టం చేసింది. ఈ క్రమంలో అధ్యాపక సభ అనుమతి కోసం హైకోర్టులో లంచ్ మోషన్ పిటిషన్ వేశారు. ఈ పిటీషన్‌పై జస్టిస్ శ్రవణ్ కుమార్ విచారణ జరిపారు. అధ్యాపక సభకు ఎల్బీ స్టేడియం లేదా మరోచోట అయినా ఫర్లేదని అనుమతి ఇవ్వాలని సమాఖ్య లాయర్ కోరారు. అయితే, కాలేజీల బంద్‌ని రాష్ట్ర సర్కార్ ఎందుకు పట్టించుకోవడం లేదని ప్రశ్నించింది హైకోర్టు. ఈ సభకు అనుమతి ఇవ్వడానికి ఉన్న అభ్యంతరం ఏంటని న్యాయస్థానం ప్రశ్నించింది. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ప్రక్రియ ముగిసే వరకు హైదరాబాద్ సిటీలో భారీ సభకు అనుమతి ఇవ్వలేమని ప్రభుత్వ న్యాయవాది హైకోర్టుకు తెలిపారు. ఈ నేపథ్యంలో అధ్యాపక సభకు వారం రోజుల తర్వాత అనుమతిపై నిర్ణయం తీసుకోవాలని తెలంగాణ ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది.

# పాఠశాలలను రెగ్యులర్‌గా తనిఖీ చేయాలి

◆ నవంబర్ 10 వరకు శిథిలావస్థలో ఉన్న భవనాల వివరాలు అందించాలి ◆ ప్రతిరోజు గంట నుంచి రెండు గంటల సమయం విద్యార్థులకు రీడింగ్ స్కిల్స్ పెంపు పై దృష్టి ◆ పాఠశాలలో ఇంటర్నెట్ సౌకర్యం ఉండేలా చూడాలి ◆ 5% పాఠశాలల్లో మధ్యాహ్న భోజనానికి ఫుడ్ ఇన్స్ పెక్టర్ లచే ఆకస్మిక తనిఖీ ◆ విద్యా శాఖ పై సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** ప్రతి మండలంలోని మండల విద్యాశాఖ అధికారి తన పరిధిలోని పాఠశాలలను రెగ్యులర్ గా తనిఖీ చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె. అరుణ శ్రీలి తో కలిసి విద్యా శాఖ పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ విద్యాశాఖ సంబంధించి జిల్లాలో చేపట్టిన వివిధ కార్యక్రమాల పురోగతి వివరాలను ఆన్ లైన్ లో నమోదు చేయకపోవడం వల్ల పెద్దపల్లి జిల్లా వెనుకబడి ఉందని కలెక్టర్ తెలిపారు. మండల విద్యాశాఖ అధికారులు రెగ్యులర్ గా పాఠశాలలను ఫీల్డ్ విజిట్ చేస్తూ సదరు వివరాలు ఆన్ లైన్ లో నమోదు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. పెద్దపల్లి, ధర్మారం, పాలకుర్తి మండలాల ఎం.ఈ.ఓ లు మినహాయించి ఎవరు వారి మండల పరిధిలో 100% పాఠశాల తనిఖీలు చేపట్టలేదని కలెక్టర్ తెలిపారు. ఎం.ఈ.ఓ, కాంప్లెక్స్ హెడ్ మాస్టర్ వారి పరిధిలో ఉన్న పాఠశాలలను రెగ్యులర్ తనిఖీ చేస్తూ మెరుగైన విద్యాబోధన అందాల చూడాలని అన్నారు. పాఠశాలల తనీఖీ ఉన్నతాధికారులు వీక్లీ ప్లాన్ సిద్ధం చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. తరగతి గదిలో ప్రతి రోజు గంట నుంచి రెండు గంటల వరకు పిల్లల రీడింగ్ స్కిల్స్, గ్రహణ శక్తి పెంచే విధంగా కార్యాచరణ చేపట్టాలని అన్నారు. ప్రభుత్వ విద్యా సంస్థల పరిధిలో శిథిలావస్థలో ఉన్న నిర్మాణాల వివరాలు నవంబర్ 10 వరకు అందించాలని , ప్రభుత్వ పాఠశాలలో పాత సామాగ్రి, బీరువాలు, కుర్చీలు ,ఫ్యాన్లు విరిగిపోయిన బెంచీలు, స్క్రాప్ పూర్తి స్థాయిలో తొలగించాలని కలెక్టర్ ఆదేశించారు. అన్ని పాఠశాలల సమీపంలో పిచ్చి మొక్కలు, కంప చెట్లు ఎక్కడైనా ఉంటే వెంటనే పంచాయతీ కార్యదర్శి తో సమన్వయం చేసుకుంటూ తొలగించాలని అన్నారు. పాఠశాలల్లో మరుగుదొడ్లు పరిశుభ్రంగా ఉంచాలని, విద్యుత్, ఇంటెర్నెట్ కనెక్షన్ అందించేందుకు చర్యలు చేపట్టామని దీనికి పాఠశాల సిబ్బంది సహకారం అందించాలని అన్నారు. యూ.ఐ.డి.సి లో ప్రభుత్వ పాఠశాలలకు సంబంధించి సంపూర్ణ సమాచారం ఎప్పటికప్పుడు అప్ డేట్ చేయాలని అన్నారు. ప్రతి ప్రభుత్వ పాఠశాలకు గ్యాస్ కనెక్షన్ అందించేందుకు చర్యలు చేపట్టామని కలెక్టర్ తెలిపారు. మధ్యాహ్నం భోజనం సంబంధించి వంట చేసేవారికి ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలని అన్నారు. పిల్లలకు మధ్యాహ్న భోజనం అందించడంలో నాణ్యత పాటించాలని, 5 శాతం ప్రభుత్వ పాఠశాలలో ఫుడ్ ఇన్స్ పెక్టర్ ల ద్వారా ఆకస్మికంగా తనకి నిర్వహించి నాణ్యతను చెక్ చేయడం జరుగుతుందని అన్నారు. జిల్లాలో ఉన్న ఆదర్శ పాఠశాలలు, కస్తూర్బా గాంధీ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంచాలని, ప్రతి నెల 10వ





తారీఖు అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ సమక్షంలో సమావేశాలు నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. ఎఫ్.ఆర్.ఎస్ అటెండెన్స్ పక్కాగా నమోదు చేయాలని, ఉపాధ్యాయుల 95%, స్టూడెంట్ 85% హాజరు తప్పకుండా ఉండాలని అన్నారు. ఉపాధ్యాయుల సెలవులు ఆన్ లైన్ లో నమోదు అయ్యేలా హెడ్ మాస్టర్ చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో జడ్పీ సీఈఓ నరేందర్, జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి, మండల విద్యాధికారులు, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అమరవీరుల ఆశయ సాధనకై పోరాడుదాం

◆ మోడీ నియంతృత్వ పాలనకు వ్యతిరేకంగా ఉద్యమిద్దాం జూపాక శ్రీనివాస్ ◆ సీపీఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజా పంథా పార్టీ జిల్లా కార్యదర్శి ◆ జిల్లా సహాయ కార్యదర్శి గుజ్జుల సత్యనారాయణ

**కోల్ సిటీ (ది క్రైమ్ న్యూస్):** స్థానిక ఎన్ టి పి సి పార్టీ కార్యాలయంలో భారత విప్లవ ఉద్యమంలో అమరులైన వీరులకు జోహార్లు అర్పిస్తూ సంస్మరణ సభ గుమ్మడి వెంకన్న అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. సభ ప్రారంభానికి ముందు అమరులను స్మరిస్తూ 2నిమిషాలు మౌనం పాటించడం జరిగింది ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజా పంథా పార్టీ జిల్లా కార్యదర్శి జూపాక శ్రీనివాస్. సహాయ కార్యదర్శి గుజ్జుల సత్యనారాయణలి లు మాట్లాడుతూ 100 సంవత్సరాల కమ్యూనిస్టు పార్టీ ఉద్యమంలో ప్రత్యేకించి 58 ఏళ్ల భారత కమ్యూనిస్టు విప్లవోద్యమంలో ప్రజల కోసం ఈ దేశ మార్పు కోసం ప్రజాతంత్ర సోషలిస్టు విప్లవం కోసం పోరాడి ఎంతోమంది తమ అమూల్యమైన ప్రాణాలను అర్పించారు అన్నారు. నవంబరు ఒకటి నుండి ఏడు వరకు రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా అమరవీరుల ఆశయ సాధన కోసం సభలు సమావేశం నిర్వహించడం జరుగుతుందన్నారు. బిజెపి ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత కులతత్వ మతతత్వ రాజకీయాలను రెచ్చగొడుతూ పేద ప్రజల పైన దళితుల పైన మైనార్టీల పైన దాడులు చేస్తుంది వారి హక్కుల కోసం పోరాడుతున్న విప్లవ పార్టీ నాయకులను ఎన్కౌంటర్ పేరుతోని చంపుతున్నారు. ఆపరేషన్ కగార్ పేరుతోటి అడవిలో ఉన్న సంపదను కార్పొరేట్ శక్తులకు అప్పగించే విధంగా అడివి అక్కలు చట్టాన్ని ఉల్లంఘిస్తూ ఆదివాసుల గిరిజనుల పైన తీవ్రమైన నిర్బంధాన్ని పెట్టింది బూటకపు ఎన్కౌంటర్ చేస్తూ వందల మందిని చంపుతున్నారు. పోడు భూములు చేసుకున్న రైతులకు నేటికీ పట్టాలిచ్చే పరిస్థితి లేదు. అడవిని కాపాడుతున్న ఆదివాసులపై కుట్ర కేసుల పెడుతూ అడవి సంపదను కూడా దోచుకుంటున్నారు. అకాల వర్షాలతోటి



రైతులు తీవ్రంగా నష్టపోతుంటే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు నష్ట పరిహారం అందించడం లేదు బిజెపి మోడీ ప్రభుత్వం కుల మత దేవుడు పేరుతో ప్రజలు విభజిస్తూ పాలన చేస్తున్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను రేవంత్ రెడ్డి ప్రభుత్వం అమలు చేయకుండా స్థానిక సంస్థల ఎన్నికలు పెట్టకుండా కాలయాపన చేస్తున్నారు వీరికి బుద్ధి చెప్పే విధంగా హామీలు అమలు కోసం పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహించాలని పిలుపునిచారు అమరుల ఆశయాల వెలుగులు ప్రతి ఒక్కరు ప్రయాణించాలి అని అదే నిజమైన నివాళి అవుతుంది అన్నారు. ఇంకా ఈ అమరవీరుల సంస్మరణ సభలో పార్టీ నాయకులు జిల్లా నాయకులు గుమ్మడి వెంకన్న గొల్లపల్లి చంద్రయ్య మార్త రాములు ఈసంపల్లి రాజేందర్ గూడూరి వైకుంఠం కోడిపుంజుల లక్ష్మీ తూళ్ళ శంకర్ కలువల రాయమల్లు మల్లయ్య పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక ట్రాక్టర్ల పట్టివేత..... ఇద్దరి రిమాండ్



**ఇల్లంతకుంట, నవంబర్7 (ది క్రైమ్ న్యూస్):** రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలం వల్లంపట్లలో గురువారం రాత్రి రెండు ఇసుక ట్రాక్టర్లను పోలీసులు పట్టుకున్నారు. గ్రామంలోని ముసుకుపల్లి వాగు నుండి అక్రమంగా ఇసుకను తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను పట్టుకొని సీజ్ చేసి కొందిపప్పుల రాజు, కొందికప్పుల ప్రవీణ్ అనే ఇద్దరు నిందితులపై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించినట్లు ఎస్ఐ సిరిసిల్ల అశోక్ తెలిపారు.

## గవర్నర్ చే గోల్డ్ మెడల్ అందుకున్న కమాన్ పూర్ విద్యార్థిని

**రామగిరి, నవంబర్ 07(ది క్రైమ్ న్యూస్):-** కమాన్ పూర్ మండల కేంద్రానికి చెందిన సమ్రీన్ ఖాతూన్ రాష్ట్ర గవర్నర్ విష్ణు దేవ వర్మ చేతులమీదుగా శుక్రవారం గోల్డ్ మెడల్ అందుకున్నారు. కమాన్ పూర్ మండల కేంద్రానికి చెందిన వ్యాపారి రఫీక్ అహ్మద్ ఖాన్ కూతురు శాతవాహన యూనివర్సిటీలో ఉర్దూ మీడియం పట్టా సాధించారు. శాతవాహన పట్టభద్రుల స్నాతకోత్సవం సందర్భంగా కరీంనగర్లో జరిగిన కార్యక్రమంలో జిష్ణు దేవ్ వర్మ చేతులమీదుగా గోల్డ్ మెడల్ తో పాటు ప్రశంస పత్రాన్ని అందుకున్నారు. సమ్రీన్ ఉర్దూ మీడియం ఎంఏ లో 80 శాతం మార్కులతో ఉర్దూ మీడియం లో టాపర్గా నిలిచారు దీంతో ఆమెను గవర్నర్ చేతుల మీదుగా సన్మానించి గోల్డ్ మెడల్ తో పాటు ప్రశంస పత్రాన్ని అందజేశారు. ఆమె గోల్డ్ మెడల్ సాధించడం పట్ల ముస్లిం మైనార్టీ నాయకులు షౌకత్ ఖాన్, ఇమామ్, లల్లు, వసీం ఖాన్, మతిన్ ఖాన్, కే ఉపేందర్ తదితరులు హర్షం వ్యక్తం చేశారు.



## జాతీయ గేయం వందేమాతరం'కు 150 సంవత్సరాలు

- తహసీల్దార్ కార్యాలయం గీతాలాపన చేసిన ఉద్యోగులు



**ధర్మపురి, నవంబర్ 7, (ది క్రైమ్ న్యూస్):** భారత స్వాతంత్ర్య ఉద్యమానికి స్ఫూర్తినిచ్చి, నేటికీ జాతీయ గౌరవాన్ని మరియు ఐక్యతను పెంపొందిస్తున్న బంకింఛంద్ర చటర్జీ రచించిన అద్భుత గీతం 'వందేమాతరం'కు 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా, రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు శుక్రవారం తహసీల్దార్ కార్యాలయం, ధర్మపురి లో వందేమాతరం గీతాలాపన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తహసీల్దార్ ఏరుకొండ శ్రీనివాస్ హాజరై, అధికారులు మరియు సిబ్బందితో కలిసి సామూహికంగా వందేమాతరం గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ భారతదేశం భారీ సామాజిక, సాంస్కృతిక, రాజకీయ మార్పులకు లోనవుతున్న కాలంలో, జాతీయ గుర్తింపు భావన పెరుగుతున్న సందర్భంలో వందేమాతరం గీతం మాతృభూమిని బలం, శ్రేయస్సు, దైవత్వానికి ప్రతీకగా నిలిపిందని పేర్కొన్నారు. జాతీయ సమైక్యతను, ఆత్మగౌరవాన్ని పెంపొందించిందని కొద్ది కాలంలోనే ఇది దేశభక్తికి శాశ్వత చిహ్నంగా మారిందని, మన గర్వం, గౌరవం, ఉమ్మడి గుర్తింపును ప్రతిబింబిస్తూ మనందరినీ ఐక్యపరిచే ఈ జాతీయ గేయాన్ని గౌరవించడం ప్రతి భారతీయుడి కర్తవ్యం అని పేర్కొన్నారు. దేశభక్తి, కృతజ్ఞతలకు ప్రతీకగా ఈ కార్యక్రమాలలో దేశ ప్రజలందరూ పెద్ద సంఖ్యలో పాల్గొనాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప తహసీల్దార్ తిరుపతి, సీనియర్ అసిస్టెంట్ అనిల్, గిరాదవర్ భాస్కర్ రావు, సర్వేయర్ పరమేశ్వర్, అన్ని గ్రామాల జి.పి.ఓ మరియు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఐపీఎస్ పాఠశాలలో ఘనంగా వందేమాతరం గీతాలాపన....



**సుల్తానాబాద్, నవంబర్ 07(ది క్రైమ్ న్యూస్):** పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ పట్టణంలోని స్థానిక ఇండియన్ పబ్లిక్ పాఠశాలలో ఘనంగా వందేమాతరం గీతాన్ని ఆలపించారు. బంకించంద్ర ఛటర్జీ రచించిన జాతీయ గీతం 'వందేమాతరం' గీతం రాసి 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల ప్రకారం శుక్రవారం సుల్తానాబాద్ పట్టణంలోని స్థానిక ఇండియన్ పబ్లిక్ పాఠశాలలో ఉదయం 10 గంటలకు సామూహికంగా వందేమాతరం గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్ ప్రిన్సిపల్ కృష్ణప్రియ మాట్లాడుతూ వందేమాతర గేయం భారత స్వాతంత్ర్య ఉద్యమంలో కీలక పాత్ర పోషించిందని 1950 వ సంవత్సరంలో భారత రాజ్యాంగ సభ దీనిని భారత జాతీయ గీతంగా స్వీకరించిందని అన్నారు. ఈ గేయం భారతీయులలో దేశభక్తిని,ఐక్యతా భావాన్ని రగిలించి స్వాతంత్ర్య పోరాటంలో ప్రజలను ఏకతాటిపైకి తెచ్చిందన్నారు. ఉద్యమకారులకు ఇది ఒక ప్రధాన ప్రేరణగా నిలిచిందని, వారిలో విప్లవ స్ఫూర్తిని నింపి, అహింసాయుత పోరాటానికి సిద్ధం చేసిందన్నారు. జాతీయ గీతం చారిత్రక నేపథ్యం, ప్రాముఖ్యత గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయునిఉపాధ్యాయులు,విద్యార్థినివిద్యార్థులుతల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఎట్టకేలకు కోతుల పట్టివేత షురూ....

**సుల్తానాబాద్, నవంబర్ 07(ది క్రైమ్ న్యూస్):** పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ పట్టణంలో కోతులను పట్టేందుకు అధికారులు ఎట్టకేలకు చర్యలు చేపట్టారు. తిరుపతి నుంచి అయిదుగురు వ్యక్తులను తీసుకువచ్చి గురువారం నుంచి కోతులను పట్టే పనిలో నిమగ్నం అయ్యారు. కొన్ని రోజులుగా సుల్తానాబాద్లో కోతుల బెడద తీవ్రమై ప్రజలపై నిత్యం దాడులు జరుగుతున్నాయి. ఈ క్రమంలో ప్రజల నుంచి పుర అధికారులకు ఫిర్యాదులు వెళ్లాయి. ఈ విషయం కలెక్టర్ శ్రీ హర్ష దృష్టికి వెళ్లగా ఆయన ఆదేశాలతో పుర అధికారులు కోతులను పట్టే వారిని తీసుకొచ్చారు. వీటిని పట్టేందుకు పుర సాధా రణ నిధుల నుంచి బడ్జెట్ సైతం కేటాయించారు. ఒక్కో కోతి పట్టేందుకు రూ.480 చొప్పున డబ్బులు చెల్లించనున్నారు. పురపాలక పరిధిలోని 15 వార్డుల్లో సుమారు 100 కోతుల గుంపుల వరకు ఉన్నాయి. వీటిని బోను సహా కోతులకు ఆహారం వేస్తున్న దృశ్యం యంతో బంధించి దూర ప్రాంతాలకు తీసుకెళ్తారు. సుల్తానాబాద్ లో వానరాలను పూర్తి స్థాయిలో పట్టుకుంటామని కమిషనర్ రమేశ్ తెలిపారు. కోతులు విపరీతంగా ఉన్న ప్రాంతాల ప్రజలు పుర పాలక కార్యాలయంలో ఫిర్యాదు చేయాలని కమిషనర్ సూచించారు.



## వందేమాతరం గేయానికి 150 ఏళ్లు పూర్తి

- సెల్యూట్ చేసిన జాతీయ వాదులు



**ధర్మపురి, నవంబర్ 7, (ది క్రైమ్ న్యూస్):** వందేమాతర గేయానికి 150 ఏళ్ల పూర్తయిన సందర్భంగా ధర్మపురి పట్టణంలో స్థానిక నంది విగ్రహం వద్ద శుక్రవారం ధర్మపురి జాతీయ వాది సంఘం ఆధ్వర్యంలో పార్టీలకు అతీతంగా సామూహిక వందేమాతరం గేయాపాలపన చేస్తూ మన జాతీయ జెండాకు సెల్యూట్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ధర్మపురి పట్టణ ప్రజలతో పాటు, హిందూ సంఘాలు, మరియు వివిధ పార్టీ కార్యకర్తలు నాయకులు అందరూ పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే గ్రామాల అభివృద్ధి



**రామగిరి, నవంబర్ 07(ది క్రైమ్ న్యూస్):-** మంథని మండలం పుట్ట పాక గ్రామంలోని ఎస్ సి కాలనీలో తెలంగాణ ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, టిపిసిసి ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ళ శ్రీను బాబు, ఆదేశాల మేరకు ఏఎంసి చైర్మన్ కుడుదుల వెంకన్న, సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అయిలి ప్రసాద్, ఎస్సి సెల్ డివిజన్ అధ్యక్షుడు మంథని సత్యనారాయణ, మండల అధ్యక్షుడు మంథని రాకేశ్, కాంగ్రెస్ నాయకులు రూ.ఐదు లక్షలతో చేపట్టిన సి సి రోడ్డు, డ్రైనేజి నిర్మాణ పనులకు శుక్రవారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ.. మండలానికి ఎస్సి సబ్ ప్లాన్ నిధులు రూ.రెండు కోట్లు మంజూరయ్యాయని తెలిపారు. ఇట్టి నిధులతో గ్రామాల్లో సిసి రోడ్లు, డ్రైనేజి లాంటి మౌలిక సదుపాయాలను కల్పిస్తున్నామని, తెలిపారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలకు కట్టుబడి గ్రామాల అభివృద్ధికి శ్రీకారం చుట్టామని ,రాబోయే రోజుల్లో మంత్రి శ్రీధర్ బాబు సహకారం తో మండలాన్ని మరింత అభివృద్ధి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమం లో సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆయిల్ ప్రసాద్ తో పాటు...సింగిల్ విండో డైరెక్టర్ పెద్దిరాజు ప్రభాకర్, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు చాట్లపల్లి సంతోష్, మాజీ సర్పంచులు అయిలి శ్రీనివాస్, కల్వల రాజేశం, నాయకులు సవాయి గణేష్, చాట్లపల్లి మధు, కన్నూరి రాజబాపు, ఎండి హుస్సేన్ భీ, శీలం ప్రభాకర్, కన్నూరి సుదర్శన్, కన్నూరి పోచయ్య, కన్నూరి రాజయ్య, కన్నూరి తిరుపతి, ఇల్లుటం వెంకటేష్, రోడ్డ నరేష్, మంథని శ్రీకాంత్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే ప్రతి రైతుకు న్యాయం

**◆ కమాన్ పూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వైనాల రాజు ◆ సింగల్ విండో చైర్మన్ ఇనగంటి భాస్కరరావు**

**రామగిరి, నవంబర్ 07(ది క్రైమ్ న్యూస్):-** కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే ప్రతి రైతుకు న్యాయం జరుగుతోంది అని కమాన్ పూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వైనాల రాజు, సింగల్ విండో చైర్మన్ ఇనగంటి భాస్కరరావు అన్నారు. శుక్రవారం మండలంలోని- జూలపల్లి, నాగారం, రొంపికుంట, గొల్లపల్లి, గుండారం గ్రామాల్లో వ్యవసాయ సహకార పరపతి సంఘం ఆధ్వర్యంలో వరి కొనుగోలు కేంద్రాలను వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. మంథని నియోజకవర్గం లోని రైతాంగానికి మంత్రి శ్రీధర్ బాబు సహకారంతో రైతులకు సహకారాలు అందించడం జరిగిందని అన్నారు. రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంటను దళారులకు విక్రయించి నష్టపోవద్దని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి దాన్యం కొనుగోలు కేంద్రాల్లో దాన్యం విక్రయించి మద్దతు ధర పొందాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వం అని రైతులకు ఎన్నో పథకాలు ప్రవేశపెట్టడం జరిగిందని సన్న వడ్లకు గాను ప్రభుత్వం క్వింటాలుకు 500 బోనస్ ఇవ్వడం జరుగుతుందని అన్నారు. గత సర్కార్ క్వింటాలుకు ఐదు కిలోలు రైతుల నుండి ధాన్యాన్ని కోత వేసేదని ప్రస్తుత ప్రభుత్వం అటువంటిది ఏమీ చేయడం లేదా అని అన్నారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ వైస్ చైర్మన్ చిందం తిరుపతి, గుండారం మాజీ సర్పంచ్ ఆకుల ఓదెలు, డైరెక్టర్ల ఆడవాళ్ళ చంద్రయ్య, కార్యదర్శి తిమ్మరాజు సంతోష్ కుమార్ మాజీ సిబ్బంది రేగుల కుమార్ ,రవీందర్ ,సాబీర్ తదితరులు పాల్గొన్నారు. గుండారం లోనే వ్యవసాయ మార్కెట్ ఏర్పాటు చేస్తాం. కమాన్ పూర్ మండలంలోని



గుండారం గ్రామపంచాయతీ పరిధి రాజేంద్రనగర్ లో నీ సర్వే నంబర్ 216 లో వ్యవసాయ మార్కెట్ ను రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు సహకారంతో ఏర్పాటు చేయడం జరుగుతుందని కమాన్ పూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వైనల రాజు తెలిపారు. ఈ విషయంపై జిల్లా కలెక్టర్కు వినతిపత్రం సమర్పించడం జరిగిందని ఇక్కడ వ్యవసాయ మార్కెట్ కమిటీ ఏర్పడితే గుండారం వాసులకు జీవనోపాధి కలుగుతుందని వైనాల రాజు పేర్కొన్నారు. కమాన్ పూర్ వ్యవసాయ మార్కెట్ లో ఐదు కోట్ల నిధులు ఉన్నాయని ఆదేశాలు రాగానే ఇక్కడ పనులు ప్రారంభించడం జరుగుతుందని తెలిపారు.

# ఆస్పత్రులు ప్రభుత్వ నియమావళిని పాటించాలి

**◆ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి రవి రాథోడ్**

**తొర్రూరు, (ది క్రైమ్ న్యూస్):** ఆస్పత్రులు ప్రభుత్వ నియమావళిని పాటించాలని ఎప్పటికప్పు డునిర్దిష్ట సమాచారాన్ని అందించకపోతే చర్యలు తప్పవు అని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ రవి రాథోడ్ వెల్లడించారు. శుక్రవారం తన సిబ్బందితో తొర్రూరు పట్టణంలోని అమ్మ హాస్పిటల్, తొర్రూరు ఇమేజ్ సెంటర్, సాయి అమృత, వేంకటేశ్వర నర్సింగ్ హోమ్, నోద హాస్పిటల్స్ లను నోద హాస్పిటల్ లను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డిఎంహెచ్ఓ రవి రాథోడ్ మాట్లాడుతూ మాట్లాడుతూ హాస్పిటల్ మేనేజ్మెంట్ వారు అత్యావసర సేవలకి సంబంధించిన ఫోన్ నంబర్స్ ని, వారు అంధించే సేవలకు తీసుకునే రుసుములకు సంబంధించిన దరల పట్టికను, ఆసుపత్రులలో పనిచేసే డాక్టర్ ల వివరాలు ఆసుపత్రి రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్, పిసిపిఎన్‌డిటి సర్టిఫికేట్ లను కూడా అందరికీ కనిపించే విదంగా ప్రదర్శించాలని, అలాగే ఫైర్ కు సంబంధించిన పరికరాలను అమర్చుకోవాలని తెలిపారు. పనిచేసే సిబ్బందుల వివరాలను, అర్హత సర్టిఫికెట్ లను ఆసుపత్రులలో ఉంచుకోవాలన్నారు. ఒకవేళ సిబ్బంది, డాక్టర్ లను కానీ మార్చినట్లఐతే, జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ కార్యాలయంలో వివరాలను తెలపాలన్నారు. బయోమెడికల్ వేస్ట్ మేనేజ్మెంట్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఇచ్చిన సర్టిఫికెట్స్ ను రెన్యూవల్ చేయించు కోవాలని ఆయన పేరుకొన్నారు. విదేశాలలో ఎంబిబిఎస్ చదువుకొని వచ్చిన వారు భారత ప్రభుత్వం నిర్వహించే అర్హత పరీక్ష ఉత్తీర్ణత చెందాలని, అంతేకాకుండా వారి డిగ్రీలు



ఎంబిబిఎస్ కు మాత్రమే సమానమని ఎం.డి అని రాసుకోకూడదని ఒకవేళ ఎవరైనా అలా రాసి ప్రజలను తప్పుధోవ పట్టిస్తే వారిపైన క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ చట్టం ప్రకారం చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. స్కానింగ్ సెంటర్ల నిర్వాహకులు ప్రతి నెల 5వ తేదీ లోపు ఫామ్ ఎఫ్ లను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో సమర్పించాలని, సరియైన విధంగా పూర్తిచేయాలని అదేవిధంగా వాటిని ప్రతిరోజూ పి .సి .పి .ఎన్ .డి .పి వెబ్సైట్లో ఆన్లైన్ చేయాల్సి ఉంటుందని ఆయన పేర్కొన్నారు. ఎవరైనా నిబంధనలను అతిక్రమించిన వారిపై పిసిపి ఎన్డిటి చట్టం ప్రకారం చర్యలు తీసుకోబ డతాయని పేర్కొన్నారు. ఈ తనిఖీలలో జిల్లా డిప్యూటీ మాస్ మీడియా అధికారి కొప్పు ప్రసాద్, హెచ్ ఈ ఓ కె.ఎల్. ఎన్ స్వామి తదితరులు పాల్గొన్నారు.

# ఆలయ ఫౌండేషన్ ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన

**◆ 215 మందికి పరీక్షలు 46 మందికి ఆపరేషన్లు ◆ మందులు కళ్లద్దాల పంపిణీ, నరహరి ఐఏఎస్‌కు కృతజ్ఞతలు తెలిపిన పేషెంట్లు**





**బ్యూరో,(ది క్రైమ్ న్యూస్):** పెద్దపల్లి జిల్లా కాల్వ శ్రీరాంపూర్ మండలం జొన్నల మల్యాల గ్రామంలో ఈరోజు మధ్యప్రదేశ్ రాష్ట్ర ప్రిన్సిపల్ సెక్రటరీ పరికిపండ్ల నరహరి ఐఏఎస్ ఆదేశానుసారం ఆలయ ఫౌండేషన్ కాల్వ శ్రీరాంపూర్, ఓదెల మండలాల ఇన్చార్జులు కల్లేపల్లి సాగర్, ఉప్పుల శ్రీనివాస్ ల ఆధ్వర్యంలో పరికి పండ్ల సత్యనారాయణ సంస్మరణ శంకరా విజన్ హాస్పిటల్ బసంత్ నగర్ ఇంచార్జ్ పరికిపండ్ల రాము నిర్వహించిన ఉచిత మెగా కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ఓదెల, శ్రీరాంపూర్ మండలాల సరిహద్దు గ్రామం కావడంతో సుమారు 10 గ్రామాల నుండి కంటి వ్యాధితో బాధపడుతున్న పేషెంట్లు వైద్య శిబిరానికి రాగా వారందరికీ పరీక్షలు నిర్వహించడం జరిగింది. 215 మందికి పైగా క్యాంపును వినియోగించుకోగా సుమారు 46 మంది పేషెంట్లకు ఆపరేషన్ అవసరమైనదిగా గుర్తించినట్టు నేత్ర వైద్య నిపుణురాలు డాక్టర్ సంధ్యారాణి ది క్రైమ్ న్యూస్ కు తెలియజేశారు. పదవ తారీఖున అంటే సోమవారం రోజున ఆపరేషన్ అవసరమైన పేషెంట్లు అందరిని మల్యాల గ్రామం నుండి ప్రత్యేక బస్సులో హైదరాబాదులోని శంకర విజన్ సెంటర్ కు తీసుకెళుతున్నట్టు ఇంచార్జ్ పరికిపండ్ల రాము తెలియజేశారు. ఈ సందర్భంగా కల్లేపల్లి సాగర్ మాట్లాడుతూ విద్యా, వైద్యం, ఉపాధి రంగాల్లో పేద ప్రజలకు సేవలు అందిస్తున్న నరహరి ఐఏఎస్ అడుగుజాడల్లో నడుస్తూ రానున్న రోజుల్లో మరిన్ని సేవా కార్యక్రమాలు చేయడానికి తాము సిద్ధంగా ఉన్నామని, ఓర్పుతో పేషెంట్లు అందరికీ అధునాతన జపాన్ టెక్నాలజీ యంత్రాలు ద్వారా వైద్య పరీక్షలు నిర్వహించిన హాస్పిటల్ సిబ్బంది బండారి లావణ్య, ఏఎన్ఎం సుజాత, దుంపేటి అనిల్, బండారి ఈశ్వర్ లకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఫౌండేషన్ డిప్యూటీ సీఈవో మిట్టపల్లి రాజేంద్ర కుమార్, కొంకటి లచ్చన్న, పుప్పాల దేవేందర్, మంతిని రాంబాబు, చరణ్, ఈర్ల నేతాజీ, బెజ్జాల లోకేష్, సిరికొండ నిశాంత్, తెగుట్ల విష్ణువర్ధన్, జిలకర రాజేష్, పెంద్రు రాజు, పొన్నం అంజయ్య, రాజేష్, మామిడి శ్రీను, మధుకర్, రమేష్, గోగు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# పోచమ్మని కొట్టినోడు కొసెల్లడు మట్టి కొట్టుకుపోతారు

**- హిందూ మనోభావాలు దెబ్బతీసినోళ్లు భస్మం అయితారు**
**- రామగుండంలో ఔరంగజేబు పాలన సాగుతోంది**
**- ఎమ్మెల్యే నైతిక బాధ్యత వహించి రాజీనామా చేయాలి**
**- రామగుండం బిజెపి నేత కందుల సంధ్యారాణి**



**గోదావరిఖని ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** పోచమ్మని కొట్టినోడు కొసెల్లడు అని గ్రామదేవతలు అయిన మైసమ్మ, వేలుపమ్మ, పోచమ్మ గుళ్లు కూల్చివేసిన నేపథ్యంలో తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తూ సంఘటనకు సంబంధించిన కారకులను తీవ్ర స్థాయిలో శపించారు రామగుండం బిజెపి మహిళా నేత కందుల సంధ్యారాణి. ఈ మేరకు శుక్రవారం కూల్చిన ఆలయాలను వారు సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామదేవతల గుళ్లను కూల్చిన మూరు?లంతా మట్టి కొట్టుకుపోతారు అని అన్నారు. హిందూ మనోభావాలు దెబ్బతీసినోళ్లు భస్మం అయితారు అని తెలిపారు. రామగుండంలో ఔరంగజేబు పాలన సాగుతుందని తీవ్ర ఆరోపణలు చేశారు. సంఘటనకు ఎమ్మెల్యే నైతిక బాధ్యత వహించి రాజీనామా చేయాలి అని డిమాండ్ చేశారు. ఏది ఏమైనా గ్రామదేవతల గుళ్లను కూల్చడం పిచ్చి తుగ్లక్ పని అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు గుండబోయిన భూమయ్య,జక్కన బాలు,బూడిద హర్ష,బండారి శ్యాం కుమార్,శిలారపు కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఢిల్లీతోపాటు ముంబైలో సాంకేతిక సమస్య

**పలు విమానాల రాకపోకల్లో తీవ్ర అంతరాయం**

**ప్రయాణజకులను అప్రమత్తం చేసిన విమానయానశాఖ**

**ముంబై, నవంబరు7:** సాంకేతిక సమస్య కారణంగా దిల్లీలో వందలాది విమానాల రాకపోకలపై ప్రభావం పడింది.ఇప్పుడు ముంబయిలోనూ అదే పరిస్థితి ఎదురైంది. ఈ మేరకు ఛత్రపతి శివాజీ మహారాజ్ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ అడ్వైజరీ జారీ చేసింది. దిల్లీలో ఆటోమేటిక్ మెసేజ్ స్విచింగ్ సిస్టమ్‌లో సాంకేతిక సమస్య కారణంగా విమాన కార్యకలాపాలకు అంతరాయం ఏర్పడిందని వెల్లడించింది. విమానాలు ఆలస్యంగా నడిచే అవకాశం ఉందని ప్రయాణికులను అప్రమత్తం చేసింది. అప్‌డేట్ల కోసం సంబంధిత ఎయిర్‌లైన్స్‌ను సంప్రదించాలని సూచించింది. ఈ అసౌకర్యానికి చింతిస్తున్నామని తన ప్రకటనలో పేర్కొంది. ఆటోమేటిక్ మెసేజ్ స్విచింగ్ సిస్టమ్ లో సాంకేతిక సమస్య వల్లే అంతరాయం ఏర్పడిందని ఎయిర్‌పోర్టు అథారిటీ ఆఫ్ ఇండియా ఇప్పటికే వెల్లడించింది. దీన్ని పరిష్కరించేందుకు సాంకేతిక బృందాలు ప్రయత్నిస్తున్నట్లు తెలిపింది. దిల్లీ ఎయిర్‌పోర్టు కూడా ఇదే విషయాన్ని వెల్లడిస్తూ సామాజిక మాధ్యమంలో పోస్టు చేసింది. ఈ నేపథ్యంలో ఎయిర్‌పోర్టు టెర్మినళ్ల లోపల, బోర్డింగ్ గేట్ల వద్ద భారీ సంఖ్యలో ప్రయాణికులు క్యూలో వేచిచూడాల్సి వస్తోంది. ఈ సమస్యకు సైబర్ దాడి ఏమైనా కారణమా? అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ సాంకేతిక సమస్య కారణంగా ముంబయితో పాటు జైపుర్, లఖ్‌నవూ, వారణాసి, ఇతర అంతర్జాతీయ విమానాశ్రయాల్లో కార్యకలాపాలకు అంతరాయం ఏర్పడుతోంది. దిల్లీ నుంచి ఈ ఎయిర్‌పోర్టులకు వచ్చే విమానాలు ఆలస్యంగా నడుస్తున్నాయి.

# వీరు ఆదర్శ ఆటగాళ్లు ఎలా అవుతారు?

**హైదరాబాద్, నవంబరు7:** ప్రజాభిమానాన్ని వ్యాపారంగా మలచుకోవడం దారుణమని క్రికెటర్లు సురేశ్ రైనా, శిఖర్‌ధావన్‌పై హైదరాబాద్ పోలీసు కమిషనర్ సజ్జనార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. బెట్టింగ్ యాప్‌లకు బ్రాండ్ అంబాసిడర్లుగా ఉంటూ వీరు ఎలాంటి సందేశం ఇవ్వాలనుకున్నారని మండిపడ్డారు. ప్రేక్షకుల అభిమానాన్ని సొమ్ము చేసుకునే వీళ్లు ఆదర్శ ఆటగాళ్లు ఎలా అవుతారని ప్రశ్నించారు. బెట్టింగ్ మహమ్మారికి ఎందరో యువకులు బలవుతున్నారు. వారి జీవితాలను నాశనం చేసుకుంటున్నారు. వేల మంది ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. సమాజాన్ని ఛిద్రం చేస్తోన్న బెట్టింగ్ భూతాన్ని ప్రచారం చేసిన వీరు వీటన్నింటికీ బాధ్యులు కారా అని అన్నారు. సమాజ మేలు కోసం, యువత ఉన్నత స్థానాలకు చేరుకోవడానికి నాలుగు మంచి మాటలు చెప్పండి. అంతే కానీ మిమ్మల్ని అభిమానించే వాళ్లను తప్పుదోవ పట్టించి.. వారి ప్రాణాలను తీయకండి అని ఎక్స్‌లో సజ్జనార్ పోస్టు పెట్టారు.

# బాలికల పాఠశాలకు టీవీ బహుమానం

**- గురుదక్షిణగా... అమెరికా నుండి శిష్యుడి కానుక**



**బ్యూరో,(ది క్రైమ్ న్యూస్):** పెద్దపల్లి జిల్లా ఓదెల మండలం పొత్కాపల్లిలో గల ఎంపీపీఎస్ బాలికల పాఠశాల ప్రధానోపాధ్యాయుడు యేబూషి సతీష్ కుమార్ కు అమెరికాలో ఉంటున్న ప్రియ శిష్యుడు టీవీని బహుమతిగా పంపడం జరిగింది. మండల విద్యాధికారి రమేష్ చేతుల మీదుగా ఈరోజు పాఠశాలకు అందజేశారు. గురు శిష్యుల బంధానికి ప్రతీకగా ప్రభుత్వ పాఠశాల మీద ఇష్టంతో గురువు పై భక్తితో, విద్యార్థులకు మెరుగైన విద్యను అందించడానికి ఉపయోగ పడుతుందన్న ఉద్దేశంతో గురుదక్షిణగా టీవీ ని పంపించిన శిష్యుడికి ఉపాధ్యాయులు విద్యార్థులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాధా రాణి, కరుణాకర్, మీర్జా సైఫ్, విద్యార్థినీ విద్యార్థులు పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి కరాటే పోటీల కరపత్రం ఆవిష్కరించిన సినీ హీరో సుమన్..



**జగిత్యాల (ది క్రైమ్ న్యూస్ ప్రతినిధి):** పవన్ కరాటే అకాడమీ ఆధ్వర్యంలో డిసెంబర్ 7న జగిత్యాల పట్టణంలోని పొన్నాల గార్డెన్ లో నిర్వహించనున్న 2 వ రాష్ట్ర స్థాయి ఓపెన్ కరాటే ఛాంపియన్ షిప్ - 2025 పోటీల బ్రోచర్ ను కరీంనగర్ లోని డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ ఇండోర్ స్టేడియంలో ప్రముఖ సినీ హీరో %ు% కరాటే లెజెండ్ సుమన్ తల్వార్ చేతుల మీదుగా ఆవిష్కరించారని స్పోర్ట్స్ కరాటే జగిత్యాల జిల్లా అధ్యక్షులు మర్రిపెల్లి శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమం లో టోర్నమెంట్ చీఫ్ ఆర్గనైజర్ ఆరుముల్ల పవన్,జగిత్యాల కరాటే ఛైర్మెన్ మర్రిపెల్లి. లింగయ్య , సీనియర్ కరాటే మాస్టర్ తిరుమల నరేష్ , కో ఆర్గనైజర్ కాంబ్లె గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.

# మట్టి,ఇసుక అక్రమ రవాణాలకు ఇక చేక్...

**- అక్రమ రవాణాకు పాల్పడితే క్రిమినల్ కేసు..., రూ. 50 వేల జరిమానా.. - జగిత్యాల రూరల్ తహసిల్దార్ వరందన్..**



**జగిత్యాల, ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** జగిత్యాల రూరల్ ప్రాంతంలో మట్టి,ఇసుక అక్రమ రవాణా కు పాల్పడితే వారిపై చట్టరీత్యా క్రిమినల్ కేసు తో పాటు 50 వేల రూపాయలు విధించడం జరుగుతుందని హెచ్చరించారు. అలాగే ఎవరైనా అక్రమ రవాణా కు పాల్పడి నట్టుతే జగిత్యాల రూరల్ తహశీల్దార్ కార్యాలయంలో కానీ,గ్రామ పంచాయతీ అధికారికి నిర్భయం గా పిర్యాదు చెయ్యవచ్చు అని జగిత్యాల రూరల్ తహసిల్దార్ వరందన్ ఈ సందర్భంగా తెలియచేశారు..

# కోట రమేష్ కుటుంబాన్ని పరామర్శించిన మంథని మాజీ ఎమ్మెల్యే



**కాటారం, నవంబర్ 07 (ది క్రైమ్ న్యూస్):** కాటారం మండలం కొత్తపల్లి గ్రామంలోని కోట రమేష్ అనే వ్యక్తికి కాలు సర్జరీ కావడంతో అతని సమస్య తెలుసుకొని అతని కుటుంబాన్ని అధైర్య పడవద్దు అని చెప్పి కుటుంబాన్ని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ పరామర్శించారు వెంట ఈ కార్యక్రమంలోఈ కార్యక్రమంలో జక్కు శ్రీహర్షిని రాకేష్, జోడు శ్రీనివాస్, రామిళ్ళ కిరణ్, కొండ గొర్ల వెంకటస్వామి, గాలి, సదవలి, మానేం రాజబాబు, లక్ష్మి చౌదరి, మాదాసు మొండయ్య,ఉప్పు సంతోష్,అత్కూరి బాలరాజు, సకినాల ప్రశాంత్,కొండపర్తి రవి, చీమల వంశీ, పైడాకుల మహేందర్, వంగల రాజేంద్ర చారి, రజాకర్, శ్రీరాముల రజనీకాంత్,జిముడ వంశీ, తదితరులు పాల్గొన్నారు.

# దొంగచాటు అణు కార్యక్రమం పాక్‌కు అలవాటే

**న్యూఢిల్లీ, నవంబరు7:** రహస్యంగా, చట్టవిరుద్ధంగా అణు కార్యకలాపాలు కొనసాగించడంలో పాకిస్థాన్‌కు దశాబ్దాల చరిత్ర ఉందని భారత విదేశాంగశాఖ స్పష్టం చేసింది. స్మగ్లింగ్, ఎగుమతి నియంత్రణ ఉల్లంఘనలు, రహస్య భాగస్వామ్యాలు దశాబ్దాలుగా పాకిస్థాన్‌కు అలవాటేనని తెలిపింది. ఏకే ఖాన్ నెట్‌వర్క్ విస్తరణ చుట్టూ ఇది కేంద్రీకృతమైందని భారత విదేశాంగశాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైశ్వాల్ పేర్కొన్నారు. ప్రపంచంలో అణ్వాయుధాలను పరీక్షిస్తున్న దేశాల్లో పాకిస్థాన్ కూడా ఉందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇటీవల చేసిన వ్యాఖ్యలపై భారత్ స్పందించింది. ఆ వ్యాఖ్యలను నిశితంగా పరిశీలిస్తున్నామని తెలిపింది.ఈ అంశాలను అంతర్జాతీయ సమాజం దృష్టికి భారత్ ఎల్లప్పుడూ తీసుకెళ్తూనే ఉంటుందని జైశ్వాల్ అన్నారు. వచ్చే ఏడాది భారత్‌లో పర్యటిస్తానని ట్రంప్ చేసిన ప్రకటన గురించి అడిగిన ప్రశ్నకు స్పందిస్తూ.. దీనిపై ప్రస్తుతానికి తమకు ఎటువంటి సమాచారం లేదన్నారు. ప్రపంచంలో చాలా దేశాలు చురుగ్గా అణ్వాయుధాలను పరీక్షిస్తున్నాయని, ఆ జాబితాలో పాకిస్థాన్ ఉందని అమెరికా అధ్యక్షుడు ఇటీవల ఓ ఇంటర్వ్యూలో పేర్కొన్నారు. రష్యా, చైనా, ఉత్తరకొరియా, పాకిస్థాన్ వంటి దేశాలు అణు పరీక్షలను నిర్వహిస్తున్నాయని, వాళ్లెవ్వరూ ప్రశ్నించరని అన్నారు. తాము మాత్రం బహిరంగంగానే చెబుతామన్నారు. ఇన్నాళ్లూ ఎన్ని దేశాలు అణు పరీక్షలు చేపట్టినా వాటి జోలికి వెళ్లలేదని.. ఇకపై అలా మిగిలిపోవాలనుకోవట్లేదన్నారు. ఇతర దేశాల మాదిరిగానే తామూ అణు పరీక్షలు నిర్వహిస్తామని ట్రంప్ స్పష్టం చేసిన విషయం తెలిసిందే.

# జాతీయ గేయం వందేమాతరానికి నూటయాభై సంవత్సరాలు

- రామగుండము పోలీస్ కమీషనరేట్‌లో వందేమాతరం గీతాలాపన
- భరత జాతి బానిసత్వ విముక్తి జనజాగృతి గీతం వందేమాతరం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝూ

**గోదావరిఖని, క్రైమ్ (ది క్రైమ్ న్యూస్):** భారతదేశ స్వాతంత్ర్య ఉద్యమానికి స్ఫూర్తినిచ్చి ఇప్పటికీ జాతీయ గౌరవాన్ని, ఐక్యతను పెంపొందిస్తున్న బంకింఛంద్ర చటర్జీ రచించిన ఈ అద్భుతమైన వందేమాతర గీతం 150 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈరోజు వందేమాతర గీతాలాపన కార్యక్రమం రామగుండము పోలీస్ కమీషనరేట్ లో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం కి పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝూ హాజరై అధికారులు, సిబ్బంది తో కలిసి వందేమాతరం సామూహిక గీతాలాపన చేశారు. ఈ సందర్బంగా సిపి మాట్లాడుతూ .భారత్ భారీ సామాజిక సాంస్కృతిక, రాజకీయ మార్పులకు లోనవుతున్న కాలంలో జాతీయ గుర్తింపు భావన, వలస పాలనపై ప్రతిఘటన పెరుగుతున్న ఆ కాలంలో వందేమాతరం మాతృభూమిని బలం శ్రేయస్సు దైవత్వానికి ప్రతీకగా మార్చింది జాతీయ సమైక్యత ఆత్మగౌరవాన్ని పెంపొందించింది. తర్వాత కొద్ది కాలంలో ఇది దేశభక్తికి శాశ్వత చిహ్నంగా మారింది. మన గర్వం గౌరవం ఉమ్మడి గుర్తింపును పెంపొందిస్తూ మనందరికీ ఐక్యం చేస్తున్న జాతీయ గేయాన్ని గౌరవించేందుకు.. దేశభక్తి, కృతజ్ఞతకు సమష్టి ప్రతీకగా ఈ కార్యక్రమాలలో దేశ ప్రజలందరూ పెద్ద సంఖ్యలో పాల్గొనాలని



కోరారు. ఈ కార్యక్రమములో అడిషనల్ డీసీపీ అడ్మిన్ శ్రీనివాస్, ఏ ఆర్ ఏసీపీ ప్రతాప్, ఆర్ ఐ లు వామన మూర్తి, మల్లేశం, సూపరిండెంట్స్ ఇంద్రసేనారెడ్డి, సందీప్, సంధ్య, వివిధ వింగ్స్ ఇన్స్పెక్టర్ లు, ఎసఐ లు, ఆర్ ఐ లు శ్రీనివాస్, వామన మూర్తి, మల్లేశం, సిసి హరీష్, సీపీఓ సిబ్బంది, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## సింగరేణి యాజమాన్యం ఆబ్సెంట్ పై కౌన్సిలింగ్ పెట్టడం నిర్ణయాన్ని

# హెచ్ఎంఎస్ తీవ్రంగా ఖండిస్తుంది

- భార్య పిల్లల ముందు కుటుంబ సభ్యుల ముందు ఆబ్సెంట్ కార్మికుల్ని పరువు తీసేలా ఉంది ఈ నిర్ణయం
- ఆబ్సెంట్ కౌన్సిల్ విధానం పనిలేని అధికారులకు పని కల్పించడమే
- ఆబ్సెంట్ కార్మికులు భార్య పిల్లలతో కలిసి రమ్మంటే వెళ్లకండి
- ఆబ్సెంట్ కౌన్సిలింగ్ డ్యూటీ సమయంలోనే నిర్వహించాలి తప్ప ప్రత్యేకంగా నిర్వహించడం ఏ జీవోలు లేదు
- 240మస్టాలు నిండిన కార్మికులకు సైతం ఈ కౌన్సిలింగ్ ఎలా వర్తిస్తుంది
- ఆబ్సెంట్ కౌన్సిలింగ్ విధానం జనవరి తర్వాత
- మాస్టారు తక్కువ ఉన్నవారికి నిర్వహించాలి
- ఆబ్సెంట్ కౌన్సిలింగ్ జీవోను వెంటనే రద్దు చేయాలి
- హెచ్ఎంఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జేబీసీఐ మెంబర్ రియాజ్ నెంబర్ డిమాండ్

**గోదావరిఖని ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** సింగరేణి యాజమాన్యం ఆబ్సెంట్ కౌన్సిలింగ్ పేరిట కార్మికులందరినీ కౌన్సెలింగ్ పిలవాలని పంపించిన ఉత్తర్వులపైహెచ్ఎంఎస్ తీవ్ర నిరసన వ్యక్తం చేస్తూ దీన్ని పూర్తి వ్యతిరేకిస్తుంది ఈ ఆబ్సెంట్ కౌన్సిలింగ్ విషయమై హెచ్ఎంఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జేబీసీఐ సభ్యులు రియాజ్ అహ్మద్ మాట్లాడుతూ సింగరేణిలో గుర్తింపు పొందిన యూనియన్ ఆబ్సెంట్ కౌన్సిలింగ్ విషయంలో యాజమాన్యంతో చర్చించకుండా కార్మికులకు తీవ్ర అన్యాయం చేస్తుందని ఆయన ఎద్దేవా చేశారు 240 మాస్టర్లనుండి పూర్తిస్థాయి లివులు ఉన్నప్పటికీ ఆ కార్మికుడు కూడా ఈ కౌన్సిలింగ్ కి ఎలా హాజరవుతారో గుర్తింపు పొందిన యూనియన్ కు తెలియదా ఇది తెలియకపోవడం సిగ్గుచేటు అవమానకరమని విమర్శించారు కౌన్సిలింగ్ ల పేరిట కార్మికుడు కార్మికుల భార్యాపిల్లల్ని వారి కుటుంబ సభ్యులను తీసుకురావాలని ఆదేశించడం వారందరూ ముందు గనిలో అనేక రకాల ఇబ్బందులు ఎదుర్కొంటూ పని చేస్తే కార్మికుని అవమానపరిచేలా యాజమాన్యం అధికారులతో ప్రశ్నించడం ఎంతవరకు సమంజసమో ఒకసారి అధికారులు ఆలోచించాలని ఇది కార్మికుని తన కుటుంబం ముందు అవమానపరిచిన విధంగా ఉంటుందని ఈ పద్ధతికి స్వస్తి పలికాలని ఆయన హెచ్చరించారు ఆబ్సెంట్ కౌన్సిలింగ్ అనేది ఇప్పుడు పెట్టవలసింది కాదని జనవరి తర్వాత వచ్చిన లెక్కల ప్రకారం అప్పుడు ఎవరికైతే మాస్టర్లు తక్కువ ఉంటాయో వారిని మాత్రమే పిలిచి కౌన్సిలింగ్ చేయాలని వారి కుటుంబ సభ్యులను ఎట్టి పరిస్థితులు పిలవద్దని ఇది కుటుంబంలో ఆ కార్మికులను పూర్తిగా అవమానపరిచి దిగజార్చిన విధంగా ఉంటుందని ఈ పద్ధతికి గుర్తింపు సంఘాలు ఎలా సహకరిస్తున్నారో కార్మిక లోకం గమనించాలని సూచించారు ఈ మాసంలో ఎవరికైతే మాస్టర్లు తక్కువ ఉంటాయో ఆ కార్మికుడ్ని పిలిచి మాత్రమే కౌన్సిలింగ్ చేయాలి కానీ భార్య పిల్లల్ని పిలిచి వాళ్ళ ముందు అవమానపరిచేలా ఎలా కౌన్సిలింగ్ ఇస్తారు అని ప్రశ్నిస్తూ ఈ కౌన్సిలింగ్ కు వెళ్లే కార్మికులు ఎవరు కూడా భార్య పిల్లలను తీసుకురాము అని బహిష్కరించాలని రియాజ్ పిలుపునిచ్చారు నేను కుటుంబాన్ని పోషిస్తున్న నా భార్య పిల్లల్ని పోషిస్తున్న బావిలో దిగి ప్రాణాలకు సైతం తెగించి పనిచేస్తున్న నన్ను పిలిసి అడగండి నా కుటుంబ సభ్యులను పిలుస్తే అసలే సహించే మేము అంటూ కౌన్సిలింగ్లో బహిష్కరించాలని మరోసారి పిలుపునిచ్చారు భార్యాభర్తలను పిల్లలను కౌన్సిలింగ్ పిలిచేటువంటి జీవో ఎక్కడున్నది వాళ్లను పిలువల్సిన అవసరం అధికారులకు ఎందుకు ఉన్నది అని కూడా ప్రశ్నిస్తూ ఆ జీవో ఉంటే ఒకసారి చూయించండి కార్మికుల ముందు తెలియపరచండి అని సవాల్ చేశారు ఈ విషయంలో గెలిచిన సంఘాల నాయకులు పూర్తిగా దిగజారిపోయి యాజమాన్యం తొత్తులై కార్మికులకు తీవ్రంగా అన్యాయం చేస్తున్నారని ఆయన వాపోతూ వీరి నిర్లక్ష్యాన్ని ఒకసారి కార్మికలోకమంతా గమనించాలని సూచించారుఈ సందర్భంగా యాజమాన్యానికి ఒక సూచన చేస్తూ నిజంగా మీరు జనవరిలో కౌన్సిలింగ్ పెట్టండి అప్పుడు తెలుస్తది ఏ కార్మికునికి ఎన్ని మాస్టాలు ఉన్నవి ఎవరిని కౌన్సిలింగ్ పిలవాలి ఎవరిని పిలవకూడదు. కౌన్సిలింగ్ పిలిస్తే ఆ ఒక్క కార్మికులతోనే కౌన్సిలింగ్ చేయాలి తప్ప వాళ్ళ భార్య పిల్లల్ని పిలవద్దు అధికారం మీకు లేదు దీన్ని గమనించి ఇప్పుడు చేస్తున్న కౌన్సిలర్



విధానాన్ని రద్దు చేస్తూ జనవరి మాసంలో తక్కువ మాస్టర్లు ఉన్న కౌన్సిలింగ్ కార్మికులను మాత్రమే కౌన్సిల్ పిలవాలని ఆయన యాజమాన్యానికి సూచిస్తూ ఈ విషయం పట్ల గుర్తింపు సంఘాలు స్పందించకపోవడం సిగ్గుచేటు అవమానకరమని విమర్శించారు గెలిచిన సంఘాల నాయకులు ఫిట్ సెక్రటరీలు మాస్టర్ పడి బయట తిరుగుతూ ఆబ్సెంట్ చేస్తున్నారు వాళ్లకు మీరు కౌన్సిలింగ్ నిర్వహించండి వారి ద్వారానే ఈనాడు ప్రొడక్షన్ కు అంతరయం ఏర్పడుతుంది అసలు కార్మికుల వల్ల ఎక్కడ కూడా అంతరయం కావట్లేదు ఇది తప్పించుకుని తిరిగే గెలుపొందిన నాయకులను కౌన్సిలింగ్ పిలిచి వారిలో మార్పు తేవడానికి ఆరు గంటల పాటు పనిచేపించాలని ఆయన యాజమాన్యానికి సవాల్ విసిరారు గెలిచిన సంఘాల నాయకులు ఫిట్ సెక్రెటరీ ఇతర సంఘాల పేరు చెప్పుకొని కమిటీల పేరు చెప్పుకొని తిరిగే నాయకుల్ని ఆరు గంటల పాటు పనిచేయించండి ఇలాంటి లోప భూయిష్టమైన తప్పులను యాజమాన్యం మీకింద పెట్టుకొని రెగ్యులర్గా పనిచేసే కార్మికులకు కౌన్సిలింగ్ పేరుతోటి పిలిచి కుటుంబాల మధ్య అవమానపరచడం ఎంతవరకు కరెక్ట్ ఇది మీరు చేయవలసిన పని కాదని ఇది ఏ జీవోలు లేదని ఆయన హితవు పలుకుతూ ఈ విషయంలో హెచ్ఎంఎస్ యూనియన్ దీన్ని పూర్తిగా ఖండిస్తుందని ఆయన అన్నారు ఆబ్సెంట్ పేరుతోటి కార్మికులను యాజమాన్యం పిలిస్తే మీరు అసలే కౌన్సిలింగ్కు వెళ్లకండి మీ భార్య పిల్లలను ఎట్టి పరిస్థితుల్లో తీసుకొని వెళ్లకండి ఆన్ డ్యూటీ లోనే కౌన్సిల్ నిర్వహించాలని ఒత్తిడి తీసుకురండి అంతేగాని డ్యూటీ తర్వాత కౌన్సిల్ పేరుతో పిలిచి అవమానపరిస్తే హెచ్ఎంఎస్ సహించబోదని హెచ్ఎంఎస్ మీ వెనుక ఉండి మీకు పూర్తిగా సహాయ సహకారాలు అందిస్తుందని ఈ సందర్భంగా ఆయన కార్మికులకు పిలుపునిస్తూ జనవరి మాసంలో ఈ ఆబ్సెంట్ కౌన్సిల్ నిర్వహించారు తప్ప ఇప్పుడు నిర్వహిస్తే మాత్రం మేము సింగరేణి వ్యాప్తంగా కార్మికులందరికీ అండగా ఉండి కౌన్సిలింగ్కు రాకుండా పిలుపునిస్తున్నామని రియాజ్ అహ్మద్ యాజమాన్యానికి సూచించారు.

# రైతులకు అండగా కూటమి ప్రభుత్వం

- పంట నష్టపోయిన కౌలు రైతులకు పెట్టుబడి సాయం- సకాంలో బీమా ప్రీమియం చెల్లించి రైతులను ఆదుకున్నాం
- పంటలకు గిట్టుబాటు ధరలు వచ్చేలా ప్రత్యేక చర్యలు- పంటలకు ఇబ్బంది లేకుండా సాగునీటి సరఫరా
- రాయలసీమ ప్రాజెక్టులను పూర్తి చేసేలాచర్యలు - ఆచార్య ఎన్‌జి రంగా జయంతి వేడుకల్లో సిఎం చంద్రబాబు

**గుంటూరు, నవంబరు7:** రాష్ట్రంలో ఏ ఒక్క రైతూ అధైర్యపడొద్దు.. ఆత్మహత్యలు చేసుకోవద్దని ముఖ్యమంత్రి చంద్రబాబు విజ్ఞప్తి చేశారు. తుఫాను ప్రభావంతో పంటలు నష్టపోయిన కౌలు రైతులకు పెట్టుబడి రాయితీ ఇస్తున్నామని తెలిపారు. పంటల బీమా ప్రీమియం కూడా జగన్ ప్రభుత్వం చెల్లించలేదని ధ్వజమెత్తారు. దీంతో పంట నష్టపోయిన రైతులకు పరిహారం అందలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తమ ప్రభుత్వంలో ప్రీమియం సకాలంలో చెల్లించామని స్పష్టం చేశారు సీఎం చంద్రబాబు. ఆచార్య ఎన్జీరంగా 125వ జయంతి ఉత్సవాల్లో సీఎం ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. రైతును ఆదుకునేందుకు అత్యధిక ప్రాధాన్యం ఇస్తున్నాం. మొన్నటి తుపానులో నష్టపోయిన రైతులను ఆదుకున్నాం. మేం వచ్చాక పంటల బీమా చెల్లించి రైతులకు అండగా నిలిచాం. పంటలకు గిట్టుబాటు ధర వచ్చేలా చర్యలు తీసుకున్నాం. పంటలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సాగునీరు ఇస్తున్నాం అని వివరించారు. జలాశయాల్లో పుష్కలంగా నీళ్లు ఉన్నాయి. సాగునీటి ప్రాజెక్టులకు ఎప్పటికప్పుడు మరమ్మతులు చేస్తున్నాం. రాయలసీమలో అన్ని రిజర్వాయర్లు పూర్తి చేశాం. కరవును శాశ్వతంగా నివారించేందుకు అనేక కార్యక్రమాలు చేపట్టాం. తరచుగా వచ్చే తుపాన్ల వల్ల కూడా రైతులు నష్టపోతున్నారని సీఎం చంద్రబాబు అన్నారు. జగన్ మోహన్ రెడ్డి హయాంలో ప్రాజెక్టుల నిర్వాహణని గాలికొదిలేశారని, కనీసం గేట్లకు గ్రీజు కూడా పెట్టలేదని చంద్రబాబు నాయుడు ఆరోపించారు. 2014 నుంచి 2019 మధ్యలో వ్యవసాయ రంగంలో జీఎస్డీపీ 6 శాతం పైగా పెరిగిందని.. కానీ వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత జీఎస్డీపీ మళ్లీ పడిపోయిందని ఆక్షేపించారు.రైతులకు పంటల బీమా చెల్లింపులో ఇబ్బంది లేకుండా చేశామని చెప్పుకొచ్చారు. కౌలు రైతులు ఎక్కువ భూమిలో వ్యవసాయం చేస్తున్నారని.. నష్టాలు వస్తే ఆత్మహత్య చేసుకుంటున్నారని తెలిపారు.ఆచార్య ఎన్జీ రంగా 125వ జయంతితో పాటు వందేమాతరం 150 వసంతాల వేడుకలు ఒకే రోజు రావటం చరిత్ర అని అభివర్ణించారు. ఆచార్య ఎన్జీ రంగా 33 ఏళ్ల వయస్సులో ఆంధ్రా రైతాంగ ఉద్యమాన్ని నడిపించారని కొనియాడారు. 1964లో రైతు వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలని పార్లమెంట్‌లో ఆచార్య ఎన్జీ రంగా పోరాడారని కీర్తించారు. ప్రాంతాలకు అతీతంగా నాలుగుచోట్ల ఎంపీగా గెలిచిన చరిత్ర ఆచార్య ఎన్జీ రంగాది అని ప్రశంసించారు. స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొన్న ప్రముఖుల్లో ఎన్జీ రంగా ఒకరని చెప్పుకొచ్చారు సీఎం చంద్రబాబు. ఆర్థిక శాస్త్రంలో నైపుణ్యత సాధించిన రంగా.. మహాత్మాగాంధీ పిలుపుతో స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొన్నారని నొక్కిచెప్పారు. సైమన్ కమిషన్ గో బ్యాక్, క్విట్ ఇండియా ఉద్యమంలో ఆచార్య ఎన్జీ రంగా పాల్గొన్నారని కీర్తించారు. కేవలం 33 ఏళ్ల వయసులో ఆంధ్రా రైతాంగ ఉద్యమాన్ని ముందుకు నడిపించారని కొనియాడారు. రైతులకు శిక్షణా పాఠశాల పెట్టి శిక్షణ అందించారని ఉద్ఘాటించారు. ఓవైపు దేశం కోసం మరో వైపు రైతుల కోసం ఆచార్య ఎన్జీ రంగా పోరాడారని నొక్కిచెప్పారు. ఆచార్య ఎన్జీ రంగా పార్లమెంట్‌లో ఉన్నంత కాలం రైతులు సుభిక్షంగా ఉంటారని నెహ్రూ వంటి వారు చెప్పారని ఉద్ఘాటించారు. ఆచార్య ఎన్జీ రంగా చేసిన పోరాటాలకు పద్మ విభూషణ్‌తో పాటు ఎన్నో అవార్డులు వచ్చాయని కీర్తించారు. తాను మొదటిసారి సీఎం కాగానే వ్యవసాయ విశ్వవిద్యాలయానికి ఆచార్య ఎన్జీ రంగా పేరు పెట్టానని గుర్తుచేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజన తర్వాత యూనివర్సిటీ పేరు మార్చారని తెలిపారు. దీంతో ఏపీలో రంగా పేరిట వ్యవసాయ విశ్వవిద్యాలయం ఏర్పాటు చేశామని స్పష్టం చేశారు. ప్రాంతాలకు అతీతంగా నాలుగు పార్లమెంట్ స్థానాల్లో ఎంపీగా గెలిచిన అరుదైన వ్యక్తి ఎన్జీ రంగా అని ప్రశంసించారు. ఆయన స్ఫూర్తితో గ్రామీణ ఆర్థిక వ్యవస్థపై పీహెచ్డీ కోసం పని చేశామని ఉద్ఘాటించారు. దేశం కోసం పిల్లలు వద్దనుకుని జీవించిన రంగా దంపతులు ఆదర్శనీయులని కొనియాడారు. తాను మొదటి సారి మంత్రి అయిన సందర్భంగా ఎన్జీ రంగా కూడా మంత్రిగా ఉన్నారని గుర్తుచేశారు సీఎం చంద్రబాబు. ఎన్డీయే ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం కట్టుబడి ఉందని ఉద్ఘాటించారు. ప్రజల కోసం రైతు నిరంతరం పనిచేస్తున్నారని తెలిపారు. తాను ఐటీని ప్రోత్సహించి ఎందరో రైతు బిడ్డలను ఐటీ ఉద్యోగాల వైపు వెళ్లేలా చేశానని నొక్కిచెప్పారు. వ్యవసాయంలో ఖర్చులు తగ్గించి రైతుల ఆదాయం పెంచటంపై పరిశోధనలు జరుగుతున్నాయని వివరించారు. రైతులకు ఆదాయం పెరగాలంటే ఖర్చులు తగ్గాలి, దిగుబడి పెరగాలని సూచించారు. కూటమి ప్రభుత్వంలో ధాన్యం రైతులకు 24 గంటల్లోగా డబ్బులు జమ చేస్తున్నామని స్పష్టం చేశారు. అన్నదాత సుఖీభవ కార్యక్రమం కోసం రూ.3 వేల కోట్లు ఇచ్చామని గుర్తుచేశారు సీఎం చంద్రబాబు. కార్యక్రమంలో వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడు, ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, పలువురు ఎమ్మెల్యేలు హాజరయ్యారు.

## నిధులు అందుబాటులో ఉన్నా నిర్లక్ష్యమా

### అధికారులత తీరుపై డిప్యూటి సిఎం పవన్ అసహనం

**అమరావతి, నవంబరు7:** తన శాఖలోని ఇంజనీరింగ్ అధికారుల పని తీరుపై డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అసంతృప్తి వ్యక్తం చేశారు. నిధులు అందుబాటులో ఉన్నప్పటికీ.. పనులు ఆశించినంత వేగంగా జరగడం లేదంటూ అధికారులను నిలదీశారు. మంగళగిరిలోని క్యాంపు కార్యాలయంలో పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, అటవీ శాఖ ఇంజనీరింగ్ అధికారులతో పవన్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా పల్లె పండగ 2.0, అడవి తల్లి బాట పనుల పురోగతి, జల్ జీవన్ మిషన్, స్వమిత్వ పథకం సహా ప్రధాన కార్యక్రమాల అమలు స్థితిపై పవన్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. గ్రామీణ రహదారుల నిర్మాణం, పర్యవేక్షణ కోసం త్వరలో జియో రూరల్ రోడ్ మేనేజ్మెంట్ సిస్టమ్‌ను ప్రవేశపెడతామని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. ప్రాథమిక దశలో అడవి తల్లి బాట ప్రాజెక్టును ఈ కొత్త టెక్నాలజీకి అనుసంధానం చేస్తామని వెల్లడించారు. ఇక సాస్కీ నిధులతో ప్లలె పండగ 2.0 అమలు జరుగుతుందని తెలిపారు. ఈ నెల 17వ తేదీ నుంచి క్షేత్రస్థాయి పర్యటనలు చేపట్టి జల్ జీవన్ మిషన్ మరియు స్వమిత్వ పనులను స్వయంగా పర్యవేక్షిస్తానన్నారు. మార్చి నాటికి కోటి స్వమిత్వ కార్డులు ప్రజలకు పంపిణీ చేస్తామని పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. అలాగే సుమారు 761 గిరిజన గ్రామాలను అనుసంధానించే 662 రహదారుల నిర్మాణానికి 1,158 కోట్లు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. మరో 2,123 కోట్ల సాస్కీ నిధులతో 4,007 కిలోమీటర్ల గ్రామీణ రహదారులు, గోకులాలు మరియు డ్రైన్ల నిర్మాణ పనులు చేపట్టనున్నట్లు ప్రకటించారు.

## విమెన్ క్రికెటర్ శ్రీచరణికి

# రూ.2.5 కోట్ల నగదు పురస్కారం

### గ్రూప్ 1 ఉద్యోగంతోపాటు.. కడపలో ఇంటి స్థలం

### సిఎం చంద్రబాబుతో భేటీ అయిన శ్రీచరణి, మిథాలీ క్రికెటర్లను అభినందించిన సిఎం చంద్రబాబు, లోకేశ్

### గన్నవరం విమనాశరయంలో మంత్రుల ఘనస్వాగతం

**అమరావతి, నవంబరు7** వన్డే ప్రపంచకప్‌లో సత్తా చాటిన తెలుగు తేజం, మహిళా క్రికెటర్ శ్రీచరణిని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఘనంగా సత్కరించింది. శ్రీచరణికి రూ. 2.5 కోట్ల నగదు పురస్కారాన్ని ప్రకటించింది. ఆమెకు గ్రూప్ 1 ఉద్యోగంతోపాటు.. కడపలో ఇంటి స్థలాన్ని ప్రభుత్వం ఇవ్వనుంది. ఇండియన్ ఉమెన్ క్రికెటర్ శ్రీచరణి, మాజీ కెప్టెన్ మిథాలి రాజ్ శుక్రవారం ఉదయం సీఎం క్యాంప్ కార్యాలయానికి చేరుకున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును వారు కలిశారు. క్యాంప్ కార్యాలయానికి వచ్చిన ఇరువురికి మంత్రి నారా లోకేష్ స్వాగతం పలికారు. ఉమెన్ క్రికెట్ వరల్డ్ కప్ గెలుచుకున్నందుకు శ్రీచరణిని సీఎం, మంత్రి అభినందించారు. ఆపై శ్రీచరణి, మిథాలితో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వరల్డ్ కప్ గెలుచుకున్న ఆనందక్షణాలను సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్‌తో శ్రీచరణి పంచుకున్నారు. ఉమెన్ వరల్డ్ కప్ గెలుచుకోవడం ద్వారా భారత దేశ మహిళలు సత్తా చాటారని, మహిళా క్రీడాకారులకు ఆదర్శంగా నిలిచారని ముఖ్యమంత్రి కొనియాడారు. ఉదయం గన్నవరం ఎయిర్‌పోర్టుకు చేరుకున్న ఉమెన్ క్రికెట్ వరల్డ్ కప్ టీమ్ విన్నర్ శ్రీచరణికి ఘన స్వాగతం లభించింది. శ్రీచరణికి ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కేశినేని చిన్ని, కార్యదర్శి సానా సతీష్, మంత్రులు అనిత, సవిత, సంధ్యారాణి, శాప్ ఛైర్మన్ అనిమిని రవినాయుడు విమానాశ్రయంలో స్వాగతం పలికారు. అనంతరం ఎంపీలు, మంత్రులు, శాప్ ఛైర్మన్ కలిసి శ్రీచరణి, మిథాలి రాజ్‌ను వెంటపెట్టుకుని సీఎం క్యాంప్ కార్యాలయానికి వచ్చారు. అయితే గన్నవరం నుంచి బెంజ్ సర్కిల్ వరకు భారీ ర్యాలీ నిర్వహించాలని ఏసీఏ మొదట భావించింది. ముఖ్యమంత్రితో భేటీ నేపథ్యంలో విజయోత్సవ ర్యాలీని రద్దు చేశారు. చంద్రబాబును కలిసిన తర్వాత మంగళగిరిలోని క్రికెట్ స్టేడియంను సందర్శించేందుకు శ్రీచరణి బయలుదేరి వెళ్లారు. అలాగే.. నేడు సొంత జిల్లా కడపకు శ్రీచరణి వెళ్లనున్నారు. ఈ సందర్భంగా ఆంధక్రికెట్ అసోషియేషన్ సౌజన్యంతో జిల్లా క్రికెట్ అసోసియేషన్.. శ్రీచరణిని ఘనంగా సత్కరించనుంది. క్రికెటర్ శ్రీచరణి శుక్రవారం ఉదయం సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్‌ను కలిశారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. అందరి అభిమానం చూస్తుంటే చాలా సంతోషంగా ఉంది. కుటుంబం నుంచి నాకు చక్కటి ప్రోత్సాహం ఉంది. మా మామ నన్ను క్రికెట్ ఆడించేవారు. నేను ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్‌లో శిక్షణ పొందాను. ఇది మొదటి అడుగు మాత్రమే.. ముందు చాలా ఉంది. ప్రధాని మోదీని కలిసినప్పుడు భవిష్యత్ కార్యాచరణపై సలహాలిచ్చారని అన్నారు.

## రౌడీషీటర్లు పద్ధతి మార్చుకోకపోతే కఠిన చర్యలు

### - గోదావరిఖని 1 టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేన రెడ్డి



**గోదావరిఖని ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** ప్రజాశాంతికి విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని గోదావరిఖని 1 టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేన రెడ్డి రౌడీషీటర్లకు హెచ్చరికలు జారీ చేశారు. ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు గోదావరిఖని 1 టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న రౌడీ షీటర్లకు శుక్రవారం రోజు కౌన్సెలింగ్ నిర్వహించారు. వారి ప్రస్తుత జీవనశైలి గురించి అడిగి తెలుసుకున్నారు. రౌడీషీటర్లు నేరాలకు పాల్పడినా, ప్రోత్సహించినా, గొడవలకు, దాడులకు, బెదిరింపులకు పాల్పడిన కఠిన చర్యలు తీసుకుంటామని, అసాంఘిక కార్యకలాపాలు కొనసాగించేవారిపై గట్టి నిఘా ఉంటుందని కౌన్సెలింగ్ చేశారు. సత్ప్రవర్తన కలిగినవారిపై రౌడీషీట్లను తొలగించడానికి ఉన్నతాధికారులకు నివేదిస్తామని వెల్లడించారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే రౌడీషీటర్లపై పీడీ యాక్టు ప్రయోగిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ భూమేష్, సిబ్బంది పాల్గొన్నారు.

## శాలివాహన సంఘం నూతన కమిటీ ఎన్నిక



**ఎండపల్లి, నవంబర్ 07(ది క్రైమ్ న్యూస్):** జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం పాతగూడూర్ గ్రామంలోని శాలివాహన (కుమ్మరి)సంఘం నూతన కార్యవర్గ కమిటీని గురువారం రోజున కమిటి సభ్యులు ఎకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ నియామకంలో నూతన అధ్యక్షులుగా తాళ్లపెల్లి బాపు, ఉపాధ్యక్షులుగా గంగాధరి రవీందర్, ప్రధాన కార్యదర్శిగా గంగాధరి శంకరయ్య, కోశాధికారిగా (క్యాషియర్) గంగాధరి రవి, కార్యవర్గ సభ్యులుగా గంగాధరి శ్రావణ్ లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా తాళ్లపెల్లి బాపు మాట్లాడుతూ... సంఘం అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. నాపైన నమ్మకంతో అధ్యక్షులుగా ఎన్నుకున్న కుల బంధావులకు పెద్దలకు యూత్ సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం నూతన కమిటికి, సంఘ సభ్యులంతా శుభాకాంక్షలు తెలియజేశారు.

# స్పోర్ట్స్

# శుభ్‌మన్ గిల్‌పై వేటు పడేనా?

**ఆస్ట్రేలియాతో ఆఖరి పోరుకు భారత్ సిద్ధం**

**బ్రిస్బేన్ వేదికగా ఆస్ట్రేలియాతో నాలుగో టీ20**

**సంజూను తుది జట్టులోకి తీసుకునే ఛాన్స్**

**ఐదు టీ20ల సిరీస్‌లో 2-1తో ఆధిక్యం**



ఆస్ట్రేలియాతో ఐదు టీ20ల సిరీస్‌లో 2-1తో ఆధిక్యంలో నిలిచిన భారత జట్టు ఆఖరి పోరుకు సిద్ధమైంది. శనివారం బ్రిస్బేన్ వేదికగా జరిగే మ్యాచ్‌లో ఆతిథ్య ఆసీస్‌తో అమీతుమీ తేల్చుకోనుంది. నాలుగో టీ20లో అద్భుత విజయాన్ని అందుకున్న టీమిండియా ఆఖరి మ్యాచ్‌లోనూ అదే జోరు కొనసాగించి సిరీస్ కైవసం చేసుకోవాలనుకుంటుంది. మరోవైపు యాషెస్ సిరీస్ నేపథ్యంలో సీనియర్లు దూరమైన వేళ యువ ప్లేయర్లతో ఆడుతున్న ఆసీస్.. సిరీస్ సమం చేయడంపై కన్నేసింది. టీ20 ప్రపంచకప్ 2026 సన్నాహకంలో భాగంగా ఆఖరి మ్యాచ్‌లోనూ మార్పులు చేసే అవకాశం ఉంది. బ్యాటింగ్ ఆల్‌రౌండర్ నితీష్ కుమార్ రెడ్డితో పాటు సంజూ శాంసన్‌ను తుది జట్టులోకి తీసుకునే ఛాన్స్ ఉంది. ఈ ఇద్దరి కోసం వైస్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్‌తో పాటు శివమ్ దూబేకు విశ్రాంతి ఇవ్వవచ్చు.టీ20 ప్రపంచకప్ 2026 సన్నాహాల్లో భాగంగా ఈ సిరీస్‌ను టీమిండియా ప్రయోగాలకు ఉపయోగించుకుంది. హర్షిత్ రాణా, సంజూ శాంసన్, కుల్దీప్ యాదవ్‌లను తొలి రెండు టీ20ల్లో ఆడించగా.. జట్టు అంచనాలను అందుకోలేకపోయారు. దాంతో మూడో టీ20లో ఈ ముగ్గురిపై వేటు వేసిన గంభీర్.. జితేశ్ శర్మ, వాషింగ్టన్ సుందర్, అర్ష్‌దీప్ సింగ్‌లకు అవకాశాలు కల్పించింది. ఈ ముగ్గురు అద్భుతమైన ప్రదర్శన కనబర్చారు. నాలుగో టీ20లో జితేశ్, సుందర్ విఫలమైనా.. ఆఖరి మ్యాచ్‌లో కొనసాగించనున్నారు. రెండు మినహా తుది జట్టులో భారీగా మార్పులు జరిగే అవకాశం లేదు. బ్యాటింగ్‌లో సూర్యకుమార్ యాదవ్, తిలక్ వర్మ సత్తా చాటాల్సి ఉంది. ముఖ్యంగా సూర్య వైఫల్యం విమర్శలకు దారి తీస్తోంది. బౌలింగ్ బాధ్యతలను జస్‌ప్రీత్ బుమ్రా, అర్ష్‌దీప్ సింగ్‌లతో పాటు స్పిన్నర్లు వరుణ్ చక్రవర్తీ,వాషింగ్టన్ సుందర్‌లు పంచుకోనున్నారు. నితీష్ కుమార్ రెడ్డి కూడా అండగా నిలవనున్నాడు. ఆస్ట్రేలియాతో నాలుగో టీ20 ఆడే భారత తుది జట్టు(అంచనా) శుభ్‌మన్ గిల్/సంజూ శాంసన్, అభిషేక్ శర్మ, సూర్యకుమార్ యాదవ్, తిలక్ వర్మ, శివమ్ దూబే/నితీష్ కుమార్ రెడ్డి, వాషింగ్టన్ సుందర్, జితేష్ శర్మ(కీపర్), అర్ష్‌దీప్ సింగ్, జస్‌ప్రీత్ బుమ్రా, వరుణ్ చక్రవర్తీ.

## చరిత్ర సృష్టించిన ఆర్చర్? శీతల్ దేవీ

ఒలింపిక్ మెడల్ విన్నర్, భారత స్టార్ పారా ఆర్చర్ శీతల్ దేవి కెరీర్‌లో మరో మైలురాయిని సాధించింది. ఇటీవల జాతీయ ట్రయల్స్‌లో అద్భుతమైన ప్రదర్శన తర్వాత, జెడ్డాలో జరగనున్న ఆసియా కప్ స్టేజ్-3 పోటీలకు శీతల్ ఎంపికైంది. అయితే ఈ పోటీలో ఆమె, శారీరకంగా ఫిట్? గా ఉన్న అథ్లెట్లను ఎదుర్కోనుండడం విశేషం. సౌదీ అరేబియా జెడ్డా వేదికగా వచ్చే నెలలో వివిధ ఈవెంట్లలో స్టేజ్- 3 పోటీలు జరగనున్నాయి. ఈ పోటీలకు శీతల్ దేవి, శారీరక సామర్థ్యం ఉన్న జూనియర్ జట్టుకు ఎంపికైంది. ఈ జట్టులో పారా అథ్లెట్ అయిన శీతల్ చోటు దక్కించుకోవడం చరిత్రాత్మకం. శారీరక సామర్థ్యం ఉన్న జూనియర్ జట్టుకు ఎంపికైన మొదటి భారతీయ పారా ఆర్చర్‌గా కూడా ఆమె ఘనత సాధించింది. ఈ మేరకు శీతల్ సోషల్ మీడియాలో ఆనందం వ్యక్తం చేసింది. "నేను విలు విద్య ప్రారంభించినప్పుడు, నాకు ఒక కల వచ్చింది. ఏదో ఒక రోజు నేను ఉత్తమ ఆర్చర్లతో పోటీ పడాలనుకున్నాను. నేను నా శాయశక్తులా ప్రయత్నించాను. కానీ, నేను నా కలను ఎప్పుడూ వదులుకోలేదు. ప్రతి ఓటమి నుంచి నేను పాఠాలు నేర్చుకున్నాను. ఫలితంగా ఈ రోజు నా కల నిజమైంది" అని శీతల్ దేవీ పోస్టులో రాసుకొచ్చింది. హరియాణాలోని సోనిపట్‌లో రీసెంట్?గా జరిగిన జాతీయ ఎంపిక ట్రయల్స్‌లో 18ఏళ్ల శీతల్ పోటీ పడింది. దాదాపు 60 మందికి పైగా ఉత్తమ ఆర్చర్లతో పోటీపడిన ఆమె మూడో స్థానం దక్కించుకుంది. అర్హత రౌండ్‌లో ఆమె మొత్తం 703 పాయింట్లు (352 ం 351) సాధించింది. 15.75 అదనపు పాయింట్లతో తేజల్ మొదటి స్థానం, వైదేహి జాదవ్ 15 పాయింట్లతో రెండవ స్థానంలో నిలిచింది. 11.75 పాయింట్లతో శీతల్ మూడో స్థానంలో దక్కించుకుంది. మహారాష్ట్రకు చెందిన జ్ఞానేశ్వరి గాధే (11.5) నాలుగో స్థానంలో నిలిచింది.





## ప్రతీకా రావల్‌కు దక్కనున్న గౌరవం

025 మహిళల వన్డే వరల్డ్?కప్?లో భారత ఓపెనర్ ప్రతీకా రావల్ అద్భుతంగా రాణించింది. అయితే సెమీఫైనల్?కు ముందు బంగ్లాదేశ్?తో మ్యాచ్?లో గాయపడిన ప్రతీక జట్టుకు దూరమైంది. ఆమె స్థానంలో షెఫాలీ వర్మ జట్టులోకి వచ్చింది. దీంతో ఫైనల్ మ్యాచ్ అనంతరం ప్రతీకకు వరల్డ్?కప్ విన్నర్ మెడల్ ఇవ్వలేదు. . ఫైనల్ మ్యాచ్ దాకా జట్టులో ఉన్నవాళ్లకే మెడల్ అందిస్తారు. ఈ కారణంగానే ప్రతీకకు మెడల్ అందలేదు. దీంతో నెటిజన్లు అసంతృప్తి చెందారు. టోర్నీ ఆసాంతం ఆడిన ప్లేయర్?కు మెడల్ ఇస్తే బాగుండేది అన్న వాదనలు వినిపించాయి. అయితే తనకు కూడా ఐసీసీ వరల్డ్?కప్? విన్నర్ మెడల్ రానున్నట్లు ప్రతీక తాజాగా ఓ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో వెల్లడించింది. ఐసీసీ ఛైర్మన్ జైషా చొరవతో తనకు మెడల్ లభించనున్నట్లు చెప్పింది. అలాగే ఇటీవల ప్రధాని మోదీతో మీటింగ్?లో తాను మెడల్ ధరించి కనిపించింది. దీంతో ఆమెకు మెడల్ వచ్చేసిందేమో అని అంతా అనుకున్నారు. కొంతమంది మాత్రం అది టీమ్?మేట్ అమన్?జోత్ కౌర్? మెడల్ అని పోస్టులు షేర్ చేశారు. కానీ, ఈ మెడల్ సపోర్టింగ్ స్టాఫ్ మెంబర్?ది అని ప్రతీక తాజా ఇంటర్వ్యూలో పేర్కొంది. 'ఈ విషయంలో ఛైర్మన్ జై షా చొరవ తీసుకున్నారు. నాకు మెడల్ తీసుకురావడానికి ప్రయత్నాలు చేస్తున్నట్లు మా మేనేజర్?కు మెసేజ్ పంపారు. అలా ఎట్టకేలకు నేను నా మెడల్?ను పొందబోతున్నాను. ప్రస్తుతం సపోర్టింగ్ స్టాఫ్ మెడల్? ఇచ్చారు. ఈ మెడల్?ను తొలిసారి చూడగానే ఎమోషనల్ అయిపోయా, కళ్లలో నీళ్లు తిరిగాయి. నా మెడల్ రావడానికి కొంచెం టైమ్ పట్టొచ్చు. త్వరలోనే నేను దాన్ని అందుకుంటాను' అని ప్రతీకా రావల్ వెల్లడించింది.కాగా, ఈ టోర్నమెంట్?లో ప్రతీకా రావల్, స్మృతి మంధానతో కలిసి ఓపెనర్‌గా ఆడింది. ఆమె 6 ఇన్నింగ్స్‌లలోనే 1 సెంచరీ, 1 హాఫ్ సెంచరీ సహా 308 పరుగులు చేసింది. మొత్తం 37 ఫోర్లు, 4 సిక్సర్లు కొట్టింది. ఆమె అత్యధిక స్కోరు 122. దీంతో టోర్నమెంట్?లో అత్యధిక పరుగులు చేసిన నాలుగో బ్యాటర్?గా నిలిచింది. ఇక భారత్?లో స్మృతి తర్వాత ఎక్కువ పరుగులు బాదింది ప్రతీకనే. అయితే బంగ్లాదేశ్‌తో లీగ్ చివరి మ్యాచ్‌లో ఫీల్డింగ్ చేస్తుండగా మోకాలికి తీవ్ర గాయమైంది. దీంతో ఆమె జట్టుకు దూరమైంది. అయినా ఫైనల్? మ్యాచ్?కు ప్రతీక స్టేడియానికి వచ్చింది. డగౌట్? నుంచే టీమ్ఇండియా ప్లేయర్లను ప్రొత్సహించింది.రీసెంట్?గా దిల్లీలో మోదీను కలిసిన టీమ్ఇండియా జట్టులో ప్రతీక కూడా ఉంది. నడవలేని స్థితిలో ఉన్న ఆమె ప్రధాని దగ్గరకు వీల్ చైర్?లోనే వెళ్లింది. ఇక స్నాక్స్ టైమ్?లో ఆమె నడవలేదని గుర్తించిన మోదీ, స్వయంగా ఆమెకు ఫుడ్ అందించారు. ఇది అక్కడున్న వాళ్లందరినీ ఆకట్టుకుంది. ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్?గా మారింది.



## ఆస్ట్రేలియాపై అత్యధిక వికెట్లు తీసిన బౌలర్

**జస్‌ప్రీత్ బుమ్రాకు అరుదైన ఘనత**

టీమిండియా స్టార్ పేసర్ జస్‌ప్రీత్ బుమ్రా అరుదైన ఘనత సాధించాడు. టీ20ల్లో ఆస్ట్రేలియాపై అత్యధిక వికెట్లు తీసిన బౌలర్‌గా చరిత్ర సృష్టించాడు. నవంబర్ 6న క్వీన్స్‌లాండ్ వేదికగా ఆసీస్‌తో జరిగిన నాలుగో టీ20 మ్యాచ్‌లో ఓ వికెట్ పడగొట్టడం ద్వారా బుమ్రా ఈ ఘనత అందుకున్నాడు. ఈ క్రమంలో అతడు పాకిస్తాన్ మాజీ స్పిన్నర్ సయీద్ అజ్మల్ ను అధిగమించాడు.ఆసీస్‌తో జరిగిన టీ20 మ్యాచ్‌ల్లో అజ్మల్ 11 ఇన్నింగ్స్‌ల్లో 19 వికెట్లు తీశాడు. ఇక బుమ్రా 17 ఇన్నింగ్స్‌ల్లో 20 వికెట్లు సాదించాడు. ఈ జాబితాలో వీరిద్దరి తరువాతి స్థానాల్లో పాక్ ఆటగాడు మహ్మద్ అమీర్, న్యూజిలాండ్ స్పిన్నర్ మిచెల్ సాంట్నర్ ఉన్నారు.ఇక మ్యాచ్ విషయానికి వస్తే.. మొదట బ్యాటింగ్ చేసిన భారత్ నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 167 పరుగులు చేసింది. భారత బ్యాటర్లలో శుభ్‌మన్ గిల్ (46), అభిషేక్ శర్మ (28), శివమ్ దూబె (22), అక్షర్ పటేల్ (21 నాటౌట్) రాణించారు. ఆసీస్ బౌలర్లలో ఆడమ్ జంపా, నాథన్ ఎల్లిస్‌లు చెరో మూడు వికెట్లు తీశారు. జేవియర్ బార్ట్‌లెట్, మార్కస్ స్టోయినిస్ తలా ఓ వికెట్ సాధించారు.అనంతరం 168 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన ఆసీస్ 18.2 ఓవర్లలో 119 పరుగులకు ఆలౌటైంది. ఆసీస్ బ్యాటర్లలో మిచెల్ మార్ష్ (30), మాథ్యూ షార్ట్ (25) లు పర్వాలేనిపించగా.. జోష్ ఇంగ్లిష్ (12), టిమ్ డేవిడ్ (14), జోష్ ఫిలిప్ (10), గ్లెన్ మాక్స్‌వెల్ (2)లు విఫలం అయ్యారు. టీమ్ఇండియా బౌలర్లలో వాషింగ్టన్ సుందర్ మూడు వికెట్లు, అక్షర్ పటేల్, శివమ్ దూబెలు చెరో రెండు వికెట్లు తీశారు. వరుణ్ చక్రవర్తి, అర్ష్‌దీప్ సింగ్, జస్‌ప్రీత్ బుమ్రాలు తలా ఓ వికెట్ పడగొట్టారు. టీ20ల్లో ఆసీస్ పై అత్యధిక వికెట్లు తీసిన బౌలర్లు వీరే.. 1. జస్‌ప్రీత్ బుమ్రా (భారత్) %-% 20 వికెట్లు (17 ఇన్నింగ్స్‌ల్లో) 2. సయీద్ అజ్మల్ (పాకిస్తాన్) %-% 19 వికెట్లు (11 ఇన్నింగ్స్‌ల్లో) 3. మహ్మద్ అమీర్ (పాకిస్తాన్) %-% 17 వికెట్లు (10 ఇన్నింగ్స్‌ల్లో) 4. మిచెల్ సాంట్నర్ (న్యూజిలాండ్) %-% 17 వికెట్లు (12 ఇన్నింగ్స్‌ల్లో )

## రాబిన్ ఉతప్ప మెరుపు ఇన్నింగ్స్

క్రికెట్ అభిమానులను ఉర్రూతలూగించే మరో లీగ్, హాంగ్ కాంగ్ సిక్స్ 2025 టోర్నమెంట్ ఈ రోజు నుంచే మొదలైంది. ఈ టోర్నీలో భారత్-పాకిస్తాన్ జట్ల మధ్య జరిగిన తొలి మ్యాచ్ నువ్వా నేనా అన్నట్టు సాగింది. మాజీ క్రికెటర్ రాబిన్ ఉతప్ప మెరుపు ఇన్నింగ్స్ ఆడటంతో భారత్ 86 పరుగుల భారీ స్కోరు చేసింది. అయితే, వర్షం కారణంగా మ్యాచ్‌కి అంతరాయం ఏర్పడటంతో, డక్‌వర్త్ లూయిస్ పద్ధతి ద్వారా భారత్ జట్టు 2 పరుగుల స్వల్ప తేడాతో పాకిస్తాన్‌ను మరోసారి ఓడించి శుభారంభం చేసింది. హాంగ్ కాంగ్ సిక్స్ 2025 టోర్నమెంట్‌లో భారత్, పాకిస్తాన్ మధ్య జరిగిన మ్యాచ్‌తో టోర్నీ ప్రారంభమైంది. మాంగ్ కాక్‌లో జరిగిన ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచి భారత్ ముందుగా బ్యాటింగ్ చేసింది. భారత జట్టును రాబిన్ ఉతప్ప, భరత్ చిప్లి ఓపెనింగ్ చేశారు. వీరు కేవలం మొదటి 2 ఓవర్లలోనే 34 పరుగులు చేసి ధనాధన్ ఆరంభం అందించారు. రాబిన్ ఉతప్ప కేవలం 11 బంతుల్లో 28 పరుగుల మెరుపు ఇన్నింగ్స్ ఆడి మూడో ఓవర్‌లో అవుట్ అయ్యాడు. అతని తర్వాత వచ్చిన స్టూవర్ట్ బిన్నీ మొదటి బంతికే ఫోర్ కొట్టి, రెండో బంతికి అవుట్ అయ్యాడు. దినేష్ కార్తీక్ 6 బంతుల్లో 17 పరుగులు జోడించడంతో, భారత్ నిర్ణీత 6 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 86 పరుగుల భారీ స్కోరు సాధించింది. 87 పరుగుల లక్ష్యాన్ని ఛేదించడానికి బరిలోకి దిగిన పాకిస్తాన్ ఓపెనర్లు కూడా మంచి ఆరంభాన్ని ఇచ్చారు. పాకిస్తాన్ మొదటి ఓవర్‌లోనే 18 పరుగులు చేసింది. స్టూవర్ట్ బిన్నీ బౌలింగ్ చేసిన రెండో ఓవర్‌లో కేవలం 7 పరుగులు మాత్రమే ఇచ్చి కట్టడి చేయగలిగారు. మూడో ఓవర్‌లో షాబాజ్ నదీమ్ 16 పరుగులు ఇచ్చాడు. పాకిస్తాన్ 3 ఓవర్లలో ఒక వికెట్ నష్టానికి 41 పరుగులు చేసింది. సరిగ్గా అదే సమయంలో వర్షం రావడంతో మ్యాచ్‌కి అంతరాయం ఏర్పడింది. వర్షం తగ్గకపోవడంతో మ్యాచ్ ఫలితాన్ని డక్‌వర్త్ లూయిస్ పద్ధతి ద్వారా నిర్ణయించారు. ఈ పద్ధతి ద్వారా భారత్ జట్టు 2 పరుగుల తేడాతో విజేతగా నిలిచింది. ఈ టోర్నమెంట్‌లో భారత్‌కు ఇది తొలి విజయం. హాంగ్ కాంగ్ సిక్స్ 2025 టోర్నమెంట్‌లో మొత్తం 12 జట్లు పాల్గొంటున్నాయి.

## బంగ్లాదేశ్ మాజీ సెలెక్టర్ వల్లే కెరీర్ నాశనమైంది

**మంజురుల్ ఇస్లాం నన్ను లైంగికంగా వేధించాడు**

**తన కోరిక తీర్చకపోవడంతోనే అవకాశాలు రాలేదు**

**బంగ్లాదేశ్ మహిళా క్రికెటర్ సంచలన ఆరోపణలు**




బంగ్లాదేశ్ మహిళా క్రికెటర్ జహనారా ఆలమ్ సంచలన ఆరోపణలు చేసింది. బంగ్లాదేశ్ మాజీ సెలెక్టర్ మంజురుల్ ఇస్లాం తనను లైంగికంగా వేధించాడని ఆరోపించింది. ఆయన కోరిక తీర్చకపోవడంతోనే తన కెరీర్ నాశనమైందని చెప్పుకొచ్చింది. ఓ యూట్యూబ్ ఛానెల్ వేదికగా జహనారా ఆలమ్ చేసిన ఈ వ్యాఖ్యలు బంగ్లాదేశ్ క్రికెట్‌లో ప్రకంపనలు సృష్టించింది.'బంగ్లాదేశ్ క్రికెటర్‌గా నేను ఒకసారి కాదు.. చాలా సార్లు అసభ్యకరమైన ప్రతిపాదనలు ఎదుర్కొన్నా. మేం జట్టులో ఉన్నప్పుడు చాలా విషయాల గురించి మాట్లాడలేం. నిరసన కూడా తెలియజేసే అవకాశం ఉండదు. బంగ్లాదేశ్ బోర్డ్‌లోని చాలామంది సీనియర్ అధికారుల మద్దతు కోరడానికి ప్రయత్నించాను. మహిళా కమిటీ చైర్‌పర్సన్ నాదెల్ చౌదరి, బీసీబీ చీఫ్ ఎగ్జిక్యూటివ్ నిజాముద్దీన్ చౌదరి దృష్టికి కూడా తీసుకెళ్లా. కానీ ఎలాంటి ఫలితం దక్కలేదు. రెండో ప్రతిపాదన 2022 ప్రపంచకప్ సమయంలో మంజు భాయ్ లైంగికంగా వేధించాడు. ఈ విషయాన్ని బోర్డు దృష్టికి కూడా తీసుకెళ్లాను. అయితే వారు తాత్కలిక పరిష్కారాన్ని చూపేవారు. మా ప్రీ క్యాంప్ సమయంలో మంజురుల్ ఇస్లామ్ అసభ్యకరంగా తాకేవాడు. ఇతర మహిళా క్రికెటర్లతోనూ అతను ఇలాగే వ్యవహరించేవాడు. షేక్ హ్యాండ్ సమయంలోనూ అనుచితంగా ప్రవర్తించేవాడు. నా నెలసరి గురించి కూడా ఇబ్బందికరమైన ప్రశ్నలు వేసేవాడు.'అని జహనారా ఆలమ్ చెప్పుకొచ్చింది. బంగ్లాదేశ్ మహిళా కెప్టెన్.. యువ ప్లేయర్లపై చేయి చేసుకుంటుందని కూడా జహనారా ఆరోపించింది. ఈ ఆరోపణలను మంజురుల్ ఇస్లాంతో పాటు బీసీబీ ఖండించింది. జహనారా ఆలమ్ మానసిక స్థితి బాలేక గతంలో ఆటకు బ్రేక్ ఇచ్చిందని గుర్తు చేసింది. అయితే ఈ లైంగిక ఆరోపణలపై సమగ్ర దర్యాప్తు జరుపుతామని పేర్కొంది.

# విశ్వజి

## సిల్కీ మృదువైన పొడవాటి జుట్టు కావాలంటే ఈ నీటితో తలస్నానం చేయండి..

మీరు సిల్కీ మృదువైన మరియు మెరిసే జుట్టు కోసం చూస్తున్నట్లయితే, మీరు టీ లేదా టీతో మీ జుట్టును కడగడం వంటి ఇంటి నివారణను అనుసరించవచ్చు. ఇది అంతగా ప్రసిద్ధి చెందింది కానీ పెరుగుతున్న ప్రజాదరణ పొందింది. ఈ పురాతన అభ్యాసం జుట్టు రాలడాన్ని అరికట్టడానికి సహజమైన మరియు సంపూర్ణమైన విధానం. ఈ కథనంలో, ఆరోగ్యకరమైన, దృఢమైన జుట్టు కోసం టీ-ఇన్ఫ్యూజ్డ్ వాటర్‌ను ఉపయోగించడం వెనుక ఉన్న ప్రయోజనాలు మరియు పద్ధతుల గురించి తెలుసుకుందాం. చర్మ సంరక్షణలో గుమ్మడికాయను ఇలా ఉపయోగించండి, డౌటేలేదు మీ చర్మం మెరిసిపోతుంది. టీలో పోషకాలు టీ, బ్లాక్ టీ అయినా, గ్రీన్ టీ అయినా లేదా హెర్బల్ టీ అయినా, లెక్కలేనన్ని జీవరసాయన సమ్మేళనాలు మరియు యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి మీ జుట్టు పెరగడానికి చాలా సహాయపడతాయి. పాలీఫెనాల్స్ మరియు కాటెచిన్స్ వంటి ఈ సమ్మేళనాలు ఆక్సీకరణ ఒత్తిడి మరియు వాపుతో పోరాడే సామర్థ్యానికి ప్రసిద్ధి చెందాయి. ఈ రెండూ జుట్టు రాలడానికి దోహదం చేస్తాయి. అదనంగా, టీ విటమిన్లు మరియు విటమిన్ ఇ మరియు ఐరన్ వంటి ఖనిజాల మూలం. ఆరోగ్యకరమైన జుట్టు పెరుగుదలను నిర్వహించడంలో ఇది ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. జుట్టును కడుక్కోవడానికి టీ-ఇన్ఫ్యూజ్డ్ నీటిని క్రమం తప్పకుండా ఉపయోగించడం వల్ల విరిగిపోయే అవకాశం ఉన్న మృదువైన, తక్కువ పెళుసుగా ఉండే తంతువులు ఏర్పడతాయి. స్కాల్ప్ వాపును తగ్గిస్తుంది టీ వాటర్‌లోని యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు స్కాల్ప్‌ను ఉపశమనం చేస్తాయి మరియు జుట్టు రాలడానికి దోహదపడే అంతర్లీన సమస్యలను పరిష్కరిస్తాయి. చుండ్రు మరియు స్కాల్ప్ ఇన్ఫ్లమేషన్ వంటి పరిస్థితులు ఆరోగ్యకరమైన జుట్టు పెరుగుదలను నిరోధిస్తాయి. టీలోని యాంటీఆక్సిడెంట్లు మరియు ఓదార్పు లక్షణాలు సమతుల్య మరియు ఆరోగ్యకరమైన స్కాల్ప్ వాతావరణాన్ని నిర్వహించడానికి సహాయపడతాయి. జుట్టు పెరుగుదలకు సరైన పరిస్థితులను మెరుగుపరుస్తుంది. మీ జుట్టు సంరక్షణ దినచర్యలో టీ నీటిని ఎలా చేర్చుకోవాలి? బ్రూయింగ్ టీ: మీకు ఇష్టమైన టీని తయారు చేయడం ద్వారా ప్రారంభించండి. బ్లాక్ టీ, గ్రీన్ టీ మరియు చమోమిలే లేదా రేగుట వంటి హెర్బల్ టీలు ప్రముఖ ఎంపికలు. టీని చల్లబరచడం: బ్రూ చేసిన టీని గది ఉష్ణోగ్రతకు చల్లబరచడానికి అనుమతించండి. మీ జుట్టుకు లేదా తలకు నష్టం జరగకుండా ఉండటానికి వేడి టీని ఉపయోగించడం మానుకోండి. హెయిర్ రిన్స్: మీ జుట్టును షాంపూతో తలస్నానం చేసిన తర్వాత, చివరిగా టీ నీళ్లతో మీ జుట్టును శుభ్రం చేసుకోండి. దీన్ని మీ స్కాల్ప్‌కి సున్నితంగా మసాజ్ చేయండి మరియు చల్లటి నీటితో శుభ్రంగా కడిగే ముందు కొన్ని నిమిషాలు అలాగే ఉంచండి. అప్పుడు, జుట్టు దువ్వెన.



# మెట్టినింట విజయగాథ!



ఆడబిడ్డలకు 'పుట్టిల్లు అన్ని వేళలా స్వర్గం' అంటారు. మెట్టినింట షరతులు వర్తిస్తాయని జాగ్రత్తలు చెబుతారు. ఆ అమ్మాయికి పుట్టింటి ప్రేమ కన్నా మిన్నగా మెట్టినింట ఆదరణ లభించింది. అమ్మకూచిగా ఉన్నప్పుడు నాన్న ఆంక్షలతో ఆగిన నాట్యం.. భర్త ప్రోత్సాహంతో మళ్లీ జీవం పోసుకుంది. అత్తగారిచ్చిన ధైర్యంతో వెస్ట్రన్ నృత్యరీతులపై పట్టుసాధించింది. జుంబా ఆటతో హైదరాబాద్ నుంచి ఆల్ ఇండియాఫేమస్ అయ్యింది జుంబా విజయ. ఆశయ సాధనలో ఆనంద తాండవమాడుతున్న విజయ తుపురాని విజయగాథ ఇది.. మా పూర్వికులది విజయనగరం. మా తాతగారు ఉద్యోగరీత్యా జంషెడ్‌పూర్ వెళ్లి, అక్కడే స్థిరపడ్డారు. మా నానమ్మ కృష్ణవేణికి మ్యూజిక్ టీచర్‌గా మంచి పేరుంది. నేను ఆమె దగ్గరే కర్ణాటక సంగీతం నేర్చుకోవడం మొదలుపెట్టాను. అలా గాత్రంలో నా ప్రస్థానం ప్రారంభమైంది. ఓ రోజు టీవీ చూస్తూ డ్యాన్స్ చేస్తున్న నన్ను నానమ్మ గమనించింది. నా ఉత్సాహం గుర్తించి కూచిపూడి గురువు భాస్కరం గారి దగ్గర శిక్షణలో చేర్పించింది. మొదటి కోరిక.. మా చిన్న నానమ్మ హైదరాబాద్‌లో ఉండేది. తాను జవహర్ బాలభవన్‌లో కర్ణాటక గాత్ర సంగీతం నేర్పించేది. నేను వేసవి సెలవులకు ఆమె దగ్గరికి వచ్చేదాన్ని. బాలభవన్‌కు వెళ్లేదాన్ని. అక్కడే జానపద నృత్యంలో శిక్షణ తీసుకునేదాన్ని. ఇలా 1986 నుంచి 95 వరకు ప్రతి సంవత్సరం సమ్మర్ క్యాంప్‌లకు హాజరయ్యాను. ఆ సమయంలో ఆల్ ఇండియా రేడియో రికార్డింగ్ స్టూడియోలో కోరస్ పాడాను. దూరదర్శన్ కోసం జానపద నృత్యం చేశాను. ఆ రోజుల్లో హైదరాబాద్ నగరం చూశాక ఇక్కడికి రావాలి, ఇక్కడే ఉండాలి అనుకున్నాను. అప్పట్లో హైదరాబాద్ చాలా అందంగా, విశాలంగా ఉండేది. ఎలాగైనా ఈ నగరంలో బతకాలన్నది నా మొదటి కోరిక. బ్రేక్ డ్యాన్స్.. డ్యాన్స్ నేర్చుకోవడం నాన్నకు, బాబాయిలకు ఇష్టం ఉండేది కాదు. నానమ్మ సపోర్ట్‌తో నేర్చుకున్నాను. అయినా స్కూల్లో చదివే వరకే%ౌా% ఆ తర్వాత అన్నీ బంద్ అనేవాళ్లు.

కాలేజీ రోజుల్లో డ్యాన్స్ కొనసాగించాలని చాలా పోరాడాను. ఇంట్లో వద్దన్నారు. వాళ్ల మాట వినక తప్పలేదు. డిగ్రీలో అడుగుపెట్టగానే నా కాళ్లు కట్టేసినట్టు అనిపించింది. బీకామ్ చదువుతూనే ఒక స్కూల్లో టీచర్‌గా పనిచేశాను. ప్రాథమిక తరగతులకు సాంఘిక శాస్త్రంతోపాటు కంప్యూటర్ చెప్పేదాన్ని. స్కూల్ యాక్టివిటీస్ బాధ్యతలన్నీ నాకే ఇచ్చారు. మెట్టినింటి మంచితనం.. ఆర్మీలో 8వ డోగ్రా ఇన్‌ఫెంట్రీలో పనిచేసే (కల్నల్) శరత్‌తో 2003లో పెండ్లి అయింది. వాళ్లది అమలాపురం. హైదరాబాద్‌లో స్థిరపడ్డారు. అలా హైదరాబాద్‌లో జీవనం సాగించాలన్న చిన్ననాటి కల నా పెండ్లితో నిజమైంది. మెట్టినింట్లో అడుగుపెట్టాక నా జీవితమే మారిపోయింది. పుట్టింట్లో ఆడపిల్లల జీవితం తన ఇష్టాలకు తగ్గట్టుగా ఉంటుంది. అత్తవారింట్లో ఆంక్షల చట్రంలో ఇరుక్కుపోతుంది. కానీ, నా జీవితంలో వేరేలా ఉంది. ఓ రోజు %ౌా% 'కొరియోగ్రాఫర్ కావాలన్నది నా కల. డ్యాన్సంటే చాలా ఇష్టం. కానీ, మా ఇంట్లో సహకారం లేక నా ప్రయాణం ఆగిపోయింది' అని మా ఆయనతో చెప్పాను. 'హైదరాబాద్‌లోనే ఉంటున్నావు కదా.. నీకు ఇష్టమైన డ్యాన్స్ నేర్చుకోరాదు' అంటూ ఆయన నన్ను ప్రోత్సహించారు. దాంతో చెదరిన కలలు నిజం చేసుకునే అవకాశం వచ్చింది! మా ఆయనే నా ధైర్యం.. మా ఆయన ప్రోత్సాహంతో వెస్ట్రన్ డ్యాన్స్ నేర్చుకోవడానికి వెళ్తుంటే 'ఈవిడేమిటి? పెండ్లయింది. పిల్లలున్నారు. మన ఇంటావంటా లేనేలేదు' అని అత్తవారి తరఫు బంధువులు గొణిగేవాళ్లు. 'మీకెందుకు? పిల్లల్ని మంచిగా చూసుకుంటున్నది. మాకు ఇంత వండి పెడుతున్నది' అని మా అత్తగారు తన చెల్లెళ్లు, బంధువులను వారించేది. 'తన ఆనందం కోసం నేర్చుకుంటే.. తప్పేముంది? ఎందుకు ఆపాలి?' అని గొడవపడేది. మా చిన్నాన్న వాళ్లు కూడా వద్దన్నారు. మా ఆయన ప్రోత్సాహం, మా అత్తగారి మద్దతు దొరికాక నేనెందుకు భయపడాలి. వద్దన్నా నేర్చుకున్నాను. జుంబారే.. ఒక డ్యాన్స్ నేర్చుకున్న తర్వాత మరో డ్యాన్స్ నేర్చుకుంటూపోయాను. సల్సా, బచాట, హిప్‌హాప్, కాంటెంపరరీ, ఆఫ్రో, రెగథాన్, వాల్‌కింగ్, బెల్లీ ఇలా.. 17 రకాల వెస్ట్రన్ డ్యాన్స్‌లు నేర్చుకున్నాను. కొరియోగ్రాఫర్ కావాలన్న నా కోరిక కాలేజీలో అడుగుపెట్టాక ఆవిరైంది. పెండ్లి తర్వాత ఆ కలా నిజమైంది. ఆస్ట్రేలియా నుంచి వచ్చినవాళ్లు 2011లో హైదరాబాద్‌లో జుంబా శిక్షణ నిర్వహించారు. ఆ డ్యాన్స్ ఫార్మ్ కూడా నేర్చుకున్నాను. రెండు నెలల తర్వాత జుంబా ట్రైనర్‌గా కెరీర్ మొదలుపెట్టాను. నిజానికి.. జుంబా డ్యాన్స్ కాదు. ఎరోబిక్స్ లాంటిదే! సాధారణంగా దీనికి వెస్ట్రన్ మ్యూజిక్ వాడతారు. మనవాళ్లు బాలీవుడ్ పాటలు వాడటం వల్ల చాలామంది డ్యాన్స్ అనుకుంటారు. జుంబా అంటే ఎవరికీ తెలియని రోజుల్లోనే నేను నేర్చుకున్నాను. ఇప్పుడు జుంబా పేరు చెబితే ఎవరికైనా నేను గుర్తుకొస్తాను. ఏడేండ్లలో అయిదు వేల మందికిపైగా శిక్షణ ఇచ్చాను. 2023లో తొమ్మిది నగరాల్లో వర్క్‌షాప్స్ నిర్వహించాను. జుంబాను నాకు నేర్పిన వాళ్లు చెప్పిన ఫార్మాట్‌లో 2017 వరకు నేర్పాను. ఆ తర్వాత నేనే ఒక కొత్త ఫార్మాట్ డిజైన్ చేసి ఫిట్‌నెస్ ట్రైనింగ్ ఇస్తున్నాను. ఈ ఫిట్‌నెస్ గురించి వచ్చే వార్తల్లో నా ఫొటోలు చూసి మా అత్తగారు మురిసిపోతారు. ఒకప్పుడు డ్యాన్స్ వద్దన్న బాబాయే నా పేరు పత్రికల్లో చూసి గర్వపడుతున్నారు. కొన్ని విజయాలు మనుషుల ఆలోచనల్ని మారుస్తాయి. ఆ మార్పు మా బంధువుల్లో చూశాను. ఆశలకు ప్రపంచమే సరిహద్దు.. జిమ్‌లో చేసే వర్కవుట్స్‌కు అనుగుణంగా డ్యాన్స్ స్టెప్స్ డిజైన్ చేశాను. మా ఫిట్‌నెస్ సెంటర్‌కు కొందరు మోకాళ్ల నొప్పులతో వస్తుంటారు. బ్యాక్ పెయిన్, అప్పర్ బాడీ పెయిన్‌తో బాధపడేవాళ్లూ వస్తుంటారు. వాళ్లందరికీ ఒకే రకమైన పద్ధతిలో స్వాష్, హ్యాండ్ మూవ్‌మెంట్స్ చేయిస్తే సమస్యలు వస్తాయి. అలాగని ఆ వర్కవుట్లకు దూరంగా ఉంటే ఆరోగ్య సమస్యల నుంచి బయటపడలేరు. కాబట్టి వాళ్లకు కష్టం కాకుండా, సమస్యలు పోయేలా వర్కవుట్స్ చేయించాలి. అందుకోసమే నేను కొత్త విధానంలో డ్యాన్స్ డిజైన్ చేశాను. వీటితో మంచి ఫలితాలు వస్తున్నాయి. నేను డిజైన్ చేసిన డ్యాన్స్ ఫార్మాట్‌కి జుంబా పేరుకు బదులు అని పేరు పెట్టాను. డ్యాన్స్ ఫిట్‌నెస్ హై ఇంటెన్సిటీ ఇంటర్వెల్ ట్రైనింగ్ అన్నమాట! భారతీయ నగరాల్లో దీనికి ప్రాచుర్యం కల్పిస్తూ ఫిట్‌నెస్ ట్రైనర్స్‌కి శిక్షణ ఇస్తున్నాను. ఈ డ్యాన్స్‌ని ప్రపంచవ్యాప్తం చేయాలన్నది ఇప్పుడు నా ముందున్న లక్ష్యం.

## చర్మ సంరక్షణలో గుమ్మడికాయను ఇలా ఉపయోగించండి

### డౌటేలేదు మీ చర్మం మెరిసిపోతుంది.

గుమ్మడికాయ చాలా గుణాలను కలిగి ఉన్న కూరగాయ, కానీ చాలా తక్కువగా ఇష్టపడతారు. మీరు కూడా గుమ్మడికాయ తినడం ఇష్టం లేకుంటే, మీరు దానిని మీ సౌందర్య చికిత్స లేదా చర్మ సంరక్షణ కోసం ఉపయోగించవచ్చు. గుమ్మడి కూర తింటే బోరింగ్ గా అనిపిస్తుందా? అయితే ఈ విధంగా మీరు దీన్ని సౌందర్య చికిత్సలో ఉపయోగించవచ్చు. గుమ్మడికాయతో చర్మాన్ని జాగ్రత్తగా చూసుకోండి. గుమ్మడికాయ అందరికీ తెలిసిన కూరగాయ. అయితే, ఈ కూరగాయలను ఇష్టపడే వారు చాలా తక్కువ మంది ఉన్నారు. గుమ్మడికాయ కూర చేసేటప్పుడు ప్రజలు తరచుగా దాని గింజలను పారేస్తారు, బహుశా గుమ్మడి గింజలు అనేక సౌందర్య ప్రయోజనాలను కలిగి ఉన్నాయని వారికి తెలియకపోవచ్చు. అవును, మీరు సరిగ్గా చదువుతున్నారు. బ్యూటీ ట్రీట్‌మెంట్‌లో గుమ్మడి గింజలు ఎలా ప్రభావవంతంగా ఉంటాయో తెలుసుకుందాం. బ్యూటీ ట్రీట్‌మెంట్ కోసం గుమ్మడికాయను ఎలా ఉపయోగించాలి? గుమ్మడికాయ ఫేస్ మాస్క్ మీరు గుమ్మడికాయ పురీకి కొన్ని చుక్కల తేనె మరియు పాలు జోడించడం ద్వారా ఫేస్ మాస్క్ తయారు చేసుకోవచ్చు, ఇది చర్మాన్ని పునరుజ్జీవింపజేయడంలో సహాయపడుతుంది. గుమ్మడికాయలో ఎంజైమ్‌లు మరియు ఆల్ఫా హైడ్రాక్సీ యాసిడ్‌లు పుష్కలంగా ఉంటాయి, ఇవి చర్మాన్ని మెల్లగా ఎక్స్‌ఫోలియేట్ చేసి మెరుస్తూ ఉంటాయి. ఈ మాస్క్ వేసుకునే ముందు, ముఖాన్ని శుభ్రం చేసి 15-20 నిమిషాల పాటు అలాగే ఉంచి, తర్వాత గోరువెచ్చని నీటితో కడగాలి. 30 సం.తర్వాత కుంభరాశిలో శని సూర్య శుక్ర కలయికతో త్రిగ్రహ యోగం: జాక్‌పాట్ కొట్టేదెవరు? గుమ్మడికాయ బాడీ స్క్రబ్ గుమ్మడికాయను ఉపయోగించే మరొక మార్గం ఏమిటంటే, గుమ్మడికాయ పురీని బ్రౌన్ షుగర్ మరియు ఆలివ్ ఆయిల్‌తో కలిపి బాడీ స్క్రబ్‌గా ఉపయోగించడం. బ్రౌన్ షుగర్ మరియు గుమ్మడికాయ కలిసి వాటి సహజ ఎంజైమ్‌లతో చర్మాన్ని సున్నితంగా ఎక్స్‌ఫోలియేట్ చేస్తాయి. ఆలివ్ ఆయిల్ చర్మాన్ని లోతుగా తేమ



చేస్తుంది, మృదువుగా మరియు కాంతివంతంగా చేస్తుంది. గుమ్మడికాయ ఫేషియల్ టోనర్ గుమ్మడికాయ ఫేషియల్ టోనర్‌ను తయారు చేయడానికి, గుమ్మడికాయ గుజ్జులో కొన్ని చుక్కల విచ్ హాజెల్ మరియు లావెండర్ ఎసెన్షియల్ ఆయిల్‌లను జోడించడం ద్వారా ప్రారంభించండి. గుమ్మడికాయలలో యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి, ఇవి ఫ్రీ రాడికల్స్‌తో పోరాడటానికి మరియు మంటను తగ్గించడంలో సహాయపడతాయి, అయితే మంత్రగత్తె హాజెల్ సహజ ఆస్ట్రింజెంట్‌గా పనిచేస్తుంది, రంధ్రాలను బిగించి, చర్మంలో నూనె ఉత్పత్తిని సమతుల్యం చేస్తుంది. లావెండర్ ఎసెన్షియల్ ఆయిల్ ఓదార్పు సువాసనను జోడిస్తుంది. గుమ్మడికాయ టోనర్‌ని ఉపయోగించడానికి, కాటన్ ప్యాడ్ సహాయంతో ముఖానికి అప్లై చేయండి. గుమ్మడికాయ హెయిర్ మాస్క్ నోరూరించే గుమ్మడికాయ హెయిర్ మాస్క్ పొడి మరియు దెబ్బతిన్న జుట్టును పునరుద్ధరించగలదు. క్రీమీ హెయిర్ ట్రీట్‌మెంట్ చేయడానికి, గుమ్మడికాయ పురీని పెరుగు మరియు ఒక టీస్పూన్ కొబ్బరి నూనెతో కలిపి అప్లై చేయండి. గుమ్మడికాయలో విటమిన్ ఎ మరియు సి పుష్కలంగా ఉన్నాయి, ఇవి జుట్టు పెరుగుదలను ప్రోత్సహిస్తాయి మరియు జుట్టు కుదుళ్లను బలోపేతం చేస్తాయి. పెరుగు ప్రోటీన్ మరియు తేమను జోడిస్తుంది, అయితే కొబ్బరి నూనె దెబ్బతిన్న జుట్టును కండిషన్ మరియు రిపేర్ చేయడంలో సహాయపడుతుంది. తడి జుట్టుకు మాస్క్‌ని అప్లై చేసి, 30 నిమిషాల పాటు అలాగే ఉంచి, ఆపై షాంపూ చేసి, మృదువుగా, మెరిసే జుట్టు కోసం మామూలుగా కండిషన్ చేయండి. గుమ్మడికాయ పెదవి స్క్రబ్ గుమ్మడికాయతో చేసిన లిప్ స్క్రబ్ సహాయంతో, పొడి మరియు పగిలిన పెదాలను వదిలించుకోవచ్చు. తీపి మరియు స్పైసి ఎక్స్‌ఫోలియేటింగ్ చికిత్స కోసం గుమ్మడికాయ పురీని గ్రాన్యులేటెడ్ చక్కెర మరియు కొద్దిగా దాల్చిన చెక్కతో కలపండి. స్క్రబ్‌ని మీ పెదవులపై వృత్తాకార కదలికలో నెమ్మదిగా మసాజ్ చేయండి, తద్వారా మృత చర్మ కణాలు తొలగిపోయి లోపల మృదువైన చర్మం కనిపిస్తుంది. గోరువెచ్చని నీటితో స్క్రబ్‌ను కడగాలి, ఆపై అదనపు తేమ మరియు రక్షణ కోసం లిప్ బామ్‌ను వర్తించండి.

# మార్కెట్

## బ్యాంకుపై ఆర్‌బీఐ భారీ జరిమానా.. మార్కెట్లో స్టాక్ క్రాష్.. నిరాశ..



దేశంలోని బ్యాంకింగ్ రెగ్యులేటర్ సెంట్రల్ బ్యాంక్ ఆర్బీఐ కఠిన పనితీరును కొనసాగిస్తూనే ఉంది. నిబంధనల ఉల్లంఘనను క్షమించేదే లేదని తన వరుస చర్యలతో చెప్పకనే చెబుతోంది. కొన్ని రెగ్యులేటరీ నిబంధనలను పాటించనందుకు బ్యాంక్ ఆఫ్ ఇండియాపై 1.4 కోట్ల రూపాయల జరిమానా విధించినట్లు భారతీయ రిజర్వ్ బ్యాంక్ బుధవారం తెలిపింది. ఆర్బీఐ చర్యలు నేడు బ్యాంక్ ఆఫ్ ఇండియా షేర్లలో అల్లకల్లోలం కొనసాగింది. ఇంట్రాడేలో బ్యాంక్ స్టాక్ ధర 8.52 శాతం పతనమైన తర్వాత రూ.128.25కి పడిపోయాయి. ఇన్వెస్టర్లు ప్రస్తుతం ఆర్బీఐ చర్యల కారణంగా కంపెనీ పనితీరుపై ఓ కన్నేసి ఉంచుతున్నారు. %=దీ× దీవషం%: బ్యాంకింగ్ వ్యవస్థపై భారీగా ఫిర్యాదులు.. %=దీ×% అంబుడ్స్‌మన్ డేటాలో కీలక విషయాలు ఇదే క్రమంలో రిజర్వు బ్యాంక్ మరో ప్రైవేటు బ్యాంకింగ్ సంస్థపై కూడా చర్యలు తీసుకుంది. బంధన్ బ్యాంక్ తన సూచనలు పాటించనందుకు ఆర్బీఐ రూ.29.55 లక్షలు జరిమానాగా విధించింది. 'డిపాజిట్‌లపై వడ్డీ రేటు', 'బ్యాంకుల్లో కస్టమర్ సర్వీస్', 'రుణాలపై వడ్డీ రేటు' మరియు క్రెడిట్ ఇన్ఫర్మేషన్ కంపెనీల నియమాలు, 2006 నిబంధనల ఉల్లంఘనకు సంబంధించిన ఆర్‌బీఐ ఆదేశాలను పాటించనందుకు బ్యాంక్ ఆఫ్ ఇండియాపై పెనాల్టీ విధించబడింది. ఇదే క్రమంలో ఎన్‌బీఎఫ్‌సీపై ఇండోస్టార్ క్యాపిటల్ ఫైనాన్స్ లిమిటెడ్‌పై కూడా చర్యలు తీసుకుంది. రిజర్వు బ్యాంక్ ఆదేశాల ప్రకారం 2016లో మోసాలను పర్యవేక్షించటం, కేవైసీ ఆదేశాల్లోని కొన్ని నిబంధనలను పాటించనందుకు రూ.13.60 లక్షల పెనాల్టీ విధించినట్లు రిజర్వు బ్యాంక్ ప్రకటించింది. పైన పేర్కొన్న అన్ని సందర్భాల్లోనూ రెగ్యులేటరీ సమ్మతిలో లోపాల కోసం జరిమానాలు విధించబడ్డాయి.

## సీక్రెట్ సక్సెస్ ఫార్ములా చెప్పిన గౌతమ్ అదానీ..!!



ముంబైలో జరిగిన ప్రైవేటు కార్యక్రమంలో పాల్గొన్న బిలియనీర్ గౌతమ్ అదానీ తన బాల్యాన్ని గుర్తుచేసుకున్నారు. అహ్మదాబాద్‌లోని ఒక సాధారణ కుటుంబంలో జన్మించిన ప్రముఖ వ్యాపారవేత్త గౌతమ్ అదానీ కూడా తన విజయానికి దోహదపడిన వ్యాపార మంత్రాలను పంచుకున్నారు. ముంబైలోని వజ్రాల వ్యాపారంలో 4 ఏళ్లు పనిచేసిన అదానీ తన 19వ ఏట మహానగరంలో స్థిరపడ్డాడు. అతి తన జీవితాన్ని ఊహించని మలుపు తిప్పిందని పెద్ద కలలతో దేశ ఆర్థిక రాజధానికి వచ్చిన గౌతమ్ అదానీ పేర్కొన్నారు. 1985 ఎన్నికల తర్వాత రాజీవ్ గాంధీ ప్రధాని కావటంతో దిగుమతుల నిబంధనల సరళీకృతం చేయబడ్డాయి. చిన్న పరిశ్రమలకు అవసరమైన పాలిమర్ దిగుమతి చేసుకుని 23వ ఏట అదానీ ప్రారంభించారు. రాబోయే మూడింటిలో దశాబ్దాల తర్వాత ప్రపంచ దేశాలు భారత్‌కు తలుపులు తెరుస్తాయని అదానీ పేర్కొన్నారు. %హ్‌శీషిని ౖశీఎవస%: రాకెట్ లాగా మారిన మినీరత్న స్టాక్.. ఒకే ఒక్క ఆర్డర్‌తో పరుగులు.. అదానీ సక్సెస్ ఫార్ములాలు.. – మీ విజయం ఎంత పెద్దదో, మీ లక్ష్యం అంత పెద్దదిగా ఉండాలని అదానీ అంటుంటారు. విజయానికి నిజమైన కొలమానం మీ విజయాల్లో కాదు, మీ విజయాలతో వచ్చే ప్రతికూలతలను అధిగమించే సామర్థ్యంలో ఉంటుందని సక్సెస్ మంత్రాలో చెప్పారు. – ప్రపంచం సంక్లిష్టమైనది. సరళత సూత్రంపై విక్రయించడం సులభం. సరళత లక్ష్యం అయితే, సంక్లిష్టతను నిర్వహించగల సామర్థ్యం కూడా. ఇది మిమ్మల్ని ఇతరుల నుంచి వేరు చేస్తుందని అదానీ చెబుతుంటారు. లోతులేని ఒడ్డున నివసించే వారి కంటే లోతైన నీటిలో నావిగేట్ చేయడానికి మిమ్మల్ని మంచి పోరాట యోధునిగా చేస్తుందని అంటారు. – భారత్ వంటి వేగంగా అభివృద్ధి చెందుతున్న దేశం డైనమిక్ మోడల్‌కు అనువైన విధానం అవసరమని అన్నారు. వ్యూహాత్మక భేదం మూలాలు తరచుగా బుకిష్ జ్ఞానం, పాశ్చాత్య-కేంద్రీకృత నమూనాల పరిమితులను గుర్తించడంలో ఉంటాయి. పుస్తకాలు, సాహిత్యం నుంచి ఆలోచనలను పొందడం చాలా ముఖ్యమని అన్నారు. అయితే ఇవి ప్రభావితం చేయగల గొప్ప సామర్థ్యాన్ని కలిగి ఉన్న ప్రభావవంతమైన కథకుల అభిప్రాయాలని గుర్తుంచుకోవాలని అదానీ అన్నారు. %+శీశ్రీస ఞ్వ%: ఆకాశాన్ని తాకిన గోల్డ్ రేటు.. రేటు చూసి కేకలు వేస్తున్న పసిడి ప్రియులు.. – ఎదిగే సమయంలో తరచుగా ఎదురయ్యే విమర్శలను తట్టుకునే సామర్థ్యం అవసరం. మీరు ఎంత ఎత్తుకు ఎదుగుతున్నారో, విమర్శలను ఎదుర్కోవడానికి మిమ్మల్ని మీరు సిద్ధం చేసుకోవాలని అదానీ అన్నారు. ఇది పురోగతికి ఆటంకం కలిగించడానికి బదులుగా, మీరు తప్పుగా అర్థం చేసుకోవడానికి సిద్ధంగా ఉండాలి. ఇది అంతర్గత బలాన్ని పెంపొందించుతుంది. ఇది తీవ్రమైన వ్యతిరేకత ఎదురైనప్పటికీ మీ నమ్మకాలకు కట్టుబడి ఉండే శక్తిని ఇస్తుందన్నారు. – ఎల్లప్పుడూ వినయంగా ఉండాలని అదానీ పేర్కొన్నారు. వినయం గొప్ప ధర్మం, దాని సహాయంతో మీరు ప్రతిదీ సాధించవచ్చు. వినయం అంటే మీ గురించి తక్కువ ఆలోచించడం కాదు. కానీ మీ గురించి కొంచెం తక్కువగా ఆలోచించడం అని అర్థం. నిజమైన నాయకత్వం అనేది ఒకరి స్వంత విజయాలను గుర్తించడంలో ఉంది. ఇదే క్రమంలో అదానీ తన తల్లిదండ్రుల నుంచి ప్రేరణ పొందినట్లు పేర్కొన్నారు. తమ ఇంటికి మూల స్తంభం అమ్మేనని గౌతమ్ అదానీ చెప్పారు. ఉమ్మడి కుటుంబాన్ని గట్టిగా నిలబెట్టిందన్నారు. మా పెద్ద కుటుంబాన్ని కలిసి ఉంచాలనే ఆమె నిబద్ధత నాకు కుటుంబ విలువలు, నమ్మకాలకు పునాది వేసిందని పేర్కొన్నారు. తన తండ్రి మంచి వ్యాపారవేత్త అని ఆ రోజుల్లో కేవలం మాటపై నమ్మకంతో వ్యాపారం చేసేవారని అన్నారు.

## ఆకాశాన్ని తాకిన గోల్డ్ రేటు..

### రేటు చూసి కేకలు వేస్తున్న పసిడి ప్రియులు..

నిన్న రేటు తగ్గి ఊరటనిచ్చిన పసిడి ధరలు.. నేడు అమాంతం పెరిగాయి. దీంతో అసలు బంగారం ధరలు తగ్గుతాయా లేక మరింత పెరుగుతాయా అనే అయోమయంలో కొనుగోలుదారులు ఉన్నారు. నేడు 100 గ్రాముల ధర ఏకంగా రూ.2,700 పెరిగింది. దేశంలోని వివిధ నగరాల్లో నేటి రిటైల్ 22 క్యారెట్ల గోల్డ్ ధర 10 గ్రాములకు రూ.250 పెరిగింది. చెన్నైలో రూ.61,350, ముంబైలో రూ.60,600, ఢిల్లీలో రూ.60,750, కలకత్తాలో రూ.60,600, బెంగళూరులో రూ.60,600, కేరళలో రూ.60,600, వడోదరలో రూ.60,650, ఇదే క్రమంలో 24 క్యారెట్ల పసిడి ధర 10 గ్రాములకు నిన్నటి కంటే రూ.270 పెరుగుదలను నమోదు చేసింది. దీంతో ప్రముఖ నగరాల్లో పెరిగిన నేటి రిటైల్ విక్రయ ధరలను పరిశీలిస్తే.. చెన్నైలో రూ.66,930, ముంబైలో రూ.66,110, ఢిల్లీలో రూ.66,260, కలకత్తాలో రూ.66,110, బెంగళూరులో రూ.66,110, కేరళలో రూ.66,110, వడోదరలో రూ.66,160, జైపూరులో రూ.66,260, లక్నోలో రూ.66,260, నాశిక్ లో రూ.66,140, మైసూరులో రూ.66,110, అయోధ్యలో రూ.66,260, నోయిడాలో రూ.66,260, గురుగ్రాములో రూ.66,260గా ఉన్నాయి. తెలుగు రాష్ట్రాల్లోని నగరాలైన విజయవాడ, గుంటూరు, నెల్లూరు, తిరుపతి, అనంతపురం, కాకినాడ, విశాఖ, గుంటూరు, కడప, హైదరాబాద్, ఖమ్మం, కరీంనగర్, నిజాంబాద్, వరంగల్‌లలో 22 క్యారెట్ల పసిడి ధర రూ.60,600గా ఉండగా.. 24 క్యారెట్ల గోల్డ్ రేటు రూ.66,110గా కొనసాగుతోంది. ఇదే క్రమంలో ఏపీ, తెలంగాణలోని నగరాల్లో వెండి ధరను పరిశీలిస్తే.. కేజీకి ధర రూ.1,800 పెరిగి రూ.80,000 వద్ద విక్రయించబడుతోంది.

# నిధులు అందుబాటులో ఉన్నా నిర్లక్ష్యమా

## అధికారులత తీరుపై డిప్యూటి సిఎం పవన్ అసహనం



అమరావతి,నవంబరు7 : తన శాఖలోని ఇంజనీరింగ్ అధికారుల పని తీరుపై డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అసంతృప్తి వ్యక్తం చేశారు. నిధులు అందుబాటులో ఉన్నప్పటికీ.. పనులు ఆశించినంత వేగంగా జరగడం లేదంటూ అధికారులను నిలదీశారు. మంగళగిరిలోని క్యాంపు కార్యాలయంలో పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, అటవీ శాఖ ఇంజనీరింగ్ అధికారులతో పవన్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా పల్లె పండగ 2.0, అడవి తల్లి బాట పనుల పురోగతి, జల్ జీవన్ మిషన్, స్వమిత్వ పథకం సహా ప్రధాన కార్యక్రమాల అమలు స్థితిపై పవన్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. గ్రామీణ రహదారుల నిర్మాణం, పర్యవేక్షణ కోసం త్వరలో జియో రూరల్ రోడ్ మేనేజ్మెంట్ సిస్టమ్‌ను ప్రవేశపెడతామని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. ప్రాథమిక దశలో అడవి తల్లి బాట ప్రాజెక్టును ఈ కొత్త టెక్నాలజీకి అనుసంధానం చేస్తామని వెల్లడించారు. ఇక సాస్కీ నిధులతో ప్లలె పండగ 2.0 అమలు జరుగుతుందని తెలిపారు. ఈ నెల 17వ తేదీ నుంచి క్షేత్రస్థాయి పర్యటనలు చేపట్టి జల్ జీవన్ మిషన్ మరియు స్వమిత్వ పనులను స్వయంగా పర్యవేక్షిస్తానన్నారు. మార్చి నాటికి కోటి స్వమిత్వ కార్డులు ప్రజలకు పంపిణీ చేస్తామని పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. అలాగే సుమారు 761 గిరిజన గ్రామాలను అనుసంధానించే 662 రహదారుల నిర్మాణానికి 1,158 కోట్లు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. మరో 2,123 కోట్ల సాస్కీ నిధులతో 4,007 కిలోమీటర్ల గ్రామీణ రహదారులు, గోకులాలు మరియు డ్రైన్ల నిర్మాణ పనులు చేపట్టనున్నట్లు ప్రకటించారు.

# వెలిగొండ అసంపూర్తిపై మంత్రి ఆవేదన

### గతంలో ప్రాజెక్ట్ జాతికి అంకితం అంటూ జగన్ మోసం

### ఫీడర్ కెనాల్‌ను పరిశీలించిన మంత్రి నిమ్మల

ఒంగోలు,నవంబరు7 : వెలిగొండ ప్రాజెక్టు నిర్మాణానికి 1996లో సీఎం చంద్రబాబు భూమి పూజ చేశారని, 30 ఏళ్లుగా ప్రాజెక్టు నిర్మాణం జరగడంపై ముఖ్యమంత్రి ఆవేదన వ్యక్తం చేస్తున్నారని ఇరిగేషన్ శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు చెప్పారు. ప్రతి 15 రోజులకి ఒక సారి సీఎం చంద్రబాబు ప్రాజెక్టు నిర్మాణంపై రివ్యూ చేస్తున్నారని, 2026 కల్లా వెలిగొండ ప్రాజెక్టు నిర్మాణం పూర్తి చేస్తాం అని చెప్పారు. నేడు ఇటీవల మొంథా తుపాను కారణంగా దెబ్బతిన్న వెలిగొండ ఫీడర్ కెనాల్‌ను ఇరిగేషన్ నిపుణుల బృందంతో కలిసి ఆయన పరిశీలించారు. ప్రాజెక్టు పెండింగ్ పనులపై అధికారులు, ఏజెన్సీల ప్రతినిధులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. పూర్తి కాని వెలిగొండ ప్రాజెక్టును వైఎస్ జగన్ జాతికి అంకితం అంటూ ప్రకాశం జిల్లా ప్రజల్ని మోసం చేశారని ఆయన విమర్శించారు. ఆయకట్టు రైతులకు నీరందించే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం పని చేస్తోందని మంత్రి నిమ్మల చెప్పుకొచ్చారు. మొంథా తుఫాన్ కారణంగా దెబ్బతిన్న వెలిగొండ ఫీడర్ కెనాల్‌ను ఇరిగేషన్ నిపుణుల బృందంతో కలిసి మంత్రి నిమ్మల ఈరోజు పరిశీలించారు. ప్రాజెక్టు పెండింగ్ పనులపై అధికారులు, ఏజెన్సీల ప్రతినిధులతో మంత్రి సమీక్షా సమావేశం నిర్వహించారు. జంట సొరంగాల్లోకి వచ్చిన నీటిని తొలగించే పనులను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. భవిష్యత్తులో వచ్చే వరదలను దృష్టిలో పెట్టుకుని, ఫీడర్ కెనాల్ సీసీ వాల్ లైనింగ్ నిర్మాణం డిజైన్స్ అప్రూవల్ చేయాలని సూచించారు. ఫీడర్ కెనాల్ లైనింగ్, 3 కి.మీ పొడవున రిటైనింగ్ వాల్ నిర్మాణ పనుల కోసం రూ.456 కోట్లతో టెండర్లు పిలిచాం అని, ఈ నెలలో ఫీడర్ కెనాల్ పనులు మొదలు పెట్టబోతున్నాం అని మంత్రి నిమ్మల తెలిపారు. వెలిగొండ ప్రాజెక్టు పూర్తి చేసేందుకు పగలు, రాత్రి పనులు జరుగుతున్నాయి. వెలిగొండ నిర్మాణం పూర్తి కాకుండానే గత ప్రభుత్వంలో వైఎస్ జగన్ ప్రారంభించారు. తల్లినీ, చెల్లిని మోసం చేసిన ఆయనకి ప్రకాశం జిల్లా ప్రజల్ని మోసం చెయ్యడం లెక్కకాదు. జగన్ చర్యలు హాస్యాస్పదం. జగన్ మానసిక పరిస్థితి విచిత్రంగా ఉంది. జగన్ ప్రభుత్వంలో నిర్వాసితులకు ఒక్కరూపాయి కూడా ఇవ్వలేదు. హంద్రీనివా రాయలసీమకి జీవనాడి. 2025లోనే హంద్రీనివా ప్రాజెక్టు పూర్తి చేశాం' అని మంత్రి నిమ్మల గుర్తు చేశారు.

# వ్యోమగామి శిక్షణకు ఎంపికైన నిడదవోలు యువతి

### 2029లో అంతరిక్ష యాత్రకు సిద్ధమవుతున్న కైవల్య

### ఫ్లోరిడాలో నాలుగేళ్ల పాటు కొనసాగనున్న శిక్షణ

అమరావతి,నవంబర్ 7 : ఏపీకి చెందిన ఓ యువతి అరుదైన ఘనతను సొంతం చేసుకుంది. అంతరిక్షంలోకి అడుగుపెట్టే తన కలను సాకారం చేసుకునే దిశగా కీలక మైలురాయిని దాటింది. తూర్పుగోదావరి జిల్లా నిడదవోలుకు చెందిన కుంచల కైవల్య రెడ్డి, అమెరికాలో నిర్వహించే ప్రతిష్ఠాత్మక వ్యోమగామి శిక్షణకు ఎంపికైంది. ఫ్లోరిడాలోని 'టైటాన్స్ స్పేస్ ఇండస్ట్రీస్' ఆధ్వర్యంలో జరిగే ఈ శిక్షణ కోసం ప్రపంచవ్యాప్తంగా 36 దేశాల నుంచి వేలాది మంది పోటీ పడగా, కేవలం 150 మంది మాత్రమే అర్హత సాధించారు. వారిలో కైవల్య రెడ్డి ఒకరిగా నిలవడం విశేషం. ఈ శిక్షణ నాలుగేళ్ల పాటు కొనసాగనుంది. దీనిని విజయవంతంగా పూర్తి చేసిన వారు 2029లో అంతరిక్ష యాత్రకు వెళ్లనున్నారు. ఈ యాత్రలో భాగంగా వ్యోమగాములు భూమి నుంచి 300 కిలోమీటర్ల ఎత్తులో కక్ష్యలో పరిభ్రమించనున్నారు. మొత్తం 5 గంటల పాటు సాగే ఈ మిషన్‌లో సుమారు 3 గంటల పాటు జీరో గ్రావిటీలో గడుపుతారు. కైవల్యకు నాసా మాజీ వ్యోమగామి, 224 రోజులు అంతరిక్షంలో గడిపిన విలియం మెక్‌ఆర్థర్, బ్రెజిల్ తొలి వ్యోమగామి మార్కోస్ పోంటెస్ వంటి ప్రముఖ నిపుణులు శిక్షణ ఇవ్వనున్నారు. కైవల్య రెడ్డి తండ్రి కుంచాల శ్రీనివాసరెడ్డి, నిడదవోలు మండలం సమిశ్రగూడెంలో పంచాయతీ కార్యదర్శిగా పనిచేస్తున్నారు. ఆమె తల్లి విజయలక్ష్మి గృహిణి. తనకు చిన్నప్పటి నుంచే అంతరిక్షం, ఖగోళ శాస్త్రంపై ఆసక్తి ఉండేదని కైవల్య తెలిపింది. భవిష్యత్తులో జర్మనీలో ఆస్ట్రోఫిజిక్స్ చదివి ఖగోళ శాస్త్రవేత్త కావాలన్నదే తన లక్ష్యమని పేర్కొంది. 17 ఏళ్లకే ఈ ఘనత సాధించిన కైవల్య, గతంలోనూ తన ప్రతిభను చాటుకుంది. 2023లో నాసా ఆధ్వర్యంలో జరిగిన 'అంతర్జాతీయ ఎయిర్ అండ్ స్పేస్ ప్రోగ్రాం' కు కూడా ఎంపికైంది. ఆ కార్యక్రమంలో భాగంగా ఆమె అమెరికాలోని అలబామాలో 15 రోజుల పాటు శిక్షణ పొందింది. సైన్స్ పట్ల ఆమెకున్న ఆసక్తి, పట్టుదలే ఈ అరుదైన అవకాశాలను అందిస్తున్నాయని పలువురు అభినందిస్తున్నారు.

# రైతులపై జగన్‌కు అకస్మాత్తు ప్రేమ

### మంత్రి ఆనం రామనారాయణరెడ్డి విమర్శ

ఒంగోలు,నవంబరు7 : వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత, వైఎస్ జగన్‌పై మంత్రి దేవాదాయ శాఖామంత్రి ఆనం రామనారాయణరెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు.శుక్రవారం ప్రకాశం జిల్లా పర్యటనలో ఆయన మాట్లాడుతూ.. జగన్‌కు రైతులపై అకస్మాత్తుగా ప్రత్యేకమైన ప్రేమ పుట్టుకొచ్చిందని ఎద్దేవా చేశారు. జగన్ అధికారంలో ఉన్న సమయంలో ఒక్క రైతుని కూడా ఆయన పరామర్శించలేదు. మొంథా తుఫాను ఎదుర్కొనేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు అహర్నిశలు శ్రమించారు. తుఫాను సమయంలో ప్రభుత్వం చక్కగా పని చేసిందని ప్రజలంతా ప్రశంసిస్తున్నారు. అయితే ఉనికి కోల్పోతానన్న భయంతో వైఎస్ జగన్ అసత్య ఆరోపణలు చేస్తున్నారు అని అన్నారు. ప్రతిపక్ష నేత అర్హత కూడా జగన్ సంపాదించుకోలేక పోయారని ఆనం విమర్శించారు. ప్రభుత్వం పని చేయకపోతే అసెంబ్లీలోకి వచ్చి చర్చించాలన్నారు. జగన్ ప్రభుత్వంలో చేసిన పనులు, కూటమి ప్రభుత్వం చేస్తున్న పనులు అసెంబ్లీలో చర్చిస్తే ప్రజలకు స్పష్టత వస్తుందని తెలిపారు మంత్రి ఆనం.. వైఎస్ జగన్ పార్టీలో గెలిచిన పది మంది ఎమ్మెల్యేలను ప్రజలు కూడా మర్చిపోయారని వ్యాఖ్యానించారు. ఇప్పుడు కొత్త జిల్లాలు, కొత్త రెవెన్యూ డివిజన్ల ఏర్పాటు విషయంలో మంత్రి వర్గ ఉపసంఘం పని చేస్తోందని తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు జిల్లాల ఏర్పాటుపై ముఖ్యమంత్రి చంద్రబాబు తుది నిర్ణయం తీసుకుంటారని ఆయన చెప్పారు.

# 'హైడ్రోజన్ బాంబ్' పేలిందా?



హర్యానా శాసనసభ ఎన్నికలు ముగిసిన తర్వాత భారత రాజకీయాల్లో తీవ్ర కలకలం. కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ 'హైడ్రోజన్ బాంబ్' పేరుతో బిజెపిపై ఓటు చోరీ ఆరోపణలు చేశారు. ఈ ఆరోపణలు దేశవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. ప్రఖ్యాత మీడియా ఛానెల్స్ ఈ విషయంపై తీవ్రంగా స్పందించాయి. దేశీయ, విదేశీ మీడియా కవరేజ్ ఈ ఆరోపణల లోతును తెలియజేస్తోంది. ఎన్నికల కమిషన్‌పైనా ప్రశ్నలు లేవనెత్తారు. రాహుల్ గాంధీ ఆరోపణలు తీవ్రమైనవి. హర్యానాలో 25 లక్షల నకిలీ ఓట్లతో బిజెపి గెలిచిందని చెప్పారు. ఓటరు జాబితాల్లో డూప్లికేట్‌లు, తప్పు చిరునామాలు, నకిలీ ఫోటోలు ఉన్నాయని పేర్కొన్నారు. ఒకే ఫోటోతో 22 ఎంట్రీలు, బ్రెజీలియన్ మోడల్ ఫోటోను ఉపయోగించి స్వీటీ, సీమ, సరస్వతి వంటి పేర్లు పెట్టారని ఆరోపించారు. ఈ మహిళ ఫోటో 10 పోలింగ్ బూత్‌ల్లో కనిపించిందని, అక్కడ కాంగ్రెస్ ఓడిపోయిందని చెప్పారు. ఒకే నియోజకవర్గంలో 100 ఓటర్ కార్డులు ఒకే ఫోటోతో ఉన్నాయని హైలైట్ చేశారు. మరో మహిళ ఫోటో 223 సార్లు కనిపించిందని తెలిపారు. జిల్లా పర్యాటక గైడ్లు వీడియో స్ట్రీమింగ్ సేవలు లైఫ్ స్టైల్ టెక్నాలజీ ట్రెండ్స్ స్థానిక ఈవెంట్ టిక్కెట్లు క్రీడా వార్తలు వార్తాపత్రిక చందా జాతీయ వార్తలు తెలంగాణ వార్తలు కెరీర్ కౌన్సెలింగ్ ఒక ఇంట్లో 501 మంది ఓటర్లు, ఉత్తరప్రదేశ్ నుంచి వచ్చినవారికి ఓటు హక్కు కల్పించారని ఆరోపణ. ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్, ప్రధాని మోడీ, అమిత్ షా మధ్య సంప్రదింపులు జరిగాయని కూడా చెప్పారు. ఎగ్జిట్ పోల్స్‌లో కాంగ్రెస్ గెలుపు అంచనా వచ్చినా, ఫలితాలు బిజెపికి ఎక్కువని గుర్తు చేశారు. హర్యానా సిఎం నాయబ్ సింగ్ సైనీ ఏర్పాట్ల వార్తలు, బిజెపి గెలవబోతుంది అన్న వీడియోను రుజువుగా చూపించారు. పోస్టల్ ఓటింగ్‌లో అసాధారణ తేడాలు, 8 నియోజకవర్గాల్లో స్వల్ప తేడాతో ఓడిపోవడం, మొత్తం 22,779 ఓట్ల తేడాతో పరాజయం – ఇవన్నీ 'ఆపరేషన్ సర్కార్ చోరీ'లో భాగమని ఆరోపించారు. దేశీయ మీడియా ఈ ఆరోపణలపై తీవ్రంగా స్పందించింది. ఎన్‌డిటివి ఎడిటర్ రవిష్ కుమార్ రాహుల్ గాంధీ ఆరోపణలు భారత ప్రజాస్వామ్యానికి ముప్పు. 25 లక్షల నకిలీ ఓట్లు అంటే ప్రతి 8 మందిలో ఒకరు నకిలీ. ఎన్నికల కమిషన్ ఈ ఆరోపణలకు సమాధానం చెప్పాలి అని కామెంట్ చేశారు. ఇండియా టుడే చానెల్‌లో రజత్ శర్మ 'హైడ్రోజన్ బాంబ్' పేరు భయపెట్టేలా ఉంది. కానీ ఆధారాలు రుజువైతే, ఇది ఎన్నికల వ్యవస్థపై పెద్ద ప్రశ్న. బిజెపి ఖండన తప్పుడు మాత్రమే కాదు, విచారణ కావాలి అని మండిపడ్డారు. టైమ్స్ నౌ డిబేట్‌లో అర్నబ్ గోస్వామీ రాహుల్ ఓటు చోరీ ఆరోపణలు ఎక్కువ, ఆధారాలు తక్కువ అని అన్నారు. కానీ బ్రెజిల్ మోడల్ ఫోటో విషయం ఆసక్తికరం. ఎక్స్‌పోజ్ చేయాలి అని ప్రశ్నించారు. ఎబిపి న్యూస్‌లో ప్రణబ్ రాయ్ 'కాంగ్రెస్ ఘన విజయాన్ని ఓటమిగా మార్చారు. ఎన్నికల కమిషన్ బిజెపి సాథీభావం చూపిందా? 35 లక్షల ఓట్లు తొలగించారని ఆరోపణ తీవ్రమైంది' అని అన్నారు. రిపబ్లిక్ టివిలో అర్ణబ్ మళ్లీ 'రాహుల్ వైఫల్యాలను కవర్ చేసుకోవడానికి ఎన్నికల కమిషన్‌ను టార్గెట్ చేస్తున్నారు. కానీ నకిలీ ఓట్ల ఆధారాలు వెరిఫై అవుతే, దేశానికి షాక్' అని హెచ్చరించారు. సిఎన్ఎన్ –న్యూస్18 లో రాఘవ్ బాపట్ల 'పోస్టల్ ఓటింగ్ అసాధారణత్వం, ఒక ఇంట్లో 501 ఓటర్లు ఇవి రిగ్గింగ్ సంకేతాలు. సుప్రీం కోర్టు జోక్యం చేసుకోవాలి అని సూచించారు.టెక్నాలజీ గాడ్జెట్లు జిల్లా వార్తలు కెరీర్ గైడ్ రాష్ట్ర వార్తలు రాశిఫలాల క్యాలెండర్లు వీడియో స్ట్రీమింగ్ సేవలు కరెంట్ అఫైర్స్ పుస్తకాలు క్రైమ్ ఇన్వెస్టిగేషన్ కోర్సులు వార్తల సబ్‌స్క్రిప్షన్ క్రీడా వార్తలు విదేశీ మీడియా కూడా ఈ ఆరోపణలను పట్టుకుని చర్చించింది. బిబిసి న్యూస్‌లో సౌమ్యా గుప్తా రాహుల్ గాంధీ చేసిన హైడ్రోజన్ బాంబ్ వ్యాఖ్యలు భారత ఎన్నికల సమగ్రతలో ఉన్న పగుళ్లను బహిర్గతం చేశాయి. హర్యానాలో 25 లక్షల నకిలీ ఓట్లు బయటపడటంతో, ఎన్నికల కమిషన్ (ఇసిఐ) తటస్థతపై ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఇది మోడీ ప్రజాస్వామ్య ప్రతిఛాయను ప్రపంచవ్యాప్తంగా దెబ్బతీయవచ్చు అని కామెంట్ చేసింది. అల్ జజీరాలో మెహ్దీ హసన్ 'హర్యానాలో బిజెపి నకిలీ ఓటర్ల ద్వారా విజయాన్ని దొంగిలించిందని కాంగ్రెస్ ఆరోపించింది. రాహుల్ బ్రెజిలియన్ మోడల్ ఫోటోలతో నకిలీ ఐడిల ఆధారాలను చూపించారు. అంతర్జాతీయ పరిశీలన అవసరమయ్యే కుంభకోణం. భారత ఎన్నికల కమిషన్ కాదా అని ప్రశ్నించారు. రాయటర్స్ రిపోర్ట్‌లో 'ఆపరేషన్ సర్కార్ చోరి'లో ప్రధాని మోడీ, సిఇసి కుట్రపూరితంగా వ్యవహరించారని గాంధీ ఆరోపించారు. ఎగ్జిట్ పోల్స్ కాంగ్రెస్ గెలుస్తుందని అంచనా వేసింది. కానీ బిజెపి స్వల్ప ఓట్ల తేడాతో విజయం సాధించింది. నకిలీల ద్వారా 125% ఓటర్ల ద్రవ్యోల్బణం ప్రజాస్వామ్యంపై ఎర్ర జెండాలు ఎగురవేస్తోంది' అని పేర్కొన్నారు. న్యూస్ వీక్ మ్యాగజైన్‌లో 'హర్యానాలో బిజెపి విజయంపై రాహుల్ గాంధీ హెచ్–బాంబ్' పేల్చారు. 25 లక్షల బోగస్ ఓట్లను ఆరోపిస్తున్నారు. యుపి వలసదారుల నుండి జీరో అడ్రస్ ఇళ్ల వరకు, ఆరోపణలు వ్యవస్థాగత మోసాన్ని చిత్రీకరిస్తున్నాయి. ఇసిఐ పారదర్శకంగా స్పందించాలి' అని విశ్లేషించారు. గార్డియన్ పేపర్‌లో భారత ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ హర్యానా ఎన్నికల్లో ఓట్ల రిగ్గింగ్ జరిగిందని పేలుడు ఆరోపణలు చేస్తున్నారు. 100 కార్డులలో ఒక ఫోటో ఆధారాలతో, ఈ 'హైడ్రోజన్ బాంబు' ఎన్నికల సంస్కరణల కోసం పిలుపులను రేకెత్తించవచ్చు' అని రాశారు. సిఎన్ఎన్ ఇంటర్నేషనల్‌లో క్రిస్టియన్ అమపోర్ 'హర్యానా ఎన్నికల వివాదం భారతదేశ ఓటింగ్ వ్యవస్థలోని దుర్బలత్వాలను హైలైట్ చేస్తుంది. వీడియోలు, డేటా మద్దతుతో గాంధీ వాదనలు మోడీ పాలనలో న్యాయాన్ని సవాలు చేస్తున్నాయి. గ్లోబల్ వాచ్‌డాగ్‌లు దర్యాప్తు చేయాలి' అని అన్నారు. ఫారిన్ పాలసీ మ్యాగజైన్‌లో 'నకిలీ ఓటర్లపై రాహుల్ బహిర్గతం 5.2 లక్షల నకిలీలు, 98 వేల తప్పుడు చిరునామాలు బిజెపి 2024 హర్యానా విజయాన్ని ప్రశ్నిస్తుంది. నిరూపిస్తే, అది ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్యంపై విశ్వాసాన్ని తగ్గిస్తుంది' అని విశ్లేషణ చేశారు. ఈ మీడియా కామెంట్స్ ఆరోపణల లోతును తెలియజేస్తున్నాయి. దేశీయ ఛానెల్స్ రాజకీయ డిబేట్‌లకు దారి తీశాయి. విదేశీ మీడియా భారత ప్రజాస్వామ్యాన్ని అంతర్జాతీయ స్థాయిలో ప్రశ్నిస్తోంది. బిజెపి ఈ ఆరోపణలను 'తప్పుడు, ఆధారరహితం' అని ఖండించింది. కేంద్రమంత్రి కిరణ్ రిజిజు రాహుల్ తన వైఫల్యాలను దాచుకోవడానికి ఎన్నికల వ్యవస్థను అసత్యాలతో ఆరోపిస్తున్నారు' అని చెప్పారు.కానీ మీడియా ఆధారాలపై దృష్టి పెట్టింది. రాహుల్ చూపిన వీడియోలు, డేటా రిపోర్టులు విశ్వసనీయమని చాలా చానెల్స్ అభిప్రాయపడ్డాయి. ఎన్నికల కమిషన్ ఇప్పటివరకు సమాధానం చెప్పలేదు. ఇది వివాదాన్ని మరింత పెంచుతోంది. ఈ ఘటన భారత ఎన్నికల వ్యవస్థపై పెద్ద ప్రశ్నలు లేవనెత్తుతోంది. నకిలీ ఓట్లు, డూప్లికేట్ ఐడిలు ఎలా జరిగాయి? ఎన్నికల కమిషన్ స్వతంత్రమా? ఎగ్జిట్ పోల్స్‌తో ఫలితాల మధ్య తేడా ఎందుకు ఈ ప్రశ్నలకు సమాధానాలు రావాలి. రాహుల్ ఆరోపణలు నిజమైతే, ఎన్నికల సంస్కరణలు అవసరం. తప్పితే, కాంగ్రెస్ విశ్వసనీయతపై ప్రశ్నలు. ఇది రాజకీయాల్లో కొత్త అధ్యాయానికి దారి తీస్తుంది. ప్రజాస్వామ్యం బలపడాలంటే, పారదర్శకత ముఖ్యం. ఈ 'హైడ్రోజన్ బాంబ్' పేలుడు దేశాన్ని మేల్కొల్పాలి.

# స్వాతంత్ర్య పోరాటంలో రణనినాదంగా వందేమాతరం

### ప్రతి ఒక్కరూ వందేమాతరం గీతాన్ని ఆలపించాలి

### జనసేన అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సూచన

అమరావతి,నవంబర్ 7 : భారత స్వాతంత్ర్య సంగ్రామంలో యావత్ దేశాన్ని ఏకతాటిపై నడిపించిన 'వందేమాతరం' గేయం స్ఫూర్తిని భావితరాలకు అందించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని జనసేన అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. ఈ చారిత్రక గేయం రచించి శుక్రవారంతో 150 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా దేశవ్యాప్తంగా ప్రతి ఒక్కరూ దీనిని ఆలపించాలని ఆయన పిలుపునిచ్చారు. బంకిమ్ చంద్ర చటర్జీ రచించిన వందేమాతరం గేయం, కశ్మీరు నుంచి కన్యాకుమారి వరకు స్వాతంత్ర్య పోరాటంలో ఒక రణనినాదంలా పనిచేసిందని పవన్ కొనియాడారు. సమరయోధులకు మనోబలాన్ని, దేశ ప్రజలకు ఉద్యమ స్ఫూర్తిని అందించిందని గుర్తుచేశారు. ఈ గేయం ప్రాముఖ్యతను, దాని ఘన చరిత్రను నేటి తరానికి తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ చారిత్రక సందర్భాన్ని పురస్కరించుకుని ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా ఒకే సమయంలో ఈ గేయాన్ని ఆలపించాలని నిర్ణయించిందని ఆయన వివరించారు. "శుక్రవారం ఉదయం 10 గంటలకు మనమందరం వందేమాతరం గేయాన్ని ఆలపిద్దాం. మన స్వాతంత్ర్య పోరాట స్ఫూర్తిని సజీవంగా నిలుపుకుందాం" అని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు.

# మార్పుకు న్యూయార్క్ నాంది

ప్రపంచ దేశాల్లో మార్పు తథ్యం అనిపిస్తున్నది. అమెరికాలో భారతీయ మూలాలున్న నాయకులు కీలక రాజకీయ పదవులు అధిరోహిస్తున్న నేపథ్యంలో ఇది మరింత బలపడుతోంది. ఇటీవలి ఎన్నికల్లో పలువురు భారతీయ- అమెరికన్లు విజయాలు సాధించడం, అమెరికాలో 44 లక్షలకు పైగా ఉన్న భారతీయ వంశీయుల రాజకీయ ప్రభావం పెరుగుతున్నదనే సంకేతాలు ఇస్తోంది. అత్యంత ప్రధానంగా న్యూయార్క్ నగర మేయర్ ఎన్నికలలో జోహ్రాన్ మమ్దాని విజయం సాధించి నగర మేయర్‌గా బాధ్యతలు స్వీకరించనున్నారు. 34 ఏళ్ల వయసులో, ఒక శతాబ్దం తరువాత న్యూయార్క్‌కు అత్యంత యువ మేయర్‌గా ఆయన నిలవనున్నారు. ఉగాండా భారతీయ మూలాల తల్లిదండ్రులకు జన్మించిన మమ్దాని, గృహ వసతి, వలసదారుల హక్కులు, ప్రజారవాణా వంటి అంశాలపై పనిచేసినందుకు సిద్ధపడుతున్నారు. ఇన్వెస్టిగేషన్ కోర్సులు జిల్లా వార్తలు అంతర్జాతీయ వార్తలు వీడియో స్ట్రీమింగ్ సేవలు వార్తల సబ్‌స్క్రిప్షన్ టెక్నాలజీ ట్రెండ్స్ ఆఫ్ బీట్ కంటెంట్ ప్రయాణ ప్యాకేజీలు వార్తా యాప్ ప్రీమియం బ్రేకింగ్ న్యూస్ అలర్ట్స్ ప్రపంచంలో ఏది తప్పుగా జరుగుతోంది? ఏ అన్యాయానికి పరిష్కారం అవసరం? ఏ కథ లోకానికి చెప్పడం లేదు?' అన్న అంశాలపై జోహ్రాన్ చర్చించారు. ఆ విశ్లేషణలను వింటూ పెరిగిన వాడు ఇప్పుడు ప్రపంచమంతా తన వైపు తిప్పుకునేంత ఎత్తు ఎదిగారు. అమెరికా గడ్డపై న్యూయార్క్ పట్టణ మేయర్‌గా తొలిసారి ఓ సోషలిస్టుగా ఎన్నికై తన పేరును చరిత్ర పుటల్లో లిఖించాడు. జోహ్రాన్ చిన్నవయస్సులోనే సమకాలీన అంశాలను విశ్లేషించే వారు. మతతత్వశక్తులపై నిరసనలు తెలియచేసారు. భారత్‌లో రామ్ మందిర్ నిర్మాణాన్ని తీవ్రంగా వ్యతిరేకించారు, గాజాలోని ముస్లింలపై దాడులను నిరసన వ్యక్తం చేసారు. జోహ్రాన్ 1991లో ఉగాండాలోని కంపాలలో జన్మించారు. తల్లి మీరానాయర్, తండ్రి మహ్మద్ మమ్దానీ. ఇద్దరూ భారతీయులే. మీరా బాలీవుడ్ చిత్రరంగంలో అవార్డులు కొల్లగొట్టిన ప్రముఖ చిత్రాలు 'సలాం బాంబే', 'మాన్‌సూన్ వెడ్డింగ్' వంటి సినిమాలని తెరకెక్కించారు. మరిన్ని కనుగొనండి సినిమా టిక్కెట్లు జిల్లా పర్యాటక గైడ్లు కరెంట్ అఫైర్స్ పుస్తకాలు వ్యాపార వార్తల సబ్‌స్క్రిప్షన్ సంపాదకీయ వ్యాసాలు కెరీర్ కౌన్సెలింగ్ లైఫ్ స్టైల్ వార్తా సేవలు సినిమా వార్తలు క్రీడా వార్తలు సిఎం ఈ కుటుంబం జోహ్రాన్‌కి ఐదేళ్లప్పుడు దక్షిణాఫ్రికాకి వెళ్లి, ఆ తరువాత న్యూయార్క్ నగరంలో స్థిరపడ్డారు. బాల్యం నుండి న్యూయార్క్ వీధుల్లో పెరిగిన జోహ్రాన్ ఎన్నోసార్లు వివక్షని ఎదుర్కొన్నాడు. ఆ సందర్భాన్ని ఒకసారి ఆయన ఇలా చెప్పారు. 'నా స్నేహితుడు ఒకసారి నన్ను 'మీరు సనాతనవాదులు కారు' అని చెప్పాడు. జోహ్రాన్ బదులిస్తూ మేము బుద్ధిమంతులం, తెలివిపరులమని తెలియజేసారు. మా కుటుంబంలో ప్రార్థన ఉంది. కవిత్వమూ ఉంది. మా ఇంట్లో ఉర్దూ గజల్స్ ఉంటాయి. ఆఫ్రికన్ జానపద కథలు వినిపిస్తాయి' అని చెప్పాడు. ఎన్నో చేదు అనుభవాలు అతనికి ఎదురయ్యాయి. 'తనని ఇంతటి శక్తిమంతుడిగా తీర్చిదిద్దింది అమ్మానాన్నే' అని జోహ్రాన్ గర్వంగా చెబుతారు. 'వలస వెతలు, బాల కార్మికులు, గుర్తింపు, సంస్కృతి వంటి ఇతివృత్తాలను అద్భుతంగా తెరకెక్కించిన తల్లి పెంపకంలో తాను ఉన్నతంగా ఎదిగానని జోహ్రాన్ ఒక ఇంటర్వ్యూలో చెప్పారు. మరోసారి తన తల్లి గురించి ఆయన ఇలా అన్నారు. 'హ్యారీ పోర్టర్ లాంటి సినిమాలని ఏ మంచి దర్శకుడైనా రూపొందిస్తారు. మరిన్ని కనుగొనండి ఇ-పేపర్ యాక్సెస్ వీడియో స్ట్రీమింగ్ సేవలు జిల్లా వార్తలు క్రీడా వార్తలు రాష్ట్ర వార్తలు కరెంట్ అఫైర్స్ పుస్తకాలు బ్రేకింగ్ న్యూస్ అలర్ట్స్ ఈ-పేపర్ యాక్సెస్ ప్రయాణ ప్యాకేజీలు ఫోటోగ్రఫీ పరికరాలు సినిమా టిక్కెట్లు జాతీయ వార్తలు సినిమా వార్తలు లైఫ్ స్టైల్ ఉత్పత్తులు వీడియో స్ట్రీమింగ్ సేవలు కెరీర్ కౌన్సెలింగ్ కెరీర్ గైడ్ రాష్ట్ర వార్తలు ఆఫ్ బీట్ కంటెంట్ వ్యాపార వార్తల సబ్‌స్క్రిప్షన్ కానీ అమ్మ తీసిన చిత్రాలు కేవలం ఆ వ్యక్తులు, వాళ్ల బాధలను పట్టించుకునే వ్యక్తులకు మాత్రమే సాధ్యం. సమాజంలో వివక్షకు గురవుతున్న వర్గాలపట్ల నా తల్లిదండ్రీ నిలబడడం నిజంగా నాకు గర్వకారణం. వాళ్లు చెప్పిన కథలు గ్లామర్‌గా ఉండవు. అవి సృజనాత్మకతని, విలువైన విషయాలు, ప్రపంచం చూడని కథలని ఎత్తి చూపుతాయి. వాటి శక్తిని అర్థం చేసుకోవడం అంటే ప్రజా విధానాన్ని అర్థం చేసుకోవడమే అని నా అభిప్రాయం' అని చెబుతున్న జోహ్రాన్, తల్లిదండ్రుల సంరక్షణలో క్రియాశీలకమైన భావజాలంతో పెరిగారు. ప్రపంచంలో నెలకొన్న అసమానతలని చిన్నప్పటి నుండి అతను అవగతం చేసుకోవడం మొదలుపెట్టారు. జోహ్రాన్ మాటల్లో చెప్పాలంటే 'కళ', 'క్రియాశీలత' వేరు కాదని నేర్పించారు' అంటారు.




# అనసూయ త్రీసమ్ రొమాంటిక్ సాంగ్!?

ఒక్కసారిగా అనసూయ మళ్ళీ హాట్ టాపిక్ అయింది. అందుకు ప్రధాన కారణం ఓ వీడియో సాంగ్. ప్రభుదేవా, రాయ్ లక్ష్మీ, అనసూయ భరద్వాజ్ ముఖ్య పాత్రల్లో నటిస్తున్న తాజా చిత్రం 'వోల్ఫ్' మళ్లీ వార్తల్లో నిలిచింది. 2023 ఆగస్టులో టీజర్‌ను విడుదల చేసిన ఈ చిత్ర బృందం, ఇన్నాళ్ల విరామం తర్వాత తాజాగా ఓ కొత్త అప్డేట్ ఇచ్చింది. తాజాగా విడుదలైన "సాసా సాసా" అనే తమిళ లిరికల్ వీడియో సాంగ్ ప్రస్తుతం సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారింది. ఈ పాటలో ప్రభుదేవా తన సొగసైన డ్యాన్స్ మూవ్స్‌తో ఆకట్టుకుంటూ కనిపిస్తారు. ఓ ఇంట్లో ఒంటరిగా ఉన్న హీరో జీవితంలో ముగ్గురు అందమైన యువతులు ఒక్కొక్కరిగా ప్రవేశించడం, వారంతా చాటుగా మొబైల్‌లో వీడియోలు తీయడం, హీరోను ఆటపట్టించడం వంటి రొమాంటిక్ సన్నివేశాల మధ్య ఈ పాట సాగుతుంది. మెలోడీకి తోడు స్టైలిష్ విజువల్స్, ప్రభుదేవా ఎనర్జిటిక్ డ్యాన్స్ ఫ్యాన్స్‌కి స్పెషల్ ట్రీట్‌గా మారాయి. ఇప్పటికే ఈ త్రీసమ్ రొమాంటిక్ సాంగ్ యువతలో విపరీతంగా వైరల్ అవుతోంది. ప్రెజెంటేషన్‌లో ఉన్న క్లాస్ టచ్, సంగీతంలో ఉన్న మోడర్న్ బీట్‌లు ప్రేక్షకులను ఆకర్షిస్తున్నాయి. అయితే అనసూయ భరద్వాజ్ ఇలాంటి సాంగ్‌లో నటించడం కొంతమందిని ఆశ్చర్యపరిచింది. ఆమె ఓ తాంత్రికురాలి పాత్రలో కనిపించబోతున్నారని, ఆ రోల్ హర్రర్%–%రోమాన్స్ మిక్స్‌గా ఉంటుందని సమాచారం. అయినా, నెటిజన్లు "ఇలాంటి పాత్రలో అనసూయ ఎందుకు నటించింది?" అంటూ సోషల్ మీడియాలో విభిన్న కామెంట్లు చేస్తున్నారు. కొంతమంది ఆమెపై వ్యంగ్యంగా ట్వీట్లు చేస్తుండగా, మరికొందరు మాత్రం ఆమె కొత్త ప్రయోగాన్ని మెచ్చుకుంటున్నారు. ఏదేమైనా, "సాసా సాసా" పాటతో ఈ సినిమా మీద మళ్లీ చర్చ మొదలైంది. వినూ వెంకటేష్ దర్శకత్వంలో రూపొందిన 'వోల్ఫ్' చిత్రం ప్రభుదేవా కెరీర్‌లో 60వ సినిమాగా నిలవబోతోంది. సందేశ్ నాగరాజు, సందేశ్ ఎన్ సంయుక్తంగా నిర్మించిన ఈ చిత్రం త్వరలోనే తమిళంతో పాటు తెలుగు మరియు ఇతర భాషల్లో విడుదల కానుంది.




## క్లైమాక్స్ సినిమాకి గుండెకాయ

యూనిక్ కాన్సెప్ట్‌లు చేస్తాడని విష్ణు విశాల్‌కి పేరుంది. రాక్షసన్, ఎఫ్.ఐ.ఆర్., మట్టికుస్తీ సినిమాలు ఆయనకు మంచి పేరు తీసుకొచ్చాయి. తన సినిమాలను తెలుగు ప్రేక్షకులకు కూడా చేరవేయడానికి ఎప్పుడూ చొరవ చూపిస్తుంటారు. ఇప్పుడు ఆయన నుంచి ఆర్యన్ సినిమా రాబోతోంది. ఇది ఒక థ్రిల్లర్. సెల్వ రాఘవన్, శ్రద్ధా శ్రీనాథ్, మానస చౌదరి వంటి స్టార్ కాస్ట్ ఇందులో ఉన్నారు. గత వారం ఈ సినిమా రిలీజ్ కావాల్సింది. అయితే మాస్ జాతర, బాహుబలి ఎపిక్ రావడంతో వాయిదా వేశారు. కానీ ఈ సినిమా తమిళంలో ఇప్పటికే విడుదలైంది. సినిమాకు మిశ్రమ స్పందన వచ్చింది. ముఖ్యంగా క్లైమాక్స్ విషయంలో తమిళ ప్రేక్షకులు పెదవి విరిచారు. ఈ సినిమాకి రెండు క్లైమాక్స్‌లు షూట్ చేశారట. పబ్లిక్ టాక్‌ను బట్టి ఇప్పుడు మార్పులు చేశారు. తెలుగు వెర్షన్‌లో క్లైమాక్స్‌ని మార్చేశారు. కొత్త క్లైమాక్స్‌తో సినిమా విడుదల కానుంది. అలాగే తమిళ క్రిటిక్స్ చెప్పిన కొన్ని సూచనలను పాటిస్తూ ఎడిటింగ్‌లో కూడా మార్పులు చేశారు. క్లైమాక్స్ సినిమాకి గుండెకాయ. సినిమా ఎలా ఉన్నా, క్లైమాక్స్ బావుంటే ఆడియన్స్ పాజిటివ్ ఫీలింగ్‌తో బయటకు వస్తారు. మరి ఈ క్లైమాక్స్ మార్పు తెలుగు వెర్షన్‌కి ఎంత మేలు చేస్తుందో చూడాలి.



## భూత వేటగాడిగా ఆకట్టుకున్న సుదీర్ బాబు

సుదీర్ బాబు, సొనాక్షి సిన్హా నటించిన 'జటాధర' సినిమాపై నెటిజన్లు ప్రశంసలు కురిపిస్తున్నారు. ధన పిశాచిని పాత్రలో సొనాక్షి చేసిన నటన ఈ చిత్రానికి ప్రధాన హైలైట్‌గా నిలిచిందని ప్రేక్షకులు అంటున్నారు. భూత వేటగాడిగా సుదీర్ బాబు తీవ్రతతో కూడిన ప్రదర్శనను అందించి ఆకట్టుకున్నారు. కథలో పౌరాణికత, భావోద్వేగం, భయం సమతూకంగా మిళితమైందని, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ సినిమా వాతావరణాన్ని మరింత బలవంతం చేసిందని స్పందనలు వెల్లువెత్తుతున్నాయి. సినిమా పూర్తయ్యాక కూడా కథ ఇమేజ్ మైండ్‌లో నిలిచిపోతుందని నెటిజన్లు పేర్కొంటున్నారు. థియేటర్‌లో చూస్తూనే ఈ అనుభూతిను ఎక్స్‌పీరియన్స్ చేయగలరని అంటున్నారు.సుధీర్ బాబు హీరోగా, బాలీవుడ్ బ్యూటీ సొనాక్షి సిన్హా కీలక పాత్రలో నటించిన సూపర్ నేచురల్ మైథలాజికల్ యాక్షన్ థ్రిల్లర్ మూవీ ' జటాధర '. వెంకట్ కళ్యాణ్, అభిషేక్ జైస్వాల్ సంయుక్తంగా దర్శకత్వం వహించిన ఈ చిత్రం తెలుగు, హిందీ భాషల్లో శుక్రవారం (నవంబర్ 7) ప్రేక్షకుల ముందుకొచ్చింది. ఘోస్ట్ హంటింగ్, బ్లాక్ మ్యాజిక్, మైథలాజికల్ ఎలిమెంట్స్ అన్నీ కలగలిపి ఈ చిత్రాన్ని తీసినట్లు ప్రమోషన్లలో మేకర్స్ చెబుతూ వచ్చారు.





## నా గతాన్ని ఎందుకు గుర్తు చేస్తున్నావ్

తెలుగుతో పాటు తమిళ, కన్నడ, హిందీ భాషల్లో సింగర్ చిన్మయి శ్రీపాద చాలా పాపులర్. పాటలతో పాటు మహిళా హక్కులపై కూడా తరచూ తన గొంతు వినిపిస్తుంటుంది. పురుషాధిక్య సమాజంలో మహిళలపై జరిగే వేధింపులను ఏమాత్రం ఉపేక్షించకుండా కంప్లైంట్ చేస్తుంటుంది. తాజాగా మరోసారి చిన్మయి వార్తల్లో నిలిచింది. మంగళసూత్ర ధారణ విషయంలో చిన్మయి భర్త రాహుల్ రవీంద్రన్ వెల్లడించిన అభిప్రాయంపై సోషల్ మీడియాలో చర్చ జరుగుతుండగా, ఓ యూజర్ చిన్మయి గతాన్ని తోడడంతో డిబేట్ హీటెక్కింది. సింగర్ ఎదుర్కొన్న లైంగిక వేధింపులను నెటిజన్ డిస్కషన్ మధ్యలోకి తేవడంతో ఫైర్ అయ్యింది. ప్రస్తుతం ఇది ఇంటర్నెట్, సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.చిన్మయి భర్త, ఫిల్మ్ మేకర్ రాహుల్ రవీంద్రన్ ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ, 'మంగళసూత్రాన్ని ధరించాలా? వద్దా? అనేది పూర్తిగా చిన్మయి ఇష్టమే' అంటూ వెల్లడించాడు. దీనిపై సోషల్ మీడియాలో చాలా చర్చలు మొదలయ్యాయి. దీనికి 'అది ఒక ఇంటర్వ్యూలో చేసిన కామెంట్. ఇందుకు ఆయన్ను పురుషులు నిందించడం మొదలు పెట్టారు. నిజం చెప్పాలంటే,నేనిక్కడ మహిళల గురించి ఆందోళన చెందుతున్నాను' అంటూ ట్వీట్‌తో చిన్మయి బదులిచ్చింది. దీనిపై 'ఎక్స్'లో %వజశీశ్రీఖఓమశ్రీశే% అనే యూజర్ నేమ్ కలిగిన వ్యక్తి అభ్యంతరకర కామెంట్ చేశారు. గతంలో వైరముత్తు బారి నుంచి రక్షించుకోలేని నువ్వు.. ఇతర మహిళల భద్రతపై ఆందోళన చెందడమేంటని ప్రశ్నించారు. 2018లో మీటూ ఉద్యమ సమయంలో తమిళ లిరిసిస్ట్ వైరముత్తు తనపై లైంగిక వేధింపులకు పాల్పడ్డాడని చిన్మయి ఆరోపించిన విషయం తెలిసిందే.

# పవన్ కళ్యాణ్‌తో 'బ్రో 2'..

## పవన్ కళ్యాణ్ గ్రీన్ సిగ్నలే తరువాయి

పవన్ కళ్యాణ్, సాయి దుర్గ తేజ్ నటించిన 'బ్రో' సినిమా బాక్సాఫీస్ వద్ద ఆశించిన విజయం సాధించలేదు. అయినప్పటికీ, దర్శకుడు సముద్రఖని 'బ్రో 2' తీయడానికి సిద్ధంగా ఉన్నానని, పవన్ కళ్యాణ్ గ్రీన్ సిగ్నల్ ఇస్తే సినిమా పట్టాలెక్కుతుందని ప్రకటించారు. ఈ వార్త పవన్ అభిమానులను ఆశ్చర్యానికి గురిచేసింది. 'ఓజీ 2' వంటి భారీ ప్రాజెక్టులున్న నేపథ్యంలో 'బ్రో 2' అవసరమా అని చర్చలు మొదలయ్యాయి.పవన్ కళ్యాణ్, సాయి దుర్గ తేజ్ కాంబినేషన్‌లో వచ్చిన ఫాంటసీ కామెడీ సినిమా 'బ్రో'. ఇది మామా అల్లుళ్లు కలిసి నటించిన ఫస్ట్ మూవీ. 'వినోదయ సితం' అనే తమిళ సినిమాకి ఇది రీమేక్. మాతృకను డైరెక్ట్ చేసిన సముద్రఖని.. కొన్ని మార్పుల చేర్పులతో తెలుగులో తెరకెక్కించారు. త్రివిక్రమ్ శ్రీనివాస్ దీనికి స్క్రీన్ ప్లే అందించారు. 2023 జులై నెలాఖరున రిలీజైన ఈ సినిమా.. బాక్సాఫీస్ దగ్గర నిరాశ పరిచింది. పవర్ స్టార్ అభిమానులకు కూడా ఈ సినిమా నచ్చలేదు. అందుకే కలెక్షన్స్ రాలేదు. అయితే అలాంటి చిత్రానికి సీక్వెల్ చేయడానికి స్క్రిప్ట్ రెడీ అయింది.అవును.. మీరు విన్నది నిజమే. 'బ్రో 2' సినిమా చేయడానికి డైరెక్టర్ కమ్ యాక్టర్ సముద్రఖని సిద్ధంగా ఉన్నారు. తమిళంలో తీస్తారో లేదో తెలియదు కానీ.. తెలుగులో మాత్రం పవన్ కళ్యాణ్ తోనే ఈ సీక్వెల్ తీయాలని ఫిక్స్ అయిపోయారు. దీనికి కథ కూడా సిద్ధంగానే ఉంది. పవన్ ఎప్పుడు గ్రీన్ సిగ్నల్ ఇస్తే, అప్పుడు సినిమాని పట్టాలెక్కించాలని చూస్తున్నారు. ఈ విషయాన్ని సముద్రఖని స్వయంగా మీడియా ముఖంగా వెల్లడించారు. 'బ్రో' మూవీకి సీక్వెల్ ఉంటుందని కన్ఫామ్ చేశారు. దుల్కర్ సల్మాన్, భాగ్యశ్రీ బోర్సే, సముద్రఖని, రానా దగ్గుబాటి ప్రధాన పాత్రలు పోషించిన 'కాంత' సినిమా విడుదలకు సిద్ధంగా ఉంది. ఒకింత షాక్ అయ్యారని చెప్పాలి. ఎందుకంటే ఇది వారు ఊహించని అప్డేట్. 'బ్రో' కమర్షియల్ గా పెద్దగా వర్కౌట్ కాలేదన్నది ఓపెన్ సీక్రెట్. ఏదో పవర్ స్టార్ ఇమేజ్, స్టార్ డమ్ కారణంగా మంచి ఓపెనింగ్స్ వచ్చాయి. కానీ కంటెంట్ పరంగా చూసుకుంటే మాత్రం సాధారణ ప్రేక్షకులతో పాటుగా అభిమానులని కూడా అంతగా మెప్పించలేకపోయింది. అసలు ఆల్రెడీ ఓటీటీలో తెలుగులో అందుబాటులో ఉన్న ఈ రీమేక్ సినిమా పవన్ చేయడంపై అప్పట్లోనే చాలామంది ఫ్యాన్స్ పెదవి విరిచారు. పవన్ కళ్యాణ్ ఈ మధ్యనే 'ఓజీ' సినిమాతో తన కెరీర్ లోనే బిగ్గెస్ట్ బ్లాక్ బస్టర్ అందుకున్నారు. 'ఉస్తాద్ భగత్ సింగ్' మూవీ రిలీజుకు రెడీ అవుతోంది. సుజీత్ డైరెక్షన్ లో ఓజీకి ప్రీక్వెల్, సీక్వెల్ ఉంటాయని ఇప్పటికే ప్రకటించారు. ఇలాంటి క్రేజీ ప్రాజెక్ట్స్ కోసం అభిమానులు ఎదురు చూస్తుంటే, మధ్యలో 'బ్రో 2' లాంటి సినిమా అవసరమా? అని సోషల్ మీడియాలో అప్పుడే డిస్కషన్ మొదలైంది. సముద్రఖని 'బ్రో'కి సీక్వెల్ కాకుండా, ఏదైనా వేరే ఇతర కథతో సినిమా ప్లాన్ చేస్తే బాగుంటుందని ఫ్యాన్స్ సూచిస్తున్నారు. అయినా ఫస్ట్ పార్ట్ ఆశించిన సక్సెస్ సాధించినప్పుడు, దానికి పార్ట్–2 తీయడమేంటో అంటూ పలువురు సెటైర్లు వేస్తున్నారు.

# ఏకే 64లో లారెన్స్, విజయ్ సేతుపతి?

తమిళ స్టార్ హీరో అజిత్ కుమార్ నటిస్తున్న తాజా యాక్షన్ చిత్రం 'ఏకే 64' గురించి మరో కీలక అప్డేట్ బయటకు వచ్చింది. ఆదిక్ రవిచంద్రన్ దర్శకత్వంలో రూపొందుతున్నఈ పాన్ ఇండియా భారీ ప్రాజెక్ట్ కోసం గణనీయమైన బడ్జెట్‌ను కేటాయించినట్టు తెలిసింది. తాజా సమాచారం ప్రకారం ఈ సినిమాలో అజిత్‌తో పాటు మరో ఇద్దరు స్టార్ హీరోలు కూడా కీలక పాత్రల్లో నటించబోతున్నారు.వారు విజయ్ సేతుపతి,రాఘవ లారెన్స్. అయితే వీరిద్దరూ ప్రతినాయకులుగా నటిస్తున్నారా? లేక అజిత్‌కు అండగా నిలిచే శక్తివంతమైన పాత్రల్లో వస్తారా?అన్నది చిత్రయూనిట్ ఇంకా వెల్లడించలేదు. కానీ ఇండస్ట్రీ వర్గాల మాటల ప్రకారం, వీరి రోల్స్ మల్టీ–డైమెన్షనల్‌గా ఉండనున్నాయని,కేవలం ప్రతినాయక పాత్రలుగా మాత్రమే కాకుండా కథలో ప్రధాన మలుపులకు కారణమవుతారని సమాచారం. ఇటీవల 'వాలిమై', 'వీరమ్', 'తునివు', 'గుడ్ బ్యాడ్ అగ్లీ' వంటి సినిమాలతో వరుస హిట్లు అందుకున్న అజిత్ ఈసారి మరింత స్టైలిష్, మాస్, అలాగే ఎమోషన్ కలగలిపిన పవర్‌ఫుల్ యాక్షన్ డ్రామాను ఎంచుకున్నారని తెలుస్తోంది. జనవరిలో ఈ సినిమా సంబంధించిన పూర్తి వివరాలను అధికారికంగా ప్రకటిస్తామని అజిత్ ఇప్పటికే స్పష్టం చేశారు. ఈ సినిమాకి దేశంలోనే అగ్రశ్రేణి టెక్నీషియన్లు, యాక్షన్ మాస్టర్లు, డీఓపీ లు కలిసి పనిచేస్తున్నట్టు సమాచారం. అలాగే ఈ ప్రాజెక్ట్ కోసం అజిత్ తన కెరీర్‌లోనే అత్యధిక పారితోషికం తీసుకుంటున్నారని కోలీవుడ్ వర్గాలు చెబుతున్నాయి. ఇక రాఘవ లారెన్స్ ప్రస్తుతం 'కాంచన 4' షూటింగ్‌లో బిజీగా ఉన్నాడు. పూజా హెగ్డే, నోరా ఫతేహి కీలక పాత్రల్లో నటిస్తున్న ఈ ప్రాజెక్ట్ ఇప్పటికే పాజిటివ్ టాక్‌ను సంపాదించుకుంది. మరోవైపు విజయ్ సేతుపతి బాలీవుడ్, కోలీవుడ్, టాలీవుడ్ ఇండస్ట్రీలలో వరుస సినిమాలతో శరవేగంగా దూసుకెళ్తున్నారు. 'ఏకే 64' లో అజిత్, విజయ్ సేతుపతి, రాఘవ లారెన్స్ ఒకే తెరపై కనిపిస్తే.. అది కేవలం కోలీవుడ్‌కే కాదు, పాన్ ఇండియా స్థాయిలోనే అత్యంత భారీ, క్రేజీ కాంబినేషన్ గా నిలుస్తుందని సినీ విశ్లేషకుల అభిప్రాయం.





Printed, Published & Owned by B. Srinivas, Printed at Abhyudaya Publications,& Printers Algunoor, MDI: Thimmapur District, Karimnagar. 505001(T.S) Published at H.NO. 6-3-289,Kishan Nagar, Karimnagar MDI: District karimnagar- 505001(T.S) Editor: B.Srinivas, RNI NO. APTEL/2006/18964, Cell : 7989575563, Mail:thecrimenews123@gmail.com